అనుదినం... జనస్వరం
www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 08-08-2024
సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 173 | Published from Karimnagar, Rangareddy, Hyderabad, Khammam | 12 పేజీలు | వెల : 6.50





హృదయం బరువెక్కింది

పసిడి పోరులో వినేశ్ ఫోగట్‌పై అనర్హత వేటు

- 100 గ్రాముల అధిక బరువుతో మెడల్ నిరాకరణ
- అనూహ్య వార్తతో షాక్‌కు గురైన భారత క్రీడాలోకం

లైంగిక వేధింపులకు పాల్పడిన రెజ్లింగ్ సమాఖ్య చీఫ్‌పై ఏడాది పాటు రాజీలేని పోరాటం. న్యాయం కోసం 40 రోజుల పాటు రోడ్లపైనే నిద్ర. దేశ రాజధాని వీధుల్లో పోలీసుల చేతుల్లో లాఠీ దెబ్బలు, అణిచివేత. వ్యవస్థపై నమ్మకం కోల్పోయి కెరీర్‌లో సాధించిన మెడల్స్ అన్నీ గంగా నదిలో వేయాలనే ఆలోచన. మళ్లీ మ్యాట్‌పై అడుగు, మోకాలి గాయానికి శస్త్రచికిత్స. ఒలింపిక్ క్వాలిఫయర్స్‌లో సత్తా చాటి బెర్త్ కైవసం. మూడోసారి ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన మహిళా రెజ్లర్‌గా రికార్డు. పారిస్‌లో సరికొత్త ప్రభంజనం.. ఓటమెరుగని జపాన్ రెజ్లింగ్ శిఖరం సుసాకిపై అసమాన విజయం. ఉక్రెయిన్, క్యూబా రెజ్లర్లపై విజయాలతో తొలిసారి ఒలింపిక్ పసిడి పోరుకు చేరుకున్న భారత మహిళా రెజ్లర్‌గా చరిత్ర. ఇన్ని భావోద్వేగాల మధ్య బుధవారం పసిడి పోరులో ఫలితం ఎటు తూగినా.. ఒలింపిక్స్‌లో ఉత్తమ ప్రదర్శన చూపిన భారత రెజ్లర్‌గా చరిత్ర పుటల్లో నిలిచే సన్నివేశం వినేశ్ ఫోగట్ కోసం ఎదురుచూస్తోంది. ఇంతలో ఉన్నట్టుండి ఆమెను బరిలో నుంచి తొలగించారనే వార్త.. వంద కోట్ల భారతీయుల గుండెలు పగిలేలా చేసింది. కేవలం 100 గ్రాముల అధిక బరువు కారణంగా వినేశ్ ఫోగట్ పసిడి పోరుకు అర్హత కోల్పోయిందని ఐఓసీ ప్రకటించింది. ఫైనల్లో ప్రవేశించి ఖాయం చేసుకున్న సిల్వర్ మెడల్‌ను సైతం ఐఓసీ ఇవ్వలేదు. పతకం దక్కినా.. దక్కకపోయినా భారతీయుల హృదయాల్లో వినేశ్ ఫోగట్ ఎప్పటికీ చాంపియన్. వినేశ్ కుస్తీ మ్యాట్ వెలుపల న్యాయం కోసం రాజకీయ వ్యవస్థతో పోరాడింది. రెజ్లింగ్ మ్యాట్ లోపల ఆట కోసం ఓ క్రీడా శిఖరంతో తలపడింది. రెండు చోట్లా వినేశ్ ఫోగట్ జనహృదయ విజేత...

వివరాలు 12లో

ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడితో సీఎం బృందం భేటీ

తెలంగాణ అభివృద్ధిలో భాగస్వామ్యంపై సంప్రదింపులు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికల్లో భాగస్వామ్యం పంచుకునేందుకు ప్రపంచ బ్యాంక్ సంసిద్ధతను వ్యక్తం చేసింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ప్రపంచ బ్యాంక్ అధ్యక్షులు అజయ్ బంగాతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో చేపట్టే వివిధ ప్రాజెక్టులకు కలిసికట్టుగా రోడ్ మ్యాప్ రూపొందించాలని ఈ సందర్భంగా నిర్ణయించారు. స్కిల్ డెవెలప్‌మెంట్, రివర్ ఫ్రంట్, పర్యావరణం, జీవనోపాధి, ఉద్యోగాలు, ఆర్థిక ...2లో

ఫ్రీ జర్నీకి బస్సులేవి..?

- నిత్యం తోపులాటలే..
- సీటు దొరకడం గగనమే..
- గంటల తరబడి నిల్చునే ప్రయాణాలు
- పెరిగిన ప్రయాణికుల సంఖ్య..సిబ్బందిపై పని భారం
- గ్రేటర్‌లో భారీగా తగ్గిన బస్సులు



మహాలక్ష్మి పథకం ఆర్టీసీకి వరంగా మారింది. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం ప్రారంభమయ్యాక రద్దీ విపరీతమైంది. రోజువారీగా ప్రయాణించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆ మేరకు ప్రభుత్వం రీయింబర్స్‌మెంట్ ఇస్తుండటంతో సంస్థ ఖజానాకు కూడా ప్రయోజనం చేకూరుతోంది. ఉచిత ప్రయాణం మహిళలకు కలిసొస్తుండగా.. ఆర్టీసీకి ఆదాయం సమకూరుతోంది. కానీ..! రద్దీకి తగ్గ బస్సుల్లేవని ప్రయాణికులు ప్రశ్నిస్తున్నారు. నిత్యం ప్రయాణించే వాళ్లు బస్సెక్కాలంటే జంకే పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు రెండింతలు పెరిగితే బస్సులు మాత్రం పావొంతు కూడా పెరగలేదు. దాంతో రాష్ట్రంలో పల్లె వెలుగు మొదలు ఎక్స్‌ప్రెస్ ఇతర బస్సులన్నీ కాలుమోపే స్థలంలేకుండా కిక్కిరిసిపోయిన రద్దీతో నడుస్తున్నాయి. పురుషులకైతే సీటు దొరికే అవకాశమే లేదు. ఇక, ఆర్టీసీ సిబ్బంది అయితే ఒత్తిడితో చిత్తవుతున్నారు. 2లో..

రద్దీకి తగ్గట్టు నడవని బస్సులు



నేడు హైదరాబాద్ బస్‌భవన్ ఎదుట ధర్నా

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఏండ్లుగా నడుస్తున్న సర్వీసులను సైతం రద్దు చేయడంతో జనం అవస్థలు తీవ్రమయ్యాయి. కొన్నిరూట్లలో నాలుగైదు బస్సులు నడిపేచోట ఒకటి రెండు మాత్రమే నడుపుతున్నారు. ఈ క్రమంలో నగరంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వేతోపాటు సంతకాల ...2లో

---

12 రాజ్యసభ స్థానాలకు ఉపఎన్నిక

తెలంగాణతోపాటు మరో ఎనిమిది రాష్ట్రాల్లో...

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాజ్యసభలోని 12 స్థానాల్లో ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. తెలంగాణలోని ఒక స్థానంతోపాటు మరో ఎనిమిది రాష్ట్రాల్లో ఉప ఎన్నికకు కేంద్ర ఎన్నికల సంఘం బుధవారం షెడ్యూల్ ప్రకటించింది. ఈ ఉప ఎన్నికకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఆగస్టు 14న నోటిఫికేషన్ విడుదల చేయనుంది. ఆగస్టు 21 వరకు నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం ఇచ్చింది. అస్సాం, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, త్రిపుర రాష్ట్రాల్లో నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 26 వరకు గడువిచ్చింది. అలాగే.. బీహార్, హర్యానా, రాజస్థాన్, తెలంగాణ, ఒడిశా రాష్ట్రాల్లో నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 27 వరకు గడువు ఇచ్చింది. సెప్టెంబర్ 3న ఉదయం ...11లో

బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం



నేడే ప్రమాణ స్వీకారం

యూనస్ నేతృత్వంలో 15మందితో సలహా మండలి ?

ఢాకా : నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ మహ్మద్ యూనస్ నేతృత్వంలో తాత్కాలిక ప్రభుత్వం గురువారం ప్రమాణ స్వీకారం చేస్తుందని బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ జనరల్ వాకర్ ఉజ్ జమాన్ ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. గురువారం రాత్రి 8గంటల సమయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం వుండవచ్చని చెప్పారు. దాదాపు 15మంది సభ్యులు అడ్వైజరీ ...11లో

మోడల్ రాష్ట్రంలో ఆకలికేకలు

గుజరాత్‌లో గర్భిణుల్లో రక్తహీనత..చిన్నారుల్లో పోషక లోపాలు

నిటి ఆయోగ్ నివేదిక



అహ్మదాబాద్ : ప్రధాని నరేంద్ర మోడీ ఇలాకా గుజరాత్ ఆర్థికంగా అభివృద్ధి చెందిన రాష్ట్రమే అయినప్పటికీ ఆకలితో అలమటిస్తోందని నిటి ఆయోగ్ విడుదల చేసిన గణాంకాలు చెబుతున్నాయి. ఆకలిలో పోరాడే విషయంలోనూ, చిన్నారుల్లో ...11లో

ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేస్తున్నాం

త్వరలో 4.50 లక్షల ఇండ్ల నిర్మాణం

ఆర్థిక వ్యవస్థ ఇబ్బందిగా ఉన్నా హామీలు అమలు : ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

పిప్రిలో అభివృద్ధి పనులకు శ్రీకారం



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

"ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలు చేసేందుకు కృషి చేస్తున్నాం. ఈ క్రమంలో ఆర్థిక వ్యవస్థ ఇబ్బందులు పెడుతున్నా వాటిని అమలు చేసేందుకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నాం.. త్వరలో రాష్ట్రంలో 4.50లక్షల ఇండ్ల నిర్మాణం చేపడతాం" అని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అధికారంలోకి రావడం అందివచ్చిన అవకాశంగా భావించడం లేదని.. ప్రజలు తమకిచ్చిన బాధ్యతగా భావిస్తున్నామని చెప్పారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. గతంలో ఆయన సీఎల్పీ నేతగా ఉన్న సమయంలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ప్రారంభించిన బజార్ హత్నూర్ మండలం పిప్రిలో రూ.20.50కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. పలు సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలకు నిధులు కేటాయించినట్టు చెప్పారు. తాను పాదయాత్ర చేసినప్పుడు ప్రజల సమస్యలు తెలుసుకున్నానని, వాటిని పరిష్కరించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. త్వరలోనే నియోజకవర్గానికి ...11లో

కేజ్రీవాల్‌ను మళ్లీ అరెస్టు చేస్తారా?

ఈడీని ప్రశ్నించిన ఢిల్లీ హైకోర్టు



న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను మరోసారి అరెస్టు చేస్తారా అని ఈడీని ఢిల్లీ హైకోర్టు బుధవారం ప్రశ్నించింది. కేజ్రీవాల్‌కు ట్రయల్ కోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని సవాల్ చేస్తూ ఈడీ దాఖలు చేసిన పిటీషన్ విచారణ సందర్భంగా హైకోర్టు ఈ ప్రశ్న వేసింది. 'నాకు అంతా అయోమయంగా ఉంది. మీరు ఏమి చేయాలనుకుంటున్నారు? మీరు మళ్లీ కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తారా?' అని ...11లో

హజ్ యాత్రికుల వయోపరిమితి తగ్గింపు

70 ఏండ్ల నుంచి 65 ఏండ్లకు కుదించిన కేంద్రం

ప్రభుత్వ వైద్యుడి అనుమతి తప్పనిసరి



11లో..

నవతెలంగాణ
1
వరంగల్-ములుగు
గురువారం ఆగస్టు 08, 2024 www.navatelangana.com

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి

కార్పొరేట్ కంపెనీలు సహకారం అందించాలి

కంపెనీలను కోరిన మంత్రి సీతక్క

సంసిద్ధత వ్యక్తం చేసిన దిగ్గజ ఐటీ కంపెనీలు

పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ-ములుగు

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కార్పొరేట్ కంపెనీలు తమవంతు సహకారం అందించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పిలుపునిచ్చారు. చివరి వరుసలో వున్న వారి అభివృద్ధి కోసం సామాజిక బాధ్యతగా కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఒక్కో కార్పొరేట్ కంపెనీ..ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకుని అభివృద్ధి పరచాలని



సూచించారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌లో మంత్రి సీతక్క, సర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, ములుగు కలెక్టర్ దివాకర్‌లతో ఐటీ దిగ్గజ కంపెనీలైన మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, క్వాల్కమ్, బోష్, గ్రాన్యుల్స్ ఇండియా, టీసీఎస్, ఉషా, నిర్మాన్ తదితర కంపెనీల ప్రతినిధులు బుధవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ మనతో పాటు చుట్టూ ఉన్న వాళ్ళు సంతోషంగా ఉండాలన్న లక్ష్యంతో కార్పొరేట్ కంపెనీలు పని చేస్తే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్పొరేట్ కంపెనీలు ఒక్కో గ్రామాన్ని దత్తత తీసుకొని స్థానిక సమస్యలను పరిష్కరించడంతో పాటు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచేలా స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఆదిలాబాద్, ములుగు వంటి ప్రాంతాల్లో ఇప్పటికే కార్పొరేట్ కంపెనీలు కొన్ని గ్రామాలను దత్తత తీసుకొని మార్పు చేసి చూపించాయని మంత్రి గుర్తు చేశారు. ములుగు జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులను, అవసరాలను, ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ దివాకర్ వివరించారు. మంత్రి పిలుపుమేరకు ములుగు వంటి నియోజకవర్గాల్లో సిఎస్ఆర్ నిధులను వెచ్చించేందుకు, అభివృద్ధి కార్యక్రమాల్లో పాలు పంచుకునేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయి. ఆయా కంపెనీలను మంత్రి సీతక్క అభినందించారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమలు చేయడమే కాకుండా నిరంతరం అభివృద్ధికి కృషి చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో దుబ్బ తండ దుర్గమ్మ గుడి నుంచి గుబ్బెటి తండా, దుబ్బతండ మీదిగా సుమారు 3కోట్ల రూపాయల అంచనా వేయంతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వర్ధన్నపేట మండల పరిధిలోని కోనాచలం నుండి కోనారెడ్డిపేట వరకు సుమారు



కిలో మీటర్ల మేర ఉన్న కెనాల్ కు 4వేల ఎకరాల ఆయకట్టు కింద రైతులకు సాగు నీరు అందించే దిశగా మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. తదుపరి ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే రోడ్లను అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేసి శిలాఫలకాకు మాత్రమే అంకితమయ్యారని విమర్శించారు. అనంతరం వర్ధన్నపేట పాత మున్సిపల్ కార్యాలయంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ఆయన పాల్గొని బాలింతలకు తల్లిపాల ప్రయోజనాల గురించి వివరించారు. అనంతరం అంగన్వాడీ పిల్లలకు దుస్తులు పంపిణీ చేసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ అంగోతు అరుణ, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన మిషన్ భగీరథ అధికారులు

హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం నందు వర్ధన్నపేట, పర్వతగిరి మండలాల పరిధిలోని మిషన్ భగీరథ డీఈ శ్రీనివాస్ మరియు ఏఈలు అరుణ్ కుమార్, ఫణీంద్ర బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిశారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

మండల పరిధిలోని శ్రీనగర్ ఎంఎస్ఎఫ్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం చౌటపల్లి గ్రామానికి చెందిన మట్టపల్లి సావిత్రమ్మ దశదిన కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట వరంగల్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోట్ శ్రీనివాస్‌నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బానోతు భాస్కర్‌నాయక్, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో రైల్వే అధికారుల బృందం పరిశీలన

ఇంటర్సిటీతో పాటు ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపాలి

త్వరలో నెక్కొండ స్టేషన్‌కు తీపికబురు

ఎంపీ బలరాంనాయక్

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ రైల్వేస్టేషన్‌లో ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్ రైలుతోపాటు మరికొన్ని కొత్త రైళ్లకు నెక్కొండలో ఆల్టింగ్ ఇప్పించాలనే ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపీ బలరాంనాయక్ లేఖతో బుధవారం నెక్కొండ రైల్వే స్టేషన్‌ను రైల్వే అధికారుల బృందం పరిశీలన వచ్చారు. ఎంపీ బలరాం నాయక్ అధికారులు, విలేకరులతో ఫోన్‌లో మాట్లాడుతూ అధికారులు నెక్కొండ స్టేషన్‌లో రైళ్ల ఆల్టింగ్, సమస్యలపై విచారణ చేస్తారని, త్వరలోనే నెక్కొండ



స్టేషన్‌కు తీపికబురు అందుతుందన్నారు. రైల్వే స్టేషన్‌లోని సమస్యలను తక్షణం పరిష్కారం చూపాలని అధికారులను ఎంపీ బలరాంనాయక్ కోరారు. అధికారుల నివేదిక ఆధారంగా రైల్వే ఉన్నతాధికారులు సానుకూలంగా స్పందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నెక్కొండ స్టేషన్‌లో సమస్యలు, రైళ్ల ఆల్టింగ్ వచ్చేవరకు ఎంపీ, ఎమ్మెల్యే ప్రయత్నాలు కొనసాగుతాయన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, ఎంపీ బలరాంనాయక్‌లు ఢిల్లీలోని కేంద్రం రైల్వే మంత్రి అశ్వినివైష్ణవ్‌ను కలిసి లేఖ అందిచడంతో మంత్రి సానుకూలంగా స్పందించడంతోపాటు రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేయగా ఐదుగురు అధికారుల బృందం నెక్కొండ స్టేషన్‌ను సందర్శించారు. రైల్వే శాఖ డిప్యూటీ చీఫ్ ఆపరేషన్ మేనేజర్ వెంకన్న, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ రామారావు, ఏసీఎం మూర్తి, అధికారులు రాజగోపాల్, షఫీలు నెక్కొండ రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల డిమాండ్లను, సమస్యలను పరిశీలించారు. ఆల్టింగ్‌తో నిలిచిన ఇంటర్సిటీ ఎక్స్‌ప్రెస్ రైలు తక్షణం పునరుద్ధరించాలని,కొత్తగా శాతవాహన, చార్మినార్, కరీంనగర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆల్టింగ్ ఇప్పించాలని పీసీసీ సభ్యులు సభ్యులు రంజిత్‌రెడ్డి, రైల్వే ఫోరం ప్రతినిధులు, రాజకీయ పార్టీల నేతలు అధికారులను కోరారు. మూడవ ప్లాట్‌ఫారంపైకి ఫుట్ ఓవర్ బ్రిడ్జిని కొనసాగించి మొదటి, రెండవ ప్లాట్‌ఫాంలకు అనుసందానించాలని, అలాగే గతంలో వృద్దులకు, లగేజి రవాణాకు పాత్‌వేను ఏర్పాటు చేయాలన్నారు. కొత్తగా ఏర్పాటైన మూడో ప్లాట్‌ఫాం నుంచి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాల్సి ఉందని, పాత్‌వేలను పునరుద్దరించేలా ఏర్పాట్లు చేస్తామని, రైళ్ల ఆల్టింగ్ ఆవశ్యకతపై, స్టేషన్‌లోని సమస్యలను రైల్వే ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని విలేకరులకు అధికారుల బృందం తెలిపారు. మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, రైల్వే ఫోరం ప్రతినిధి గోరంట్ల వెంకటనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, న్యాయవాధి కొమ్ము రమేష్‌యాదవ్, చల్లా శ్రీపాల్‌రెడ్డి, సొంటిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, సుబ్బారెడ్డి, చెన్నకేశవులు,నర్సింహాస్వామి, రాంగోపాల్, సాయిక్రిష్ణ, సారంగం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం

నవతెలంగాణ-మంగపేట

ఈ నెల 9వ తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఆదివాసి ప్రజా సంఘాలన్నీ ఘనంగా జరిపి ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయాలని ఆదివాసి ప్రజా సంఘాల చైర్మన్ మద్దెల అంజయ్య పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ప్రపంచం అన్ని రంగాల్లో అభివద్ధి చెందుతున్న ఆదివాసి ప్రజలు ఇంకా వెనుకబడి ఉన్నారని వారు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా ఎంతో పురోగతిని సాధించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డ శ్రేష్టం

జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనిన

నవతెలంగాణ-ములుగు



తల్లిపాలే బిడ్డకు శ్రేష్టమని జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనిన అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రం కృష్ణ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రంలో వీవోల సమావేశం, తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లేనిన మట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత, బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించుట, బిడ్డకు 6 నెలలు వచ్చే వరకు కేవలం తల్లి పాలు ఇప్పించుట, ఆరు నెలలు నిండాక అదనపు ఆహారం అలవాటు చేసేందుకు, బిడ్డకు 2సంవత్సరాలు నిండే వరకు తల్లిపాలు కొనసాగించుట గురించి ఆమె వివరించారు. అనంతరం స్వయం సహాయక సంఘాలతో చర్చించారు. కార్యక్రమంలో ఏపీఎం పాషా, సూపర్వైజర్లు సరస్వతి, కావ్య, పోషక అభియాన్ కోఆర్డినేటర్ వెంకటరాజు, వీవో సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలకు శిక్షణ షురూ..

కొత్తగా మూడు పంచాయతీలు..

గ్రీన్ సిగ్నల్‌కు ఎదురుచూపులు

భీమదేవరపల్లిలో 'ఎర్రబెల్లి' విలీనం..?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

పంచాయతీ ఎన్నికలకు సంబంధించి కసరత్తు ప్రారంభమైంది. హన్మకొండ జిల్లాలో మూడు గ్రామాలను కొత్త పంచాయతీలుగా చేయడానికి జిల్లా అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు ఆమోద ముద్ర వేసి ఉత్తర్వులు విడుదల చేయాల్సి వుంది. ఇందుకు ఆయా గ్రామాలు, అధికారులు ఎదురుచూస్తున్నారు. భీమదేవరపల్లి మండలంలో ముస్తాఫ్‌పూర్ గ్రామ పంచాయతీ నుండి కొత్తపల్లెకాలనీ, కొత్తపల్లెతండా, మంచానాయక్ తండాలను కలిపి కొత్త గ్రామపంచాయతీగా, కొత్తపల్లి గ్రామ పంచాయతీ నుండి కొత్తపల్లి బిసి కాలనీలను గ్రామపంచాయతీలుగా చేయడానికి ప్రతిపాదించారు. వీటితో పాటు ఎల్కతుర్తి మండలం కేశవపూర్ గ్రామం నుండి రామక్రిష్టాపూర్ గ్రామాన్ని కూడా కొత్తగా గ్రామపంచాయతీ చేయడానికి ప్రతిపాదించారు. వీటిని రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించి ఉత్తర్వులిస్తే వచ్చే పంచాయతీ ఎన్నికల్లో కొత్తగా ఏర్పడనున్న మూడు గ్రామ పంచాయతీలలోనూ ఎన్నికలు జరిగే అవకాశముంది.

గతంలో వరంగల్ అర్బన్ జిల్లా 7గ్రామీణ మండలాలతో వుండింది. దీన్ని హన్మకొండ జిల్లాగా మార్చే క్రమంలో పలు మండలాలను కొత్తగా విలీనం చేశారు. దీంతో నేడు జిల్లాలో 12 మండలాలున్నాయి. వరంగల్ అర్బన్ జిల్లాలో నాడు కేవలం 9మండలాలు మాత్రమే వుండేవి. నాటి వరంగల్ అర్బన్ జిల్లాలో 130గ్రామ పంచాయతీలుండగా, నేటి హన్మకొండ జిల్లాలో 208 పంచాయతీలున్నాయి. కొత్త మండలాలను జిల్లాలో చేర్చడంతో పంచాయతీల సంఖ్య పెరిగాయి. వీటితో పాటు ఓటర్ల సంఖ్య సైతం జిల్లాలో పెరిగే అవకాశముంది. గతంలో 2019 జనవరి 21, 25, 30 తేదీలలో పంచాయతీ



ఎన్నికలు మూడు దఫాల్లో జరిగాయి. ఈసారి సైతం ఎన్నికలు మూడు దఫాల్లో జరిగే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతుంది.

ఎర్రబెల్లి భీమదేవరపల్లిలో విలీనం..

ప్రస్తుతం వేలేరు మండలంలో వున్న ఎర్రబెల్లి గ్రామపంచాయతీని భీమదేవరపల్లి మండలంలో విలీనం చేయడానికి రంగం సిద్ధమైంది. ఈ ప్రతిపాదనపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి వుంది. జిల్లా పంచాయతీ అధికారులు ఈ ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వానికి పంపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేస్తే ఎర్రబెల్లి పంచాయతీ ఇక భీమదేవరపల్లి మండలంలో విలీనమవుతుంది.

పాత రిజర్వేషన్లతోనే ఎన్నికలు

పంచాయతీ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం నుండి కాని, ఎన్నికల సంఘం నుండి కాని ఎలాంటి ఆదేశాలు అందలేదని తెలుస్తుంది. ఏదేమైనా ఎన్నికలుంటాయన్న ఉద్దేశంతో ఇప్పటికే రాష్ట్రస్థాయిలో ఎన్నికల విధులకు సంబంధించి శిక్షణా కార్యక్రమాన్ని పూర్తి చేశారు. జిల్లాస్థాయిల్లో శిక్షణా కార్యక్రమాలను ఏర్పాటు చేయడానికి జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వరంగల్ అర్బన్ జిల్లాలో నాడు 130పంచాయతీల రిజర్వేషన్లను పరిశీలిస్తే 130పంచాయతీలలో ఓసి (జనరల్) 31 పంచాయతీలు, ఓసి మహిళకు 32, బిసి జనరల్‌కు 9, బిసి మహిళకు 10, ఎస్సీ జనరల్‌కు 20, ఎస్సీ మహిళలకు 20, ఎస్టీ జనరల్‌కు 4, ఎస్టీ మహిళకు 4 పంచాయతీలను కేటాయించారు. వరంగల్ అర్బన్ జిల్లాను హన్మకొండ జిల్లాగా మార్చడంతో మరో మూడు మండలాలను ఇందులో విలీనం చేశారు. పరకాల, శాయంపేట, ఆత్మకూరు మండలాలు కొత్తగా హన్మకొండ జిల్లాలో విలీనమయ్యాయి. వరంగల్ అర్బన్ జిల్లాలో నాటి రిజర్వేషన్‌ల ప్రకారం పరిశీలిస్తే 1,248 మంది వార్డులున్నాయి. ఇందులో ఓసి జనరల్‌కు 362, మహిళలకు 252, బిసి జనరల్‌కు 123, మహిళలకు 174, ఎస్సీ జనరల్‌కు 116, మహిళలకు 164, ఎస్టీ జనరల్‌కు 23, మహిళలకు 34 వార్డులను కేటాయించారు. నాడు పంచాయతీ ఎన్నికల ఫలితాలు ప్రకటించాక గెలిచిన సర్పంచ్‌లు ఫిబ్రవరి 1వ తేదీన పదవీ బాధ్యతలు స్వీకరించారు.

ఓటరు జాబితాలపై కసరత్తు

వరంగల్ అర్బన్ జిల్లాకు సంబంధించి గత ఎన్నికల పంచాయతీ ఎన్నికల ఓటర్ల జాబితాతోపాటు హన్మకొండ జిల్లాగా ఏర్పడ్డాక విలీనమైన మండలాలకు సంబంధించిన పంచాయతీ ఓటర్ల జాబితాలను కలిపి కొత్త ఓటర్ల జాబితాలను రూపొందించాల్సి వుంది. వరంగల్ అర్బన్ జిల్లాలో వున్న పాత పంచాయతీలకు సంబంధించిన జాబితాలను రెవెన్యూ అధికారుల నుండి తీసుకొని, కొత్తగా హన్మకొండ జిల్లాలో విలీనమైన మండలాలకు సంబంధించి పంచాయతీ ఓటర్ల జాబీతాలను సేకరించి నూతన ఓటర్ల జాబితాలను రూపొందించాల్సి వుంది.

ఎన్నికల అధికారులకు శిక్షణా తరగతులు

పంచాయతీ ఎన్నికలు జరుగనున్న తరుణంలో ఇప్పటికే రాష్ట్రస్థాయిలో ప్రతి జిల్లా నుండి 5గురికి శిక్షణనిచ్చారు. ఆగస్టు 3వ తేదీన హైద్రాబాద్‌లోనే ఎన్నికలకు సంబంధించి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించారు. ఈనెలలో రెండోవారంలో అన్ని జిల్లాల్లో పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఎంపిడివోలు, ఎంపిఓలు, పంచాయతీ సెక్రటరీలు, కంప్యూటర్ ఆపరేటర్లు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనాల్సి వుంటుంది.

ఆహార భద్రత చట్టం పటిష్టంగా అమలు చేయాలి

రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్

జిల్లా కలెక్టర్ సత్య శారదా, రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు సభ్యులతో కలిసి అధికారులతో ఆహారభద్రత అమలుపై సమీక్ష

నవతెలంగాణ-వరంగల్



ఆహార భద్రత చట్టం పటిష్టంగా అమలు చేయాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ అధి కారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు సభ్యులు ఓరుగంటి ఆనంద్, మొకుంట్ల భారతి, రంగినేని శారద, బి.జ్యోతిలతో కలిసి అధికారులతో ఆహార భద్రతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా జిల్లాలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలు, వసతి గృహాలు, రేషన్ దుకాణాలను, తనిఖీచేశామన్నారు. పేదలు, విద్యార్థులు, గర్భిణులకు ఆహార భద్రత కింద అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల మేరకు అందాలని చైర్మన్ గోలి శ్రీనివాస్ తెలిపారు. అంగన్‌వాడీ వ్యవస్థ మరింత మెరుగు పడాలన్నారు. ప్రభుత్వ పాఠశాల, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజనం సక్రమంగా మెను ప్రకారం నాణ్యంగా పౌష్టిక ఆహారం అందేలా చూ డాలన్నారు. సరైన ఆహారాన్ని అందించకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేయవచ్చన్నారు. నాణ్య మైన బియ్యాన్ని సరఫరా చేయాలని, విధిగా మెనూను అమలు చేయాలన్నారు. కేజీబీవీలో విద్యార్థుల ఎత్తుకు అనుగుణంగా బరువు లేకపోవడం గమనించామని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలు రక్తహీనత ఉన్నట్లు గమనించామని, వారికి పౌష్టికమైన ఆహారం అందించాలన్నారు. పాఠశాలల్లో మ ధ్యాహ్న భోజనం, అంగన్‌వాడీల్లో అందిస్తున్న పౌష్టి కాహారం, వసతిగృహాల్లో ఆహార పదార్థాలు సక్రమంగా అమలు చేయాలని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వసతి గృహాల్లో ఆహారం అందించడంలో ప్రత్యేక దష్టి సారించాలని ఆయన సూచించారు. వద్దులకు బయోమెట్రిక్‌లో వేలు ముద్ర పడకపోవడం వల్ల రేషన్‌షాప్ నుండి బియ్యం తీసుకోలేక పోతున్నామని కమిషన్ దష్టికి రాగా, పై అధికారుల దష్టికి తీసు కోరావాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రాష్ట్ర ఫుడ్ కమిషన్ క్షేత్రస్థాయి తనిఖీలలో గుర్తించిన లోటుపాట్లను సంబంధిత శాఖల అధికారులను తక్షణమే సరి చేసుకోవాలన్నారు. కేజీబీవి విద్యార్థుల హాస్టల్లకు మెను కొరకు 2017 సంవత్సరంలో నిర్ణయించిన ధరల ప్రకారం నిత్యవసర వస్తువులు మంజూరు చేస్తున్నారని, దీనిని రివైజ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు మోహన్ మాట్లాడుతూ ఆహార భద్రత చట్టముపై ప్రభుత్వ అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి వుండాలని అన్నారు. ఏమైనా సమస్య ఉంటే లిఖిత పూర్వకంగా జిల్లా కలెక్టర్ కమిషన్‌కు పంపిస్తే మా వంతు కృషి చేస్తామని అన్నారు. ఫుడ్ కమిషన్ సభ్యురాలు రంగినేని శారద మాట్లాడుతూ ఆహార భద్రత చట్టం పటిష్టంగా అమలు చేసేలా అధికారులు బాధ్యత గా చర్యలు తీసుకో వాలని అన్నారు.ఇన్స్టిట్యూటి షన్ల లో, హాస్టల్స్ లో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చే యాలని, చౌక ధరల దుకాణంలో పంపిణీ చేస్తున్న సరకుల వివరాలు ప్రదర్శించాలని, ప్రభుత్వ వసతి గృహ పాఠశాల్లో ఆవసం ్మైన కిచెన్ గార్డెన్స్ పెంచాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీఎస్‌వో శివ ప్రసాద్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

దళిత మహిళపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులను డిస్మిస్ చేయాలి

ఐద్వా, కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-వరంగల్



వరంగల్ పాపయ్య పేట చమన్ ప్రాంతంలోని ప్రధాన కూడలిలో ఐద్వా వరంగల్ జిల్లా కమిటీ, కెవిపిఎస్ వరంగల్ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి అరూరి కుమార్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్‌కు చెందిన దళిత మహిళ సునీత ఇంటి పక్కన గల నాగేందర్ అనే వ్యక్తి ఇంట్లో బంగారం దొంగిలించిందనే నెపంతో రాత్రి 8గంటల సమయంలో పోలీస్ స్టేషన్ పట్టుకొచ్చి పిలిపించి పురుష పోలీసులు చీర విప్పి నెక్కర్ తొడిగి మరీ కర్రలతో కొట్టాడం దారుణమన్నారు. షాద్‌నగర్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామ్‌రెడ్డితో పాటు నలుగురు పోలీసులు దొంగతనం పేరు మీద తన భర్త భీమయ్యను మొదట్లో కొట్టి వదిలేసి తన చిన్న కుమారుడు మైనర్ బాలుడు తొమ్మిదో తరగతి చదువుతున్న జగదీష్‌ను సైతం కర్రలతో కొట్టాడం చాలా బాధాకరమన్నారు. ఒకే కుటుంబంలో భర్త, భార్య, కుమా రుడు ముగ్గురిని వదలకుండా చితక బాధారని ఆవేదన వ్యక్తం చేశారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించిన డిఐ రామ్‌రెడ్డి మరో నలుగురు కానిస్టేబుళ్లను తక్షణమే డిస్మిస్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా ఉపాధ్యక్షురాలు రంగరాజు విజయ, రాజమణి, సక్కుబాయి, కోమల, జయ, స్వప్న, గంగమ్మ లతోపాటు కెవిపిఎస్ నాయకులు ఇల్లందులో ఎలీషా, రవి, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఫిజిక్స్ టీచర్లు గణితం చెప్పడం తప్పనిసరి కాదు

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు మధ్యంత ఉత్తర్వులు...

సవరణ దిశగా ప్రభుత్వ మెమో నెంబర్11143..

ఇటీవల విద్యాశాఖ జారిచే ఉత్తర్వులలో వివరణ

పీరియడ్‌లను సమానం చేసి పంచాలనే సూచన

ప్రధానోపాధ్యాయులకు నిర్దేశం చేసిన విద్యాశాఖ..

నవతెలంగాణ-వరంగల్



పాఠశాలలో గణిత ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుల మధ్య ఆలోచనత్మకంగా మారిన ఉన్నత పాఠశాలలో ఆరు, ఏడు తరగతిలకు ఫిజిక్స్ ఉపాధ్యాయులు గణితం బోధిదించాలన్న గణితం తప్పనిసరి అనే మెమో నెంబర్ 11143 అనేక సందేహాలకు భిన్నాభిప్రాయాలకు తావిచ్చిన సందర్భంలో ఫిజికల్ సైన్స్ ఫోరం న్యాయసమతమైన వాదనను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లింది. దీంతో ఆ వాదనను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఈ విషయమై 26 జూలై 2024న జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మొదట గణితశాస్త్ర, భౌతికశాస్త్ర ఉపాధ్యాయుల పీరియడ్‌లను సరి సమానం చేసిన తర్వాత సమాన పీరియడ్లను తరగతులకు పంచే బాధ్యతను ప్రధానోపాధ్యాయులకు కట్టబెట్టింది. దీని ప్రకారం గతంలో అసమానతలు నడమ ఉన్న గణిత, భౌతిక శాస్త్ర తరగతల పీరియడ్లను సహ పాఠ్యపిరియళ్లతో కలుపుకొని మొదట తరగతులకు సమానంగా సవరించి అందుకనుగుణంగా గణిత, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు సమాన పీరియడ్ వచ్చేలా సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తరగతులకు పీరియడ్‌లను కేటాయించాల్సి ఉంటుందనే వాదనలు వినిపిస్తున్నాయి

హైకోర్టు జోక్యంతో వివాదం సద్దుమనిగినట్లనా...

గతంలో ప్రభుత్వ విద్యాశాఖ జారీ చేసిన ఉత్తర్వు నెంబర్ 77భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులను ఆరు, ఏడు తరగతుల్లోని ఏదో ఒక తరగతి గణితాన్ని మాత్రమే చెప్పాలని సూచించింది. కానీ తర్వాత కాలంలో వచ్చిన ఉత్తర్వు నెంబర్ 11143 అనేక సందేహాలు తాగించింది. ఈ క్రమంలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు ఉన్నత తరగతుల్లో భౌతికశాస్త్రం తరగతుల్లో పెరిగిన సిలబస్ నిరంతర సమగ్ర మూల్యాంకన విధానం ద్వారా బోధన అదనపు సైన్స్ కార్యక్రమాల నిర్వహణ ఉన్నత తరగతుల్లో సిలబస్ బోధన తరగతుల పీరియడ్ల భారతం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు సమానంగా లేకపోవడం లాంటి తదితర విషయాలను ప్రస్తుత విద్యాబోధన సిలబస్ కాఠిన్యం ఆవశ్యకతను భారత్వాన్ని ప్రభుత్వ విద్యాశాఖ దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించిన ప్రభుత్వ విద్యా శాఖ ఉన్నతాధికారులు ఇటీవల జారీ చేసిన ఉత్వర్వులో భౌతిక,గణిత శాస్త్ర తరగతుల వారీగా పిరియలను సరి సమానం చేసి ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకోని భౌతిక గణిత శాస్త్ర ఉపాధ్యాయులకు సరిసమాన పీరియడ్‌లను కేటాయించాలని సూచించింది. అయితే ఈ ఉత్తర్వు కంటే ముందే నల్గొండ జిల్లా భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయులు ఉన్నత పాఠశాలలోని ఆరు, ఏడు తరగతుల గణితాన్ని బోధించడం ఏంటని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆశ్రయించారు. దీంతో హైకోర్టు స్పందిస్తూ భౌతిక శాస్త్ర ఆరు, ఏడుతరగతి గణితాన్ని బోధించాలనే గతంలో ఇచ్చిన ఉత్తర్వులపై స్పందిస్తూ ఆరేడు తరగతుల గణిత శాస్త్రాన్ని భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు తప్పనిసరిగా బోధించాలని ఒత్తిడి చేయడం సరికాదని స్పష్టమైన మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. ఏదేమైనా పాఠశాలలో ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుఆరు, ఏడు తరగతిలో గణితం బోధించడం ఏంటనే విభిన్న వాదాన్ని వెలుగులోకి వచ్చాయి. విజ్ఞప్తుల తర్వాత ప్రభుత్వ శాఖ సంబంధిత విద్యాశాఖ అధికారులు పలు అంశాలను దష్టిలో ఉంచుకొని గణిత శాస్త్ర భౌతిక శాస్త్ర తరగతుల పీరియడ్‌లతో పాటు సహ పాఠ్య పీరియళ్లతో సహా కలుపుకొని పీరియళ్ల భారత్వాన్ని సరిసమానం చేసి గణిత భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు పీరియడ్లను సమానంగా పంచే బాధ్యతను ప్రధానోపాధ్యాయులకు అప్పజెప్పడంతో భౌతిక శాస్త్ర గణిత శాస్త్ర ఉపాధ్యాయుల్లో నెలకొన్న వివాదం ఇంతటితో ముగిస్తుందా లేదో వేచి చూడాల్సిందే..!



కల్లుగీత వృత్తి సంక్షేమానికి రూ.5వేల కోట్లు కేటాయించాలి

కల్లు గీత కార్మిక సంఘం

జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్యగౌడ్

18న సర్వాయి పాపన్నగౌడ్ జయంతి

నవతెలంగాణ-ములుగు

కల్లు గీత వత్తి సంక్షేమానికి రూ.5000 వేల కోట్లు కేటాయించి గీత కార్మికుల సంక్షేమానికి కషి చేయాలని, తాటి చెట్లు ఎక్కుతూన్నాప్రతి గీత కార్మికుని సెప్టి మోకులు అందివ్వాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పులి నర్సయ్యగౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ముస్నిపల్లి కుమార్‌గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని జంగాలపల్లిలో గీత కార్మికుల సమావేశం సంఘం అధ్యక్షులు జనగాం శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన బుధవారం జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పులి నర్సయ్యగౌడ్, ముసినిపల్లి కుమార్‌గౌడ్ ముఖ్య అతిథిలుగా హాజరై మాట్లాడారు. గీత కార్మికుల కు అడ్డంకిగా ఉన్నా మెడికల్ బోర్డును తక్షణమే రద్దు చేయాలని వారు కోరారు. ప్రతి సొసైటీకి 560జీవో ప్రకారం 10 ఎకరాల భూమి తాటి చెట్ల పెంపకం కోసం ప్రభుత్వమే భూమి కొని ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కునూరు అశోక్‌గౌడ్, పులి రవిగౌడ్, ముస్నిపల్లి బిక్షపతిగౌడ్, బోడిగే బిక్షపతిగౌడ్, పులి శ్రీనివాస్‌గౌడ్, దూలం శ్రీనివాస్ గౌడ్, బీమగాని ఆనంద్‌గౌడ్, వీరగోని భాస్కర్‌గౌడ్, గట్టు యాదగిరిగౌడ్, నాగపూరి సదయ్యగౌడ్, వేముల రవిగౌడ్, బోడిగే శ్యాంగౌడ్, సంపత్‌గౌడ్ పాల్గొన్నారు.



అపోహలు వీడి ముర్రుపాలను పట్టించాలి

నవతెలంగాణ-నర్సంపేట

అపోహలు వీడి తల్లి తన బిడ్డకు ముర్రుపాలను పట్టించాలని వైద్య విద్యా పరిషత్ జిల్లా అధికారి డాక్టర్ పీ.గోపాల్ అన్నారు. బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల ముగింపున ప్రభుత్వ ఆసుపత్రిలో 25మంది స్త్రీలకు పండ్లు, 25 మంది పిల్లలకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపాల్ మాట్లాడుతూ ముర్రుపాలు ఒక టీకా లాంటిదన్నారు. పాలపై ఉన్న అపోహలు తొలగించడానికి అవగాహన కార్యక్రమాలు దోహద పడుతాయన్నారు. తల్లులకు అవగాహన కల్పించడంలో వైద్య శాఖ, ఐసీడీఎస్ సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో మధురిమ, ఏసీడీపీవో హేమలత, కౌన్సిలర్‌లు శీలం రాంబాబు, రాయిడి కీర్తిరెడ్డి, ఎలగంటి విజయ్ కుమార్, టీఎల్ఎఫ్ఆ అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ మార్త, ఏఎం కవిత, శ్రీరామోజు మురళి, సూపర్‌వైజర్‌లు, అంగన్‌వాడీ టీచర్‌లు, ఆశ కార్యకర్తలు, ఆర్‌పీ, ఎస్ఎల్ఎఫ్ అధ్యక్షులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
2
హనుమకొండ
గురువారం ఆగస్టు 08, 2024 www.navatelangana.com

కనకదుర్గ ఆలయ భూమిపై లోకాయుక్తలో పిటీషన్

విచారణ చేపట్టిన ఆర్డీవో నారాయణ



నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని తాళ్లకుంట చెరువు సమీపంలోని పురాతన కనకదుర్గ ఆలయ భూమిని సమీప రైతులు కబ్జా చేసి సాగు చేసుకుంటున్నారని గ్రామస్తులు వంగరి సాంబయ్య లోకాయుక్తలో పిటిషన్ వేశారు. దీనిపై పరకాల ఆర్డిఓ డాక్టర్ కె. నారాయణ, తహసిల్దార్ సుభాషిని, ఎంఆర్ఐ శరత్ కుమార్, సర్వేయర్ స్టాలిన్ తో కలిసి కనకదుర్గ గుడిని, ఆలయ భూములను సందర్శించి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పురాతన కనకదుర్గ ఆలయం శిథిలావస్థలో ఉందన్నారు. గ్రామానికి చెందిన సాంబయ్య కనకదుర్గ గుడి భూమిని, వెళ్లే రహదారిని కొంతమంది రైతులు కబ్జాకు గురి చేశారని లోకాయుక్తలో పిటిషన్ వేసినట్లు తెలిపారు. గుడి ప్రాంగణం ప్రభుత్వ స్థలంలో ఉందని, ఎండోమెంట్ ప్రకారం గుడి రెవెన్యూ రికార్డులలో లేనప్పటికీ స్థానికులు తెలిపిన సమాచారం మేరకు గుడికి మూడు గుంటల స్థలం, గుడి వద్దకు వెళ్లడానికి రహదారిని ఏర్పాటు చేయాలని, కబ్జాకు గురికాకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. శిధిలావస్థకు చెందిన గుడిని కూడా పునరుద్ధరించాలని దరఖాస్తుదారుడు కోరినట్లు తెలిపారు. విచారణ నివేదికను లోకాయుక్తలో సమర్పించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు బాసాని లక్ష్మీనారాయణ, చిందం రవి పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలకు ఆదరణ ఇవ్వాలి



నవతెలంగాణ-కమలాపూర్:

ప్రతి ఒక్కరూ చేనేత వస్త్రాలకు ఆదరణ ఇవ్వాలని చేనేత వస్త్రా లను ధరించాలని చేనేత కార్మికులు కోరారు. బుధవారం మండల కేం ద్రంలో చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని చేనేత సంఘం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా చేనేత కార్మికులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలను ఆదరించాలని చేనేత కార్మికులు కోరారు. చేనేత కార్మికులు ప్రతిరోజు ఉదయం 9 గంటలకు నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 150 రూపాయలకు పనిచేస్తున్నామని చాలీచాలని కూలీతో ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత వస్త్రాలను ధరించాలని, చేనేత రంగాన్ని కాపాడుకోవాలని, పనికి తగ్గ వేతనం ప్రభుత్వం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ రెడీమేడ్ వస్త్రాలపై మోజు తగ్గించుకొని ఆరోగ్యపరమైన చేనేత వస్త్రాలను ధరించి చేనేత కార్మికుల జీవనోపాధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ చేనేత దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-నడికూడ:

ప్రపంచ చేనేత దినోత్సవం సందర్భంగా పద్మశాలి సేవా సంఘం నడికూడ మండల అధ్యక్షుడు గాదె శంకరయ్య ఆధ్వ ర్యంలో మండలంలోని రాయపర్తి, చర్లపల్లి, వెంకటేశ్వర్ల పల్లె గ్రామాలలో బుధవారం ప్రపంచ చేనేత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కార్మికులను శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పాశికంటి రమేష్, మండల యువజన సంఘం ప్రధాన కార్యదర్శి ఆకునూరి రమేష్, మండల నాయకులు కళ్యాణపు మూర్తిలింగం, మోతుకూరి శంకరయ్య, వంగర రమేష్, రాచర్ల శ్రీనివాస్, చేనేత సహకార సంఘం డైరెక్టర్లు, చైర్మన్ లు తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కుట్టుశిక్షణతో ఉపాధి

కార్పొరేషన్ రావుల కోమల కిషన్



నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

మహిళలకు కుట్టు శిక్షణతో భవిష్యత్ లో ఉపాధి పొందవచ్చని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 30వ డివిజన్ కార్పొరేటర్ రావుల కోమల కిషన్ అన్నారు, బుధవారం బాలసముద్రం శ్రీనివాసకాలని ఆరే సంఘం భవనం లో అన్నమ్మనేని మేఘాంశ్ రావు (ఏఎంఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిరి స్వచ్చంద సంస్థ భాగస్వామ్యంతో కుట్టు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.సిరి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు డాక్టర్ పరికి సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కార్పొరేటర్ రావుల కోమల కిషన్ మాట్లాడుతూ స్థానిక మహిళలకు కుట్టు శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని, భవిష్యత్ లో స్వయం ఉపాధితో అభివద్ధి చెందవచ్చని, కుట్టు, మగ్గం, అల్లికలు ద్వారా సాటి మహిళలకు ఉపాధి కల్పించవచ్చని అన్నారు. మూడు నెలలపాటు నేర్పించే శిక్షణ ద్వారా కాలని మహిళలు కుట్టు శిక్షణ నైపుణ్యాలు మెరుగుపరచుకొని మహిళా స్వావలంబన దిశగా కొనసాగాలని అన్నారు.చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు మాట్లాడుతూ మహిళలకు కుట్టు శిక్షణ ఇప్పించడం ద్వార స్వయం ఉపాధి అవకాశాలు పొందుతారనే ఉద్దేశంతో ఉచిత శిక్షణ నిర్వహించడం అభినందనీయమని, ఏఎంఆర్ ఫౌండేషన్ ద్వారా భవిష్యత్ లో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలను నిర్వహించుటకు వత్తి శిక్షణ, సాహిత్య సాంస్కృతిక, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.సిరి స్వచ్చంద సంస్థ అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ 2021 నుండి హనుమకొండ, కాజీపేట, వరంగల్ ప్రాంతాల్లో ఇప్పటివరకు 15 విడుతలుగా శిక్షణ కార్యక్రమం నిర్వహించి 25 మందికి ఉచిత కుట్టు మిషన్ లు అందచేసామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆరే సంఘం భవనం అధ్యక్షుడు రాజేశ్వర్ రావు, సభ్యులు పి. విజయ, పి. శంకర్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ వంచ రాజ్యలక్ష్మి, స్థానిక అంగన్వాడి టీచర్ రామ తార, డాక్టర్ పాలడుగుల సురేందర్, సెంటర్ టీచర్లు సునీత, స్వప్న, కే. మమత, సంధ్య, కల్పన, రజిత తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని విద్యార్థుల నిరసన



నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని నేరేడుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నామని మౌలిక వసతులు కల్పించాలని పాఠశాలలోని 60 మంది విద్యార్థులు బుధవారం పాఠశాల ముందు నేరేడుపల్లి - కటాక్ష పూర్ ప్రధాన రోడ్డుపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని, హ్యాండ్ వాష్ లేదని, మెయిన్ గేటు లేకపోవడంతో పశువులు పాఠశాల ప్రాంగణంలోకి వస్తున్నాయని, తరగతి గదులకు తలుపులు శిధిలావస్థకు చేరుకున్నాయని, కిటికీలు లేవని తెలిపారు. ఉపాధ్యాయులు పిల్లలకు సర్ది చెప్పి పాఠశాల ప్రాంగణంలోకి తీసుకెళ్లారు. ఇదే విషయమై పాఠశాల హెచ్ఎం రాయిని గోవర్ధన్ వివరణ కోరగా మన ఊరు మన బడి కార్యక్రమంలో లక్షకు పైగా నిధులతో విద్యుత్ పనులు పూర్తి చేశారని, ఫ్యాన్లు ట్యూబ్ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో ఈజీఎస్ పథకంలో నిర్మించిన టాయిలెట్స్ అర్ధాంతరంగా వదిలి వేయడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ప్రధాన గేటు లేకపోవడంతో పిల్లలు కూడా రోడ్డుపైకి వెళు న్నట్లు తెలిపారు. త్రాగునీటి కోసం కేవలం నల్లా నీటి పైన ఆధారపడాల్సి వస్తుందని, నల్లాలు రాని రోజు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, బాలవికాస తరఫున బోరు కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. తరగతి గదులకు కిటికీలు లేవని, తలుపులు శిధిలావస్థకు చేరుకున్నాయన్నారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

గ్రామాలను పచ్చదనంతో సుందరంగా మార్చాలి..



నవతెలంగాణ-పరకాల

స్వచ్ఛ ధనం- పచ్చదనంతో గ్రామాలను సుందరంగా మార్చాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటనారాయణ, ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ధనం- పచ్చదనం మూడో రోజు కార్యక్రమంగా బుధవారం మండలంలోని కామరెడ్డి పల్లి ,అలియాబాద్ గ్రామాల్లో గ్రామ ప్రత్యేక అధికారి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో అధికారులు పర్యటించి గ్రామస్తులకు పలు సూచన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలను సుందరంగా ఉండే విధంగా పచ్చదనంతో ఆహ్లాదపరిచే విధంగా ఏర్పరుచుకోవాలని, ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రం చేసుకోవాలని, మరుగు నీరు నిలవకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని, సీజనల్ వ్యాధులు సోకకుండా అప్రమత్తంగా ఉండేలా స్థానికులు ప్రత్యేక చొరవ తీసుకుంటూ అధికారుల సలహాలను సూచాలని పాటించి గ్రామాలను సుందరంగా ఉండేలా తయారు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శిలు ప్రవీణ్ కుమార్ ,అంజనీ దేవి, అంగన్వాడీ టీచర్లు ,ఆశా వర్కర్లు ,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకే రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు..



రాష్ట్ర ఆర్థిక సంఘం కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

నవతెలంగాణ-సుబేదారి

గ్రామీణ స్థానిక సంస్థలు, పట్టణ స్థానిక సంస్థల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర ఆర్థిక సంఘం కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థల అభివృద్ధికి కావలసిన నిధులను సమకూర్చుకునేందుకు కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్ర స్థానిక సంస్థల అభివృద్ధికి గాను నిధుల మంజూరులో జాప్యం లేకుండా సిఫార్స్ చేసిన నిధులను మంజూరయ్యేలా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు . బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి వరంగల్ జిల్లా 2వ ఆర్థిక సంఘం సమీక్షా సమావేశంలో హనుమకొండ జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జడ్పీ సీఈవో , ఎంపీడీవో, డిపిఓలు ఇతర శాఖల అధికారులతో తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం చైర్మెన్ సిరిసిల్ల రాజయ్య స్థానిక , పట్టణ అభివద్ధి కార్యక్రమాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సంధ్బంగా చైర్మెన్ మాట్లాడుతూ తమ ప్రాంతాలల్లో చేసిన అభివృద్ధి పనుల పై పూర్తి సమాచారం అడిగి తెలుసుకున్నారు . 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు నిధులు కేటాయించడం జరిగింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 ఐ , 243 వై ఆదేశం ప్రకారం అన్ని గ్రామీణ స్థానిక సంస్థలు, పట్టణాల ఆర్థిక స్థితిగతులను సమీక్షించడానికి, ఆర్థిక వనరుల పంపిణీ సిఫార్సు చెయ్యడానికి రాష్ట్ర ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేసిందన్నారు. గ్రామ పంచాయతీల అధికారుల విధులు, తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టంలోని సెక్షన్ 52 ప్రకారం గ్రామ పంచాయతీల విధులు, బాధ్యతలు ఎవరు మర్చిపోకూడదన్నారు. రాష్ట్రంలోని ఆస్తి పన్ను పై మళ్ళీ పూర్తి రివ్యూ చేయ్యాలని కోరారు. విద్యుత్తు చార్జీల అధిక భారం పడకుండా ప్రతిచోట సోలార్ పవర్ ప్లాంట్లను నిర్వహించేలా చర్యలు తీసుకొవాలని , ప్రతి జాతరలో సమయాల్లో హోర్డింగ్స్ పై పన్నులు వసూలు చేయాలని , ప్రతి గ్రామ పంచాయతీలలో క్రమం తప్పకుండా ప్రతి 60 రోజుల్లో గ్రామ సభ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య, ఇతర అభివృద్ధి పనులకు గాను సకాలంలో నిధులు అందుబాటులో ఉన్నట్లయితే ప్రతి పనులను త్వరితగితన పూర్తి చేసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఆ దిశగా ఆర్థిక సంఘం జిల్లాలకు స్పెషల్ ఫండ్స్ అనేవి మంజూరు చేయాలని కోరారు. బకాయిలో ఉన్న ప్రతి గ్రామ పంచాయతీకి ప్రభుత్వ పన్నుల చెల్లింపులు వాటికి అయిన నిధులు వెంటనే మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు, మహబూబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్, తెలంగాణ రాష్ట్ర ఆర్థిక సంఘం మెంబెర్ సెక్రటరీ స్మితా సబర్వాల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, ఆర్థిక సంఘం మెంబర్స్ రమేష్ నాయక్, నెహ్రు నాయక్ మాలోత్, హనుమకొండ, వరంగల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లు, మున్సిపల్ కమీషనర్లు, జిల్లా పరిషత్ సి.ఇ.ఓ లు, జిల్లా పంచాయతీ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుంది..

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్

నవతెలంగాణ-భీమదేవరపల్లి

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ స్ఫూర్తితో చేనేత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా కార్మికులతో కలిసి ఉత్సవంలో బుధవారం పాల్గొన్నారు. మొదటి దశ తెలంగాణ ఉద్యమంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ తన మంత్రి పదవిని త్యాగం చేసిన మహనీయుడు అని కొనియాడారు. ప్రతి ఒక్కరు చేనేత వస్త్రాలు ధరించి చేనేత సమాజానికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. పద్మశాలిలు ఐక్యంగా ఉంటూ తమ హక్కులు సాధించుకోవాలన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య మాజీ అధ్యక్షులు ఊసకోయిల ప్రకాష్, సీనియర్ నాయకులు ఆదరి రవీందర్, కొలుగూరి రాజు, రాజిరెడ్డి, అనిల్ గౌడ్ చేనేత కార్మికులు పాల్గొన్నారు.





దుగ్గిరాల సేవలు మరువలేనివి..

ఎల్కతుర్తి:

మాజీ ఎమ్మెల్యే దుగ్గిరాల వెంకట్రావు సేవలు మరువలేనివని, రవాణా శాఖ మంత్రి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని గోపాలపూర్ గ్రామములో, దుగ్గిరాల 34వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ లో తన గురువులు చొక్కా రావు, సత్యనారాయణరావు, దుగ్గిరాల వెంకట్రావులు, నిజాయితీతో నిబద్ధతతో ప్రజలకు సేవ చేసి 34 సంవత్సరాలుగా సైతం ప్రజల గుండెల్లోనే ఉన్నారని గుర్తు చేసుకున్నారు. అనంతరం వేములవాడ నుండి గోపాలపూర్ మీదుగా హైదరాబాద్కు వావిలాల నుండి గోపాలపూర్ మీదుగా హైదరాబాద్, బస్సు వేస్తానని హామీ ఇచ్చారు. గతంలోని ఎల్కతుర్తి మండలం దుగ్గిరాల మండలంగా జీవో వెలువడినప్పటికీ ప్రక్రియలో వెనుకబడిందని, త్వరలోనే మండలాన్ని దుగ్గిరాల మండలంగా మారుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా గోపాలపూర్ జిలుగుల, జగన్నాధపురం, గ్రామాల్లో మొక్కలను నాటారు. ఈకార్యక్రమంలో దుగ్గిరాల కమిటీ అధ్యక్షులు, మొండయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, సుక్కినే సంతాజి, గోలి రాజేశ్వరరావు, ఎమ్మార్వో జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, పలువురు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పట్టణ సుందరీకరణకు కృషి చేయాలి



ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి


నవతెలంగాణ-పరకాల.

పట్టణ సుందరీకరణకు అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయ సహకారంతో కృషి చేసినప్పుడే అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ ధనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం మున్సిపాలిటీ ఆవరణంలో ఇంకుడు గుంత నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పట్టణం సుందరీకరణకు అధికారుల సమన్వయం, సహకారం చాలా అవసరం ఉంటుందని అందుకు స్థానిక ప్రజాప్రతినిధుల ప్రమేయంతో పట్టణ సుందరికరణకు కృషి చేయాలన్నారు. అధికారులు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారంగా తాగునీటి సరఫరా, మురుకు కాలువల నిలువ ఉన్న నీటిని తొలగించి శుద్ధి చేయుట, వీధి దీపాల ఏర్పాటు, సీజనల్ వ్యాధులు నియంత్రణకు వైద్య, పంచాయతీ, మున్సిపాలిటీ, వివిధ శాఖల సమన్వయంతో అధికారులు పనిచేసినప్పుడు అభివృద్ధి జరుగుతుందని అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం- పచ్చదన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ గ్రామాలు పట్టణంలోని ప్రతి వార్డులో స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అదేవిధంగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతలను మరువద్దన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగోరి జైపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నరసింహ, స్థానిక కౌన్సిలర్లు, కో -ఆప్షన్ మెంబర్లు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో.. స్వచ్ఛధనం- పచ్చదనం..

నవతెలంగాణ-నయీంనగర్

మొక్కలను అధికసంఖ్యలో నాటి, వాటి సంరక్షణలో సైతం పాలుపంచుకుంటే భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగకరమని వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ ప్రాంగణంలో బుధవారం రోజున స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రేటర్ వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మరియు పాలకవర్గం పాల్గొని స్వచ్ఛదనం - పచ్చదనం లో భాగంగా రెడ్ క్రాస్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం తలసీమియా సెంటర్ ను సందర్శించి పిల్లలకు పండ్లు పంపిణి చేసినారు.ఈ సందర్భంగా డాక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ మొక్కలను అధికసంఖ్యలో నాటి వాటి సంరక్షణలో సైతం పాలుపంచుకుంటే భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయోగమన్నారు. కాలుష్యాన్ని నివారించాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని సూచించారు. తలసీమియా సెంటర్ లోని బాధితులకు ఉచిత రక్తం తో పాటు రెడ్ క్రాస్ నిర్వహిస్తున్న రక్త కేంద్రం, జనరిక్ మందులషాపు, టైలరింగ్ ట్రెనింగ్ సెంటర్, డిసాస్టర్ మేనేజ్మెంట్, జూనియర్, యూత్ రెడ్ క్రాస్ తో చేస్తున్న సామజిక సేవలకు గాను రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గాన్ని అభినందించారు. రెడ్ క్రాస్ సొసైటీకి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే ని పాలకవర్గం షీల్డ్, శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో హనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈ. వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణు గోపాల్, డాక్టర్ యం. శేషుమాదవ్, పొట్లపల్లి శ్రీనివాస్ రావు, రెడ్ క్రాస్ డాక్టర్లు డా. జె. కిషన్ రావు, డా. టి. మదన్ మోహన్ రావు, డా. మొహమ్మద్ తహర్ మసూద్ , రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.



దళిత మహిళ పై పోలీసుల థర్డ్ డిగ్రీని ఖండిస్తూ నిరసన

సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరింపచాలి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ డిమాండ్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

బంగారం దొంగతనంతో దళిత మహిళలపై పోలీసుల దాడిని ఖండిస్తూ హనుమకొండ కాజీపేట మండలం ఎస్ఐటి సెంటర్ లో కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు సాంబయ్య అధ్యక్షత వహించగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతు షాద్ నగర్ కు చెందిన దళిత మహిళ సునీత ఇంటి పక్కన గల నాగేందర్ అనే వ్యక్తి ఇంట్లో బంగారం దొంగిలించిందనే నెపంతో రాత్రి 8 గంటల సమయంలో పురుష పోలీసులు పోలీస్ స్టేషన్ పట్టుకొచ్చి చీర విప్పి నెక్కర్ తొడిగి మరి కర్రలతో కొట్టడం సిగ్గుచేటన్నారు. షాద్ నగర్ ఇన్స్పెక్టర్రామ్ రెడ్డితో పాటు నలుగురు పోలీసులు దొంగతనం పేరు మీద తన భర్త భీమయ్యను మొదట్లో కొట్టి వదిలేసి తన చిన్న కుమారుడు మైనర్ బాలుడు తొమ్మిదో తరగతి చదువుతున్న జగదీష్ ను సైతం కర్రలతో కొట్టడం చాలా బాధాకరమన్నారు ఒకే కుటుంబంలో భర్త, భార్య కుమారుడు ముగ్గురిని వదలకుండా చితక బాధారని బాధిత దళిత మహిళను ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఒక స్త్రీగా తాను చెప్పలేని చోట కొట్టారన్నారు దెబ్బలు తట్టుకోలేక దాహం వేస్తే నీళ్ల తాగించి మరీ కొట్టారని బూటు కాళ్లతో తొక్కి బెల్ట్ లతో చితకబాధారని చెప్పారు. దళిత మహిళ సునీత పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సంఘటనపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలని, థర్డ్ డిగ్రీ ప్రయోగించిన సీఐ రామ్రెడ్డి మరో నలుగురు కానిస్టేబుళ్లను తక్షణమే డిస్మిస్ చేయాలని, వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఆ కుటుంబానికి ఎక్స్ గ్రేషియో అందించాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడ పాక రాజేందర్, జిల్లా కమిటీ సభ్యులు గబ్బేట రాంకుమార్, వేల్పుల రవి,నేంబుకుట్ల చందర్, నకరకంటి సుభద్ర , జోగు అనిత, సురేష్, కోమల తదితరులు పాల్గొన్నారు.



రైలులో నుంచి జారి పడి వ్యక్తి మృతి



నవతెలంగాణ-మహబూబాబాద్

రైలులో నుండి ప్రమాదవశాత్తు జారి కిందపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన బుధవారం మహ బూబాబాద్-తాళ్లపూసలపల్లి రైల్వే స్టేషన్ల మధ్య చోటు చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ జీఆర్పీ ఎస్ఐ జె సురేష్ తెలిపిన వివరాల ప్రకారం..... బుధవారం ఉదయం 10:50 నిమిషాలకు కేఎం నెంబర్ 432/1-3 వద్ద గుర్తు తెలియని 30-40 ఏండ్ల మధ్య ఉన్న వ్యక్తి రైలు లో నుంచి జారి కిందపడగా బలమైన రక్తపు గాయాలై మరణించినట్లు తెలిసిందని చెప్పారు. మతుడి ఒంటిపై గోధుమ రంగు షర్ట్, బ్లాక్ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడని తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అన్నం సేవా ఫౌండేషన్ సహాయంతో మతదేహాన్ని మహబూబాబాద్ ప్రభుత్వ వైద్యశాల మార్చురీ నుంచి ఖమ్మం ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 8712658600, 9494790619 లో సంప్రదించాలని జీఆర్పీ ఎస్ఐ తెలిపారు.

తల్లుల దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

మాజీ ఎమ్మెల్యే వినయభాస్కర్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

గ్రామ దేవతల దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి, పోచమ్మ మైసమ్మ, పెద్దమ్మ తల్లుల చల్లని చూపులు భక్తులపై ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో, పిల్లాపాపలతో, అష్టైశ్వర్యాలతో ఆనందంగా జీవించాలని మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అమ్మవారిని వేడుకున్నారు. 54 వ డివిజన్ పోచమ్మ కుంటలోని కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోజున పోచమ్మ బోనాల కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున డప్పుచప్పులతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. మహిళలు ప్రత్యేకంగా భక్తిశ్రద్ధలతో బోనాలను చేసి, మొక్కులు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, సంఘం సభ్యులు కందికొండ వేణుగోపాల్, అశోక్, శ్రీను, సదానందం, జనార్ధన్, కొమురయ్య, శ్రీధర్, బీఆర్ఎస్ నాయకులు నరెడ్ల శ్రీధర్, కేశోజు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

9న ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా ,ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఈ నెల9న ములుగు రోడ్, ప్రభుత్వ ఐ.టీ.ఐ క్యాంపస్, జిల్లా ఉపాది కల్పన కార్యలయంలో జాబ్ మేలా నిర్వహించనున్నట్లు హనుమకొండ జిల్లా ఉపాధికల్పన అదికారి యం. మల్లయ్య తెలిపారు.అర్హత ఆసక్తి గల యువతి యువకులు విద్యార్హతల సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపిలతో జిల్లా ఉపాది కల్పన కార్యలయం, ప్రభుత్వ ఐ.టి.ఐ క్యాంపస్ లో 9న ఉదయం 11గంటలకు జరుగు జాబ్ మేళాకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు 7893394393 లో సంప్రదించాలన్నారు.

మండల వ్యాప్తంగా కొనసాగుతున్న స్వచ్ఛదనం- పచ్చదనం



నవతెలంగాణ-ఆత్మకూరు

తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం ఆత్మకూరు మండల మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం తెలిపిన రోజు వారి షెడ్యూల్ ప్రకారం బుధవారం గ్రామ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు గ్రామ ప్రజలతో ప్రజలతో కలిసి సచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా బుధవారం మండలంలోని హౌజుబుజుర్గు గ్రామంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అరుణ, స్థానిక కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకుడు షేక్ ఖాసిం తో కలిసి గ్రామంలో నీరు నిలిచిపోయిన ప్రాంతాలను గుర్తించి జేసీబీ సాయంతో నీటి నిలువలు లేకుండా చేశారు. ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని స్థానిక నాయకులు, యువకులు, ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని ఈసందర్భంగా అరుణ కోరారు.

టీఎస్‌జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా పావుశెట్టి శ్రీనివాస్ నియామకం

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



ఎన్‌యూజే(ఐ) అనుబంధం తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ యూనియన్ (టిఎస్‌జేయూ) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా భూపాలపల్లికి చెందిన స్టాఫ్ రిపోర్టర్ పావుశెట్టి శ్రీనివాస్‌ను నియమిస్తూ టీఎస్ జేయూ రాష్ట్ర అధ్యక్షులు మేరుగు చంద్రమోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. జర్నలిజానికి చేసిన విశేషమైన కృషికి, వృత్తి విలువలు, సూత్రాలను నిలబెట్టడంలో అచంచలమైన నిబద్ధతకు గుర్తింపుగా ఈ పదవి బాధ్యతలు అప్పగిస్తున్నట్లు వారు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈసందర్భంగా పావుశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ తన పై నమ్మకం తో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా బాధ్యతలు అప్పగించినందుకు ఎన్‌యూజే(ఐ)జాతీయ ఉపాధ్యక్షులు నారగాని పురుషోత్తం, టీఎస్‌జేయూ రాష్ట్ర అధ్యక్షులు మేరుగు చంద్రమోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులు నాగపురి శ్రీనివాస్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జల్డి రమేష్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఉదయ్, రాష్ట్ర నాయకులు సత్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని, తెలంగాణలోని జర్నలిస్టులందరికీ మద్దతు ఇచ్చే టీఎస్‌జేయూ సంఘాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తానని శ్రీనివాస్ పేర్కొన్నారు.

చేనేత రంగంలో.. మహాదేవ్‌పూర్‌కు రాష్ట్ర జిల్లా స్థాయి అవార్డులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



రాష్ట్ర ప్రభుత్వం చేనేత దినోత్సవ సందర్భంగా ప్రకటించిన అవార్డులో మహదేవ్‌పూర్‌కు చెందిన గోరంట్ల శ్రీనివాస్‌కు రాష్ట్రస్థాయి అవార్డు, జిల్లాస్థాయిలో జైన వీరయ్యకు అవార్డు లు దక్కాయి. గత కొన్ని సంవత్సరాలుగా మహదేవ్‌పూర్ తస్సరుకాలనీ చేనేత పట్టు మగ్గంపై జీవనోపాధి పొందుతున్న ఈచేనేత కార్మికులు ప్రతి సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అవార్డుల్లో మహదేవ్‌పూర్‌కు దక్కడం ఎంతో సంతోషకరమని చేనేత సహకార సంఘం అధ్యక్షులు గొర్రె బాపు అన్నారు. బుధవారం హైదరాబాదులో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, చేనేత జౌళి శాఖ కమిషనర్ శైలజ రామయ్య, ఇతర అధికారుల చేతులమీదుగా శ్రీనివాస్ ఆచార్య కొండ బాపూజీ అవార్డుతోపాటు రూ.25 వేల నగదు పురస్కారం ప్రశంసా పత్రం అందుకున్నారు జిల్లా స్థయిలో జైన వీరయ్య కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు ఈసందర్భంగా పలువురు వీరిద్దరిని అభినందించారు. చేనేత రంగంలో రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులు మహదేవపూర్‌కు రావడం ఎంతో గర్వకారణమని పలువురు పేర్కొన్నారు

శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవస్థానంలో శ్రీశ్రీశ్రీ బాలబ్రహ్మానందసరస్వతీ స్వామి పూజలు


నవతెలంగాణ-మహదేవ్‌పూర్



నైమిశారణ్య పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ బాల బ్రహ్మానంద సరస్వతీస్వామి వారు శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని బుధవారం దర్శించుకున్నారు. వారికి దేవస్థానం రాజగోపురం వద్ద దేవస్థానం అర్చకులు, వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కాలేశ్వర ముక్తేశ్వర స్వామి వారికి అభిషేకము, శ్రీపార్వతీ అమ్మవారి దర్శనం, మహా సరస్వతి అమ్మవారి దర్శనం చేసుకున్నారు. అనంతరం శ్రీ పార్వతి అమ్మవారి ఆలయంలో పీఠాధిపతులు వారికి ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ.మారుతి అర్చక స్వాములు, వేద పండితులు స్వామివారి శేష వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. తరువాత ఉదయం 9:40 గంటల నుండి శ్రీ మహాకాల శివలీల విలాసం ప్రవచనములు పీఠాధిపతులు వారు భక్తులకు వినిపించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఏ.మారుతి, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, వేద పండితులు, అర్చక స్వాములు, గ్రామస్తులు, భక్తులు పాల్గొని స్వామివారి ప్రవచనాలను ఆలకించారు. అనంతరం పీఠాధిపతులు భక్తులకు మంగళ శాసనాలు అందజేసి ప్రసాదాన్ని అందజేశారు.

జిల్లా స్థాయి వ్యాస రచన పోటీలో మైలారం విధ్యార్థిని శ్రీవర్షకు తృతీయ స్థానం

నవతెలంగాణ-గణపురం



జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా జయశంకర్ జిల్లా కేంద్రంలో బుధవారం చేనేత అంశంపై జరిగిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలో గణపురం మండలం మైలారం ఉన్నత పాఠశాల విద్యార్థిని కీసరి శ్రీవర్ష తృతీయ స్థానంలో గెలుపొంది జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ఈ జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో మూడవ స్థానం దక్కించుకున్న శ్రీవర్షను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి.అఫ్రోజ్ అహ్మద్ , ఉపాధ్యాయులు, విద్యా కమిటీ చైర్మన్ బండ్ల కళావతి గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

వ్యాధుల నివారణకు స్పెషల్ డ్రైవ్

మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్



వ్యాధుల నిర్మూలనకు మున్సిపాలిటీ పరిధిలో ప్రత్యేక బృం దాలు ఏర్పడి చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ అన్నారు. బుధవారం మున్సి పాలిటీ పరిధిలోని 15వ వార్డు జంగేడు లో రాష్ట్ర ప్రభుత్వం చేప ట్టిన స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డులలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి సమస్యలను ఉన్నతాధికారులతో చర్చించామని, వార్డుల పరిధిలో తడి చెత్త పొడి చెత్త సేకరణ ఆయిల్ చుక్కలు వేయడం, నీటి నిలువలు లేకుండా డ్రైనేజీ శానిటేషన్ ద్వారా దోమల నియంత్రణ కార్యక్రమాలు చేపడుతున్నామని, మున్సి పాలిటీ పరిధిలో సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఈకార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ నాగవెల్లి సరళ, రాజలింగమూర్తి, ఏఈ మానస, టౌన్ ప్లానింగ్ అధికారి సునీల్, ఆర్ఐ అండ్ మేనేజర్ భాస్కర్, వార్డు అధికారి తిరుపతిరెడ్డి, రాజేష్, రిసోర్స్ ఆఫీసర్స్, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రామ పంచాయతీల వర్కర్ల సమ్మె

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ వర్కర్లకు సిబ్బందికి ఇచ్చిన హామీలను నెరవేర్చనందుకు నిరసనగా నేడు(గురువారం) ఒక్కరోజు రాష్ట్ర సీఐటీయూ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా సమ్మె చేస్తున్నట్లు బుధవారం సీఐటీయూ మండల అధ్యక్షులు ఠాకూర్ కేసీఆర్ సింగ్, ఎంపీవో ప్రసాద్‌లకు సమ్మె నోటీసు అందజేశారు. తమ డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని కోరారు.

నేటి చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం విజయవంతం చేయాలి..

నవతెలంగాణ-చిట్యాల:



చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకారం గురువారం(నేడు) విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి అన్నారు. బుధవారం ఆయన మాట్లా డుతూ ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిథిగా మన ప్రియతమ నాయకులు భూపాలపల్లి ఎమ్మెల్యేగండ్ర సత్యనారాయణరావు, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డిలు పాల్గొం టున్నారన్నారు. కావున మండలంలోని జిల్లా మండల నాయకులు, కార్య కర్తలు అన్ని గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళ కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ తాజా సర్పంచ్‌లు ఎంపీటీసీలు, బూత్ ఎన్రోలర్స్, మం డలంలోని రైతులు, రైతు సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

రాష్ట్రంలోనే మండలాన్ని అగ్రగామిగా అభివృద్ధి చేస్తా..

మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం జీవో త్వరలో విడుదల
సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే జీఎస్ఆర్

నవతెలంగాణ-గణపురం





రాజకీయ జన్మనిచ్చిన మండలాన్ని అభివృద్ధిలో రాష్ట్రంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దుతానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు కార్యక్రమంలో బుధవారం మండల కేంద్రంలో కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బూర చంటి, నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సీఎస్‌సీ ఆన్ లైన్ డిజిటల్ సేవా కేంద్రాన్ని, పూజారి ముసునూరి నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పూజ సామాగ్రి దుకాణాన్ని వారు ప్రారంభించారు. అనంతరం రైతు వేదికలో జరిగిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే వ్యాపారంగా అభివృద్ధికి కృషి చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నానన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల మూలంగా ఇబ్బందులు ఉన్నా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధికి, సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ మంజూరీ ఇస్తూ త్వరలోనే జీవ వస్తుందని గణపసముద్రం పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతానని వచ్చే సద్దుల బతుకమ్మ లోపు అభివృద్ధి పనులను పూర్తి చేస్తానని వారు తెలిపారు. రైతులకు ఆయకట్టు పరిధికి వెళ్లేందుకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు అవసరమైన అన్ని ఆయకట్టు రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తానని, సింగరేణి జెన్కో తోడ్పాటు సిఎస్ఆర్ నిధులను పూర్తిస్థాయిలో స్థానికంగానే ఉపయోగించుకు నేందుకు ప్రభుత్వం అనుమతి ఇస్తుందని వారు వివరించారు ఆ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా భాగస్వాములై మొక్కల పెంపకాన్ని చేపట్టాలని ప్రతి ఇంటికి అవసరమైన అన్ని రకాల మొక్కలు ఉచితంగా అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటి ఆవరణలో మురికిగుంటలు నీటి నిల్వలు లేకుండా చూడాలని,ఖాళీ ప్రదేశంలో,గ్రామంలోని ప్రదేశాలలో విరివిగా మొక్కలు నాటి సంరక్షించి వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించాలని తద్వారా వాతావరణ సమతులతో పాటు ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు మంచి వాతావరణం ఏర్పడుతుందని వారు తెలిపారు. .నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, రూ 31 వేల కోట్ల రూపాయలు రైతు రుణమాఫీ చేసినట్లు,రూ 2లక్షల రుణాలు ఉన్న రైతులకు ఆగస్టు 15 రోజు ఆయా రైతుల ఖాతాలలో రుణమాఫీ నిధులను ప్రభుత్వం జమ చేస్తుందని వారన్నారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గుంటోజు కృష్ణయ్య, వైస్ చైర్మన్ రేపాక రాజేందర్,రాష్ట్ర ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్, చెల్పూర్ సొసైటీ వైస్ చైర్మన్ కావటి రవీందర్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చోటే మియా, మాజీ సర్పంచ్ లు నారగాని దేవేందర్‌గౌడ్, ఆలూరి కుమారస్వామి, కొత్త వెంకన్న, మాజీ ఎంపీటీసీలు మోటపోతుల శివశంకర్‌గౌడ్, పొనగంటి మలహాల్‌రావు, నాయకులు పిన్నింటి మాధవరావు అయితు రమేష్, ఎర్రబెల్లి రామేశ్వరరావు, ముత్యాల రాజయ్య, చింతిరెడ్డి సమ్మిరెడ్డి, ఉడుత రవీందర్, మునిగాల రమేష్, బొల్లెద్దు ప్రభాకర్ రెడ్డి, ఆరు ముళ్ల ఎల్లస్వామి, నేరెళ్ల రాజు, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బోయిని సాంబయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, దూడపాక దుర్గయ్య, గుర్రం తిరుపతి గౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు పోశాల మహేష్‌గౌడ్, జానీ, మండ ప్రశాంత్, దూడపాక దుర్గయ్య, గుర్రం తిరుపతి గౌడ్, సుధాకర్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

భూపాలపల్లి టౌన్:

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం ప్రభుత్వ పాఠశాలలో ఉన్నారని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం భూపాల పల్లి మండలం లోని గొర్లవీడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు డి.అనిత అధ్యక్షతన ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు ఆర్థిక చేయూత అనే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల విద్యకు బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించి, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా మౌలిక వసతులు కల్పించిందని, ఇటీవలే పాఠశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం, పారిశుద్ధ్యం కోసం నెలవారీగా నిధులు కేటాయించిందని, భవిష్యత్తులో ఆవాస ప్రాంత విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించి ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను ప్రభుత్వ పాఠశాలలో అందించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తల్లిదండ్రులందరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని,ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. గొర్లవీడు ఉపాధ్యాయ బృందాన్ని మిగతా పాఠశాలలు, ఉపాధ్యాయ బృందం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. గత సంవత్సరం గొర్లవీడు పాఠశాలలో చదివి ట్రిబుల్ ఐటీ బాసర విద్యాసంస్థకు ఎంపికైన మారేపల్లి అక్షితను ఎమ్మెల్యే అభినందించారు . అనంతరం విద్యార్థులకు ఉచితంగా షూస్, బెల్టు టై ఐడి కార్డులు, డైరీలు ఎన్ఎంఎంఎస్ మెటీరియల్ అందజేశారు. హెచ్ఎం, ఉపాధ్యాయ బృందం పాఠశాలలో నెలకొన్న ప్రహరీ గోడ నిర్మాణం , వాటర్ ప్లాంట్ ఏర్పాటు, క్రీడా మైదానం చదును చేయడం, అసంపూర్తిగా ఉన్న మన ఊరు మనబడి పనులకు పూర్తి చేయడానికి, టాయిలెట్స్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరగా ఎమ్మెల్యే సత్వరమే స్పందించి నిధులు కేటాయిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల విభాగం అధికారి మందల రవీందర్ రెడ్డి, డిపిఓ నారాయణరావు , డిఎల్‌పీవో వీరభద్రం, ఎంపిఓ నాగరాజు గ్రామస్తులు రామినేని రవీందర్, సదయ్య ,ఉపాధ్యాయులు రేగూరి సుధాకర్ రెడ్డి, కె.దేవదాస్, ఎ.జయప్రకాష్, కె.శంకర్‌రావు, పి.శంకర్‌రావు, బి. వెంకటేశ్వర్లు,మకె వంశీరెడ్డి, ఎస్.కుమారస్వామి, ఎం.నవనీత్ కుమార్, మాలతి మేనక, రియాజ్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సముపార్జనలో చేనేత ఒక సాధనంగా నిలిచింది..





జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేనేత కార్మికులకు సత్కారం..

నవతెలంగా-భూపాలపల్లి

స్వాతంత్ర్య సముపార్జనలో చేనేత ఒక సాధనంగా నిలిచిందని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అన్నారు. భారత జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాల్‌లో ఏర్పాటు చేసిన జాతీయ చేనేత దినోత్సవంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చేనేత రంగంలో విశిష్ట కృషి చేసిన చేనేత కార్మికులను జిల్లా కలెక్టర్ శాలువాతో ఘనంగా సత్కరించారు. చేనేత దినోత్సవంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో చేనేత అహింసాయుత ఉద్యమానికి నాంది పలికిన చేనేత రంగానికి ఒక రోజు ఉండాలని ఆగస్ట్ 7ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారత స్వాతంత్ర్య ఉద్యమం జరుగుతున్న సమయంలో విదేశీ వస్త్రాలను బహిష్కరించాలన్న లక్ష్యంతో స్వదేశీ ఉద్యమం వచ్చినట్లు పేర్కొన్నారు. 1905వ సంవత్సరం ఆగస్టు 7న స్వదేశీ వస్తువుల బహిష్కరణపై జరిగిన సమావేశంలో విదేశీ వస్త్రాలు బహిష్కరించడంతో పాటు దేశీయ ఉత్పత్తుల పునరుద్ధరణకు పిలుపునిచ్చారని, అలా విదేశీ వస్తు బహిష్కరణల కీలకరోజైన ఆగస్టు 7వ తేదీన జాతీయ చేనేత దినోత్సవంగా ఘనంగా జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో మగ్గాల బట్టలు నేసే కార్మికులు చాలామంది ఉన్నారన్నారు. మహదేవ్‌పూర్ మండలంలో దసలి పట్టుతో తయారయ్యే బట్టలు విదేశాలకు ఎగుమతి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులు తన దృష్టికి తెచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుం టామన్నారు. తన క్షేత్రస్థాయి పర్యటనల్లో నేత కుటుంబాలను సందర్శిస్తానని కలెక్టర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఓ ఖాజా మొయినుద్దీన్, ప్రధాన కార్యదర్శి భీమనాధుని సత్యనారాయణ, టేకుమట్ల చేనేత సహకార సంఘం సొసైటీ చైర్మన్ మాచర్ల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్య నాణ్యమైన ఆహారం అందించాలి

విద్యార్థులకు మెరుగైన విద్య నాణ్యమైన ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశ మందిరంలో కేజీబీవీ, ఎస్సీ, బీసీ జిల్లా అధికారులు, గిరిజన, గురుకుల, మహాత్మా జ్యోతి భా పూలే, మోడల్ పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాల్స్, వసతి గృహ సంక్షేమ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ విద్యార్థుల సంఖ్య, గైర్హాజరు శాతం, మౌలిక సౌకర్యాలు కల్పన, సిబ్బంది వివరాలు, మెనూ ప్రకారం భోజనం అందచేయుట తదితర అంశాలపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని గురుకుల, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మెరుగైన విద్య అందించాలని ఆదేశించారు. ఎస్సి -11, బిసి- 7, కెజిబివిలు-11, మోడల్ పాఠశాలలు-5, అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాల-11, గిరిజన సంక్షేమ-23, మైనార్టీ- 9 నిర్వహించబడుతున్నాయని వాటిలో 8795 మంది విద్యార్థులు విద్య నభ్యసిస్తున్నట్లు తెలిపారు. అన్ని సంక్షేమ వసతి గృహాల్లో విద్యుత్ సరఫరా, తరగతి గదుల సంఖ్య, ఆర్ఓ ప్లాంట్, సోలార్ వాటర్ హీటర్లు ప్రహరీలు, మౌలిక వసతులు, భవనాలు, మంచి నీటి బోర్లు, మిషన్ భగీరథ నల్లా కనెక్షన్, మురుగునీటి నిల్వలు, డ్రైనేజీ సమస్యలు వంటి సమస్యల పరిష్కారానికి ప్రతి ప్రతిపాదనలు ఇవ్వాలని, అట్టి ప్రతిపాదనలు ఆధారంగా ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించి అంచనా నివేదికలు తయారు చేయనున్నట్లు ఆయన తెలిపారు. వసతి గృహాలకు సరఫరా చేయు నిత్యావసర సరుకుల్లో నాణ్యత ఉండాలని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం అందించాలని స్పష్టం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబల కుండా విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించేవిధంగా అవగాహన కల్పించాలన్నారు. వంట చేయు ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఆహారాలను తనిఖీ చేయాలని ఎవరైనా విద్యార్థులు, జ్వరాలు, ఇతర ఆరోగ్య సమస్యలతో బాధ పడుతుంటే సంబంధిత వైద్య శాఖ అధికారులకు సమాచారం అందించి వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్, బీసీ, మైనారిటీ శాఖ అధికారి శైలజ, ఎస్సీ అభివృద్ధి అధికారి సునీత, గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


చీపురు పట్టి రోడ్డు ఊడ్చిన ఎమ్మెల్యే జీఎస్ఆర్..



నవతెలంగాణ-గణపురం

స్వచ్ఛదనం పచ్చదనంలో భాగంగా బుధవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చీపురు పట్టి రోడ్డు ను ఉడ్చారు. బస్టాండ్ నుండి ర్యాలీగా వచ్చి ప్రధాన రహదారిపై చీపురుతో రోడ్డును ఊడ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా ఈనెల ఐదు నుండి తొమ్మిదో తేదీ వరకు కార్యక్రమాలు చేపట్టాలన్నారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతి ఇంటికి 6 మొక్కలు నాటాలన్నారు నాటిన మొక్కలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ నారాయణరావు, డిఆర్డిఓ పిడి నరేష్, పంచాయతీ కార్యదర్శి విజేందర్, మాజీ వైస్ ఎంపీపీ అశోక్, మాజీ సర్పంచ్ దేవేందర్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు ఆలూరి కుమారస్వామి, మాజీ కో-ఆప్షన్ చోటేమియా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చైర్మన్ దూడపాక శంకర్, నాయకులు కట్కూరి శ్రీనివాస్, కొత్త వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ కొడారి బాబు, సమ్మిరెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన మహాసభల కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే




గణపురం మండల కేంద్రంలో సేవాలాల్ సేన రాష్ట్ర మహాసభల ఆహ్వాన కరపత్రాలను భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు బుధవారం ఆవిష్కరించారు. ఈనెల 9న హైదరాబాద్ లోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ సరూ ర్‌నగర్ లో ఈమహాసభలు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అజ్మీర జంపన్న పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్, సేవాలాల్ సేన మహిళా అధ్యక్షురాలు ఆంగోతు శారదాబాయి , నంగావత్ నాను నాయక్, సేవాలాల్ సేన గణపురం మండల సేవాలాల్ సేన అధ్యక్షులు రాజు నాయక్, అధ్యక్షులు భూక్య సమ్మయ్యనాయక్, మండల ప్రధాన కార్యదర్శి వెంకట్ రామ్‌నాయక్, ఉపాధ్యక్షులు లావుడియా వినోద్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌ను అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకోవాలి..

వెంకటేష్ డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్

నవతెలంగాణ-చిట్యాల



విద్యార్థులు, యువత గంజాయికి, డ్రగ్స్ కి బానిసలై భవిష్యత్తును నాశనం చేసు కోవద్దని డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్య దర్శి అనగంటి వెంకటేష్ యు వతకి పిలుపునిచ్చారు. భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్ ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుకుందామని జిల్లా వ్యాప్తంగా జరిగే పాదయాత్రను చిట్యాల మండలకేంద్రంలో బుధవారం పాదయాత్ర చేపట్టారు. పాదయాత్ర ప్రారంభానికి ముఖ్యాతిథిగా హజరైన డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి అనగంటి వెంకటేష్ మాట్లాడుతూ అనేకమంది విద్యార్థులు యువత గంజాయికి డ్రగ్స్‌కు బానిసలుగా మారి బంగారం లాంటి భవిష్యత్తును నాశనం చేసుకొని ఉన్నత చదువులకు ఉద్యోగాలకు దూరమై కుటుంబాలకు భారమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈసమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేయాలన్నారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్ మాట్లాడుతూ చిట్యాలలో ప్రారంభమైన ఈ పాదయాత్ర 6 రోజులు 120 కిలోమీటర్లు 35 గ్రామాలనుండి ఆగష్టు13న కాటారంలో ముగుస్తుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి,డ్రగ్స్‌ను నిర్మూలనకై జరిగే ఈపాదయాత్రలో యువత విద్యార్థులు హజరై జయప్రదం చేయాలని కోరారు. పాదయాత్ర బృంద సభ్యులు జిల్లా కార్యదర్శి ఆత్మూరి శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు భుక్యా నవీన్, దేవెందర్, గడ్డం కవిత, పనికర రజిత, బంధు సుజాత, అప్సర్, జ్ఞానేశ్వరి, బుర్ర స్వాతి, సరిత, ఈపాదయాత్రకు సంఘీభావంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి గుర్రం రాజేందర్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి చింతల రజినికాంత్, డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటి సభ్యులు రత్న ప్రవీణ్, సీఐటీయూ నాయకులు వెలిశెట్టి రాజయ్య, బందు క్రాంతి, బొడ్డు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఐడి కార్డులు, బెల్టులు పంపిణీ..

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని ఎడ్లపల్లి ప్రాథమిక ప్రభుత్వ పాఠ శాల లోని విద్యార్థులకు భూపాలపల్లి జిల్లా మత్స్య శాఖ డైరె క్టర్ జంగిడి శ్రీనివాస్ ఐడి కా ర్డులు, బెల్టులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తయారు చేయాలన్న పాఠశాల ఉపాధ్యాయుల కోరిక మేరకు తనవంతు సాయాన్ని అందించినట్లుగా తెలిపారు. భవిష్యత్తులో పాఠ శాలకు అవసరమైన ప్రతివాటికి తన వంతుగా సాయం అందిస్తానన్నారు. పాఠ శాల ప్రధానో పాధ్యాయురాలు సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈకా ర్యక్రమంలో మండల నోడల్ ఆఫీసర్ లక్ష్మణ్ బాబు, వల్లెంకుంట కాంప్లెక్స్ హెచ్ఎం సుదర్శన్, వల్లెం కుంట ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రమేష్ నాయక్ , ఉపాధ్యాయులు గంగ రాజు, మహిపాల్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సునీత, ఎడ్లపల్లి మాజీ ఉప సర్పంచ్ రాజేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు...

ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి : డీఈఓ

నవతెలంగాణ-జనగామ

దివ్యాంగ విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని లక్ష్యం కోసం ముందుకు సాగాలని డీఈఓ రాము అన్నారు. బుధవారం సమగ్ర శిక్ష జనగామ జిల్లా ఆధ్వర్యంలో స్థానిక భవిత కేంద్రంలో అలింకో వారిచే దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల కోసం స్క్రీనింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ, జిల్లా సమగ్ర శిక్ష విద్య కోఆర్డినేటర్ బీ నరసింహారావు పాల్గొని మాట్లాడారు. స్రీనింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్యాంపులో 12 మండలాల నుండి 18 సంవత్సరాల లోపు దివ్యాంగులు 103 మంది పాల్గొన్నారని తెలిపారు. అర్హులైన వారికి ఉపకరణాలు అందజేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో అలిమ్కో డాక్టర్లు వరుణ్, అవినాష్, మోహన్, మండల నోడల్ ఆఫీసర్ రాజేందర్ గారు మరియు సహిత విద్యా ఉపాధ్యాయులు సట్ల విజేందర్, రాజు, నీరజ, ప్రవీణ్ నాగరాజు విజయ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిగా వసంత

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిగా బుధవారం వసంత పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వానా భాష షేక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఇప్పటివరకు పదవి బాధ్యతలు నిర్వహించిన మొగులప్ప నారాయణపేటకు బదిలీపై వెళ్లారు.కాగా జిల్లాకు వచ్చిన వసంత గతంలో ఇక్కడ పనిచేసే వికారాబాద్ వెళ్లి జనగామకు వచ్చారు.

విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని డైరెక్టర్ కమర్షియల్ సదర్లాల్, ఎస్ఈ వేణుమాధవ్ అన్నారు. బుధవారం చిల్పూర్ మండలం రాజవరం సెక్షన్ విద్యుత్తు కార్యాలయంలో వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం కన్స్యూమర్ రిసెప్షన్ డెస్క్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్తు వినియోదారులు అన్ని రకాల విద్యుత్తు సమస్యల పరిష్కారం కోసం సెక్షన్ కార్యాలయాల్లో సంప్రదించి ఫిర్యాదు మేరకు రశీదు పొందవచ్చని అన్నారు. తద్వారా విద్యుత్తు సమస్యలు నిర్ణీత కాలంలో పరిష్కరింప బడతాయని తెలిపారు. అనంతరం హరితహారంలో భాగంగా మల్కాపూర్ సబ్ స్టేషన్ లో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో డీఈ హుస్సేన్ నాయక్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు సన్మానం

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

స్థానిక లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ మిలీనియం ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక వీవర్స్ కాలనీలో చేనేత కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు గాదె నర్సింహాలు అధ్యక్షతన ఉచిత డయాబెటిక్ క్యాంపు లో 50 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. సీనియర్ చేనేత కళాకారులైన పిట్టల సత్తయ్య, అంకం అబ్బయ్య, వల్లల శ్రీహరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ రీజియన్ ఛైర్మెన్ శ్రీరాం శ్రీనివాస్ మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కళాకారుల జీవితాల్లో వెలుగులు నింపేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతరించి పోతున్న చేనేత కళను పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ రీజియన్ ఛైర్మెన్ ఏనుగు నర్శిరెడ్డి, క్లబ్ కోశాధికారి బండ భిక్షపతి, బొంతాపల్లి నాగరాజు, 12 వార్డ్ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగ యుగేందర్, బిట్ల విజయ్, వెంకటేష్, యాదగిరి, శ్రీను, బాలాజీ, లక్మినారాయణ, హరీష్,శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జమాలుద్దీన్ 23వ వర్ధంతి

నవతెలంగాణ-జఫర్‌గడ్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు జమాలుద్దీన్ 23వ వర్ధంతి మండలంలోని తమ్మడపల్లి(జి) గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . జమాలుద్దీన్ రెండవ కుమారుడు భాష జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉప్పునూతల మల్లయ్య, జిల్లా కమిటీ సభ్యురాలు ఎండి షబానా, గ్రామ కార్యదర్శి గుండెబోయిన రాజు ,గ్రామ కమిటీ సభ్యులు వడ్లకొండ సుధాకర్ ,ముక్కెర గంగరాజు ,చిలువేరు మల్లేష్, ఎండి శంషుద్దీన్, పార్టీ సభ్యులు ఎండి భాష, ఎండి అంక్షావలి, రాపర్తి సోమయ్య, చొప్పరి కొమురయ్య, బెజ్జం వెంకటయ్య, రాపర్తి రజిత, ఎండి యాకుబ్బీ, తదితరులు పాల్గొన్నారు.

మొగులప్పకు వీడ్కోలు.. వసంతకు స్వాగతం

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ కార్యాలయంలో బుధవారం జరిగిన ఓ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, అధికారులు ఒకరికి ఆత్మీయ వీడ్కోలు పలకగా మరొకరిని ఆత్మీయంగా స్వాగతించారు. ఇప్పటి వరకు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారిగా పనిచేసిన మొగులప్ప నారాయణఖేడ్ జిల్లాకు బదిలీ అయ్యారు. జిల్లాలో సుపరిచిత అధికారిణి అయిన వసంత జనగామ జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారిగా వనపర్తి జిల్లా నుండి బదిలీ పై వచ్చారు. కార్యాలయ సిబ్బంది ఒకే వేదిక మీద బదిలీపై వెళ్తున్న అధికారికి ఆత్మీయ వీడ్కోలు పలకగా, బదిలీపై వస్తున్న జిల్లాకు చెందిన అధికారికి ఆత్మీయంగా స్వాగతం పలికారు. జిల్లాలో సుదీర్ఘంగా ఎంపీడీవోగా, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవోగా, సీఈఓగా, డిఆర్డిఏ పీడీగా, ఇంచార్జ్ డిపిఓగా ఇంతకుముందు వసంత పనిచేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ ఏపీడీలు, సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ - తరిగొప్పుల

మండల పరిధిలోని అబ్దుల్‌నాగారం, అంగన్వాడీ 1,2 కేంద్రాల సమక్షంలో గ్రామపంచాయతీ ఆవరణలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రంగమ్మ పాల్గొని మాట్లాడారు గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల విశిష్టత గురించి తెలియజేశారు. శిశువు పుట్టిన వెంటనే ముర్రిపాలు పట్టించాలని అన్నారు. గర్భిణులు, బాలింతలు ఆహారం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ రేణుక, మంజుల, ఏఎన్ఎం ప్రేమ,ఆసియా బేగం, శోభ, స్వప్న, బాలమణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

సీఐని కలిసిన కాంగ్రెస్ యూత్ నాయకులు

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

నూతనంగా సీఐగా బాధ్యతలు స్వీకరించిన గాండ్ల వేణును బుధవారం కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీల రాకేష్, మండల యూత్ కాంగ్రెస్ అభ్యర్థి నాగబండి సంతోష్, చిమ్ముల రాజేష్ రెడ్డి, కలకోల రఘు, అరుట్ల మహేందర్ రెడ్డి, భాష, కార్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

వాని స్కూల్ విద్యార్థిని ప్రతిభ

నవతెలంగాణ-బచ్చన్నపేట

చేనేత రంగం, సుస్థిరత-ఆవిష్కరణలు అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలోమండల కేంద్రంలోని వాణి హై స్కూల్ పదవ తరగతి విద్యార్థిని నూకల రమ్య ప్రతిభ కనబరిచింది. బుధవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో జిల్లా కలక్టర్ రిజ్వాన్ భాషా విద్యార్థినికి మెమొంటో అందజేసి సత్కరించారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాస్కరుని సుమలత తెలిపారు. అనంతరం విద్యార్థినిని ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

బిషప్ తుమ్మబాల స్కూల్ విద్యార్థిని ప్రతిభ

నవతెలంగాణ-బచ్చన్నపేట

జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయి వక్తృత్వ పోటీల్లో చేనేత రంగంలో స్థిరత్వం-ఆవిష్కరణ అనే అంశంపై బిషప్ తుమ్మబాల పాఠశాల పదవ తరగతి విద్యార్థిని కే యశస్విని తృతీయ స్థానంలో విజేతగా గెలుపొందింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా సర్టిఫికెట్ మొమెంటో అందజేశారు. పాఠశాల హెచ్ఎం ఫాదర్ వై బాల పాఠశాల ఉపాధ్యాయులు కలిసి విద్యార్థినిని సత్కరించారు.

గోదాదేవి పుట్టినరోజు వేడుకలు

నవతెలంగాణ-జఫర్‌గడ్

మండల కేంద్రంలోని లక్ష్మీనరసింహ సన్నిధిలో గల సీతారామచంద్ర స్వామి ఆలయంలో బుధవారం గోదాదేవి పుట్టినరోజు వేడుకలు జరిపారు. పట్టణ ఆర్యవైశ్య మహిళలు వడిబియ్యం, పట్టు చీర సమర్పించారు. మహిళలందరూ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పంతులు వెంకన్న ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు. కమల, రజిత ,అంబిక, అనిత, సమత, అనుష, గీత ,సుమ. స్రవంతి, లావణ్య స్వాతి సరోజన శిరీష మాధవి విశాల భాగ్య మారుతి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

పల్లగుట్టవాసి జీడి రమేష్‌కు డాక్టరేట్



నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

చిల్పూర్ మండలం పల్లగుట్ట గ్రామానికి చెందిన కీర్తిశేషులు జీడి ఎల్లమ్మవెంకటయ్య చిన్న కుమారుడు, కాకతీయ యూనివర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్ జీడి రమేష్‌కు కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగంలో 'కెకె రంగనాథాచార్యుల రచనలు - ఒక అధ్యయనం' అనే అంశంపై ఆచార్య ఏటూరు జ్యోతి పర్యవేక్షణలో పరిశోధన చేసి విలువైన సిద్ధాంత గ్రంథాన్ని యూని వర్సిటీకి సమర్పించారు. ఇందుకు కేయూ పరీక్షల ని యంత్రణా ధికారి ప్రొఫెసర్ ఎస్ నర్సింహాచారి జీడీ రమేష్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నియోజక వర్గ కేంద్రంలో జీడి రమేష్ మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహిత్య విమర్శకులైన కెకెఆర్ తెలుగు సాహిత్యానికి చారిత్రక భూమికను, వాస్తవికతను అందించాడని తెలిపారు. అలాంటి గొప్ప సాహిత్య విమర్శకుడి రచనలపై మొట్టమొదటగా పరిశోధన చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. జీడి రమేష్ ను ఆచార్యులు, పరిశోధకులు, గ్రామస్థులు అభినందించారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో...

గంగరగోళం !



రసాభాసగా మారిన గ్రామసభ
అధికారులకు గ్రామస్తులకు మధ్య వాగ్వివాదం
లబ్ధిదారుల ఎంపిక గ్రామసభ వాయిదా
కొత్త దరఖాస్తులు తీసుకొని లబ్ధిదారులను ఎంపిక చేయాలని గ్రామస్తుల డిమాండ్
కలెక్టర్ ఆదేశిస్తే కొత్త దరఖాస్తులు తీసుకుంటామన్న అధికారులు
కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తాం
స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న

నవతెలంగాణ-పాలకుర్తి

అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించేందుకు ఏర్పాటు చేసిన లబ్ధిదారుల ఎంపికలో గందరగోళం నెలకొంది. మండలంలోని గూడూరులో డెబ్బై డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు పూర్తి కావడంతో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు స్టేషన్ ఘన్పూర్ ఆర్డీఓ డిఎస్ వెంకన్న ఆధ్వర్యంలో బుధవారం గ్రామసభ ఏర్పాటు చేశారు. అధికారులు 74 మంది పేర్లు చదవడంతో పేదలు, గ్రామస్తులు అధికారులపై తిరగబడ్డారు. అర్హులైన పేదలు అనేకమంది ఉన్నప్పటికీ అనర్హులను లబ్ధిదారులుగా గుర్తిస్తూ జాబితా చదవడంతో ఒక్కసారిగా గందరగోళం నెలకొంది. లబ్ధిదారుల ఎంపిక కోసం ఏర్పాటుచేసిన గ్రామసభ రసాభాసగా మారింది. మండలంలోని గూడూరులో అప్పటి ప్రభుత్వం నిర్మించిన 70 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు 2022, 2023లో అర్హులైన పేదల



ద్వారా అధికారులు దరఖాస్తులను ఆహ్వానించారు. 70 ఇండ్లకు 550 దరఖాస్తులు రావడంతో 232 దరఖాస్తులు వచ్చాయని అధికారులు తేల్చి చెప్పడంతో పేదలు, గ్రామస్తులు అధికారులపై గ్రామసభలోనే తిరగబడ్డారు. 232 దరఖాస్తుల్లో 82మందిని పేదలుగా గుర్తించారు. 82 మందిలో దారిద్ర రేఖకు దిగువ ఉన్న వారిని 74 మందిని గుర్తించడంతో 74మందిలో 70 ఇండ్లకు డ్రా పద్ధతి ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయాలని గ్రామ సభను ఏర్పాటు చేశామని స్టేషన్ ఘన్పూర్ ఆర్డీవో డిఎస్ వెంకన్న తెలిపారు. పేదలు, గ్రామస్తులు గ్రామసభను ప్రతిఘటిచడంతో పాటు కొత్త దరఖాస్తులకు అవకాశం ఇవ్వాలని పట్టుబట్టారు. పాత దరఖాస్తులకే గ్రామ సభ నిర్వహిస్తామని, కొత్త దరఖాస్తులకు అవకాశం లేదని, జిల్లా కలెక్టర్ అవకాశం ఇస్తే కొత్త దరఖాస్తులు తీసుకుంటామని అధికారులు తేల్చి చెప్పడంతో పేదలు, గ్రామస్తులు గ్రామసభను అడ్డుకున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో లబ్ధిదారులను ఎంపిక చేసి ఇండ్లు కేటాయించకపోవడంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఎంపికైన పేదలు మూడు దఫాలుగా ఇండ్లను ఆక్రమించుకున్నారు. రెవెన్యూ అధికారులతో పాటు పోలీసులు అర్హులైన పేదలకు ఇల్లు కేటాయించేందుకు చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. దీంతో ఆక్రమించుకున్న పేదలు ఇండ్లను ఖాళీ చేశారు. అధికారులు ఎంపిక చేసిన 74 మందికి జూలై 19న తహసీల్దార్ శ్రీనివాస్ నోటీసులు జారీ చేశారు. దీంతో లబ్ధిదారుల ఎంపిక కోసం ఏర్పాటు చేసిన గ్రామ సభ గందరగోళంతో రసాబాసాగా మారడం వల్ల లబ్ధిదారుల ఎంపిక గ్రామసభను అధికారులు వాయిదా వేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభ వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదిక రూపంలో అందజేస్తామని ఆర్డిఓ డిఎస్ వెంకన్న, తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎంపికలో ఎలాంటి గొడవలు జరగకుండా పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి కొడకండ్ల దేవరుప్పుల, తరిగొప్పుల ఎస్సైలు మోడం సాయి ప్రసన్న కుమార్, బండి శ్రావణ్ కుమార్, సజన్, శ్వేత లు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఇండ్లను ఆక్రమించుకున్న పేదలు

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక తప్పుల తడకగా ఉందని, అర్హులకు అవకాశం కల్పించకుండా అనర్హులకు అవకాశం కల్పించారని పేదలు, గ్రామస్తులు అధికారుల దష్టికి తీసుకువచ్చారు. గ్రామ సభలు జరిపి చేతులు దులుపుకుంటున్నారు తప్ప లబ్ధిదారులను ఎంపిక చేయడంలో అధికారులు విఫలమవుతున్నారని పేదలు, గ్రామస్తులు విమర్శించారు. గ్రామసభను అధికారులు వాయిదా వేయడంతో పేదలు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకున్నారు.

ఉన్నోళ్లకే అవకాశం కల్పిస్తున్నారు

అర్హులైన పేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఉన్నోళ్లకే అవకాశం కల్పిస్తున్నారు. గత ప్రభుత్వ వి ధానాలనే నేటి ప్రభుత్వం అమలు చేస్తుంది. రాజకీయాలక తీతంగా అర్హులైన పేదలను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించాలి. అర్హులైన పేదలకు అన్యాయం జరిగితే సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తాం.

-మాచర్ల సారయ్య, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి

గ్రామ సభల పేరుతో పేదలకు అన్యాయం

లబ్ధిదారుల జాబితాను తయారుచేసిన అధికారులు గ్రామసభల పేరుతో పేదలకు అన్యాయం చేస్తున్నారు. మూడుసార్లు గ్రామ సభలను ఏర్పాటు చేసి నిరాశకు గురి చేశారు. ఆ జాబితా తప్పుల తడకగా ఉంది. అర్హులకే ఇండ్లు కేటాయించాలి. నాణ్యత లోపంతో నిర్మించిన ఆ ఇండ్లు వర్షాలకు కూలే ప్రమాదం ఉంది. పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలి.

-చెరిపెల్లి కుమార్, బీఎస్పీ మండల అధ్యక్షులు

చేనేత ఉత్పత్తులను ఆదరించాలి : జిల్లా కలెక్టర్



నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

సమాజంలోని ప్రజలందరూ చేనేత ఉత్పత్తులను ఆదరించాలని, అప్పుడే చేనేత కార్మికులందరికీ ఉపాధి లభిస్తుందని, నిత్య నూతనమైన డిజైన్లతో మార్కెటింగ్ చేయాలని, చేనేత కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా చేనేత కార్మికులు స్థానిక ఆర్టీసీ చౌరస్తా నుండి కలెక్టరేట్ వరకు బుధవారం నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల ప్రదర్శనను పరిశీలించారు. కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో చేనేత, జౌళి శాఖ జిల్లా అధికారి చౌడేశ్వరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ చేనేత దినోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో 18వేల మంది చేనేత కార్మికులు ఉన్నారని, చేనేత కార్మికులు ప్రత్యామ్నాయ వృత్తుల్లోకి వెళ్లకుండా చూస్తామన్నారు. మహిళా శక్తి పథకంలో కూడా చేనేత వృత్తికి తగిన ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. పాఠశాలల్లో, కళాశాలలో యూనిఫార్ములుగా చేనేత ఉత్పత్తులనే వాడాలని కోరారు. చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజు, ప్రతినిధులు గుర్రం నాగరాజు, మంగళంపల్లి జనార్దన్ తదితరులు మాట్లాడుతూ చేనేత వృత్తికి అవసరమైన ముడి సరుకులపై సబ్సిడీ పెంచాలని, 79 ఏళ్ల వరకు పెన్షన్ మంజూరు చేయాలని, అధునాతన యంత్రాలను అందించాలని, రుణాలను మాఫీ చేయాలని, పెళ్లిళ్లకు వధు, వరులకు చేనేత వస్త్రాలనే పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో భారీ పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. సాయుధ తెలంగాణ పోరాటంలో పాల్గొన్న నల్ల నర్సింహులు జయంతి, వర్ధంతిని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని, ఆయన స్మారక భవన నిర్మాణం కోసం 500 గజాల స్థలాన్ని కేటాయించాలని కోరారు. చేనేత కార్మికుల సంఘం ప్రతినిధుల నుండి వచ్చిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేస్తారని కలెక్టర్ హామీ ఇచ్చారు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ పోకల జమున మాట్లాడుతూ జిల్లాలోని 18,000మంది చేనేత కార్మికులకు ఉపాధి కల్పించేందుకు అవసరమైన టెక్స్టైల్ పార్కు నిర్మాణం కోసం భూమిని కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జయంతి, జిల్లా వ్యవసాయశాఖ అధికారి వినోద్ కుమార్, బీసీ సంక్షేమశాఖ అధికారి రవీందర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహిం చిన వ్యాసరచన, ఉపన్యాస పోటీల్లో విజేతలైన విద్యార్థులను, పలువురు చేనేత కార్మికులను సన్మానించారు.

తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



నవతెలంగాణ-జనగామ

తల్లి పాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జనగామ జిల్లాలో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం మాత శిశు ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు , బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రు పాలు తాగించాలని అన్నారు. దీంతో చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెరుగు తుందన్నారు. 6 నెలలపాటు తల్లిపాలు మాత్రమే తాగించాలని, అనంతరం అదనపు ఆహారంతో పాటు రెండేండ్ల వరకు తల్లిపాలు పట్టిం చాలని అన్నారు. దీనిపై గ్రామాలలో ప్రత్యేక అవగాహన కల్పించాల న్నారు. అనంత రం ప్రసూతి వార్డులో బాలింతలకు అవగాహన కల్పించారు. అలాగే తల్లి పాల ప్రాముఖ్యతపై నాటక ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమం లో హాస్పి టల్ సూపరింటెండెంట్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, ఎంసీఏహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ గోపాలరావు, మెడికల్ కాలేజ్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీందర్, డీఎంహెచ్ఓ, ఎంసి హెచ్ స్టాఫ్ , సీడీపీఓ రమాదేవి, ఏసి డిపిఓ సత్యవతి, పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయకర్తలు రాజశేకర్ రెడ్డి , లక్ష్మి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

కేరళ వరద బాధితులకు విరాళాల సేకరణ

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

కేరళ రాష్ట్రం వయనాడ్ వరద బాధితుల సహాయార్థం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో బుధవారం విరాళాలు సేకరించారు. సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ దేశంలోని అన్ని కమిటీలకు కేరళ సహాయ నిధి సేకరించి పంపాలని పిలుపునిచ్చిందని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సభ్యులు రాపర్తి రాజు, మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడేపాక యాకయ్య, మండల కమిటీ సభ్యులు చిలుముల్ల భాస్కర్, దైద రాములమ్మ, మంద మహేందర్, పొలాసు పరమేష్, నాయకులు ఎన్నకూస యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

కేరళ వయనర్ బాధితుల కోసం..

సీపీఐ(ఎం), ప్రెస్ క్లబ్ విరాళాల సేకరణ

నవతెలంగాణ పాలకుర్తి రూరల్

కేరళలో ఇటీవల ప్రకృతి విలయతాండ విపత్తు వల్ల నష్టపోయిన కుటుంబాలను ఆదుకొనుటకు గాను పాలకుర్తి మండల కేంద్రంలో సీపీఐ(ఎం),ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. మంగళ, బుధవారాలు వారు సేకరించిన విరాళాలు రూ.14,200 వసూలు అయినట్లు తెలిపారు. సేకరించిన మొత్తం డబ్బులు జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఖాతాకు జమ చేసినట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మాచర్ల సారయ్య తెలిపారు. మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య ముస్కు ఇంద్రారెడ్డి, ఒగ్గుల రామచందర్, పాలకుర్తి ప్రెస్ క్లబ్ నుండి ప్రధాన కార్యదర్శి చెరుపల్లి అశోక్, కొత్తకొండ వాసు కమ్మగాని నాగన్న, గుమ్మడి రాజుల సాంబయ్య శ్రీనివాస్, ప్రశాంత్, వివిధ పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

నవతెలంగాణ - స్టేషన్‌ఘనపూర్

మండల కేంద్రంలోని అన్ని వార్డుల్లో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మురుగు కాలువలు శుభ్రపరిచారు. వర్షపు నీరు నిలిచి ఉన్న గుంతలల్లో నీటిని తొలగించారు. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే అందరూ ఆరోగ్యంగా ఉంటారని మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శి సత్యనారాయణ అన్నారు. ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆశా, అంగన్ వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కాంగ్రెస్ పశ్చిమ ఇన్‌చార్జి

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

రాష్ట బీసీ సంక్షేమ, ఆర్టీసీ రవాణా శాఖా మంత్రిని పొన్నం ప్రభాకర్ ను బుధవారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలిపాక సతీష్, సునిత దంపతులు కొత్తకొండ వీరభద్ర స్వామి దేవాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

కార్మికులతో దోబూచులాటలు : సీఐటీయూ

నవతెలంగాణ - స్టేషన్ ఘనపూర్

గ్రామ పంచాయితీ కార్మికుల బతుకులు దుర్భరంగా తయారయ్యాయని, చాలీచాలని వేతనాలతో కాలం వెళ్లదీస్తున్నారని, పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోకుండా ప్రభుత్వం దోబుచులాడుతోందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాపర్తి రాజు ధ్వజమెత్తారు. గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, ఎలక్ట్రీషియన్లు, వాటర్ మెన్ సమ్మె నోటీసును ఇంచార్జ్ ఎంపీడీఓ మధుసూధన్ కు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు పనికి తగిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో-51 సవరించి, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు. గ్రామ పంచాయితీ సిబ్బంది పెండింగ్ బిల్లులు చెల్లించాలని, వేతనాలకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని అన్నారు. ప్రభుత్వం స్పందించి పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బోసు రాజేంద్ర ప్రసాద్, రావుల జగన్నాథం, కుంభం రాజు, కాసాని పెద్దులు, స్వామి, ప్రమీల, లలిత, సరిత పాల్గొన్నారు.

విద్యార్థులకు అతిథి భోజనం

నవతెలంగాణ-పాలకుర్తి

విద్యార్థులకు పౌష్టికరమైన ఆహారాన్ని అందించేందుకు అతిథి భోజనం కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని చెన్నూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి రమేష్ అన్నారు. పదోన్నతిపై చెన్నూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు జ్యోతి శ్రీహరి విద్యార్థులకు అతిథి భోజనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఉపాధ్యాయులు, దాతలు అతిథి భోజనం కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అందరూ ప్రధానోపాధ్యాయుడు జ్యోతి శ్రీహరిని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హేమలత, షాహే సుల్తానా, మనోహర్ పాల్గొన్నారు.

బదిలీ ఆలయ ఉద్యోగులకు సన్మానం

నవతెలంగాణ-పాలకుర్తి

శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జూనియర్ అసిస్టెంట్లుగా పని చేసి బదిలీపై వెళ్తున్న బండారి శ్రీనివాస్, బోనగిరి అశోక్‌ను ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్నతో పాటు ఆలయ ఉద్యోగులు,ఆలయ అర్చకులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో మాట్లాడుతూ ఉద్యోగి బదిలీ సహజమన్నారు. ఆలయ అభివృద్ధికి వారు చేసిన సేవలను కొనియాడారు. ఆలయంలో పనిచేసిన జూనియర్ అసిస్టెంట్ బండారు శ్రీనివాస్ శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం కొడవటూరుకు, బోనగిరి అశోక్ శ్రీ కోదండ రామస్వామి ఆలయం నవాబుపేటకు బదిలీ అయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, దేవగిరి అనిల్, మత్తగజం నాగరాజు తోపాటు ఆలయ ఉద్యోగులు, అర్చకులు పాల్గొన్నారు.



సీఐ, ఎస్ఐలను సస్పెండ్ చేయాలని నిరసన

నవతెలంగాణ-జనగామ

తన క్లైంట్ కోసం పోలిస్‌స్టేషన్‌కు వెళ్లిన న్యాయవాదులు ఇద్దరి పై భౌతికంగా దాడి చేసిన జనగామ సీఐ, ఎస్ఐ, సిబ్బందిని వెంటనే సస్పెండ్ చేయాలని జనగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎనగందుల చంద్రరుషి డిమాండ్ చేశారు. సంఘటన జరిగి రెండు రోజులు అవుతున్న ఎలాంటి చర్యలు తీసుకోలేదని నిరసిస్తూ బుధవారం స్థానిక కోర్టు ప్రాంగణం నుండి నెహ్రూ పార్క్ ఆర్టీసీ చౌరస్తా వరకు న్యాయవాదులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జనగామ జిల్లా న్యాయవాదులతో పాటురాష్ట్రంలోని ఆయా జిల్లాల బార అసోసియేషన్ నాయకులు పాల్గొని చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జనగామ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ న్యాయవాదులు అమృతరావు కవితల పట్ల దురుసుగా ప్రవర్తించి పిడి గుద్దులతో దాడి చేసిన వారిపై కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలన్నారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు నక్క సిద్దులు, సిద్ధిరాములు, ఎన్. బి కిషన్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇన్నోవేటర్స్‌గా వెలుగొందాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

చదువుతో నిమిత్తం లేకుండా సరికొత్త ఆవిష్కరణలతో విభిన్న అంశాలను సులభతరమైన పద్దతుల్లో కనుగొనేఇన్నోవేటర్స్‌గా వెలుగొందాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఇన్నోవేటర్స్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల నుండి నెహ్రూ పార్క్ వరకు ఫ్ల కార్డ్‌లతో ప్రదర్శన చేపట్టారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, ఇన్నోవేటర్ గా రాణించాలంటే మెదడుకు పదును పెట్టే పలు అంశాలను సులభతరమైన పద్దతుల్లో రూపొందించి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిసిడిఓ గౌసియా బేగం, ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఈడిఎం. గౌతమ్, ఎస్ఐ తిరుపతి, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు...



తల్లిపాలే శిశువుకు అమృతం : డీఎంహెచ్ఓ

నవతెలంగాణ-మహబూబాబాద్

తల్లిపాలే శిశువులకు అమృతం అని డీఎంహెచ్ఓ డాక్టర్ కళావతి భాయి అన్నారు. బుధవారం మహబూబాబాద్ పురపాలక సంఘం 24వ వార్డు పరిధి ఆరోగ్య కేంద్రంలో తల్లిపాలు వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు ఆధ్వర్యంలో తల్లిపాల విశిష్టతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డీఎంహెచ్ఓ కళావతిభాయి, మున్సిపల్ వైస్ చైర్మన్ లిమార్నేని వెంకన్న, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ లీలా హాజరై మాట్లాడారు. పుట్టిన శిశువుకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి డాక్టర్లు ఏఎస్ఎంలు నర్సింగ్ కాలేజీ విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఎడ్ల వేణు, 9వ వార్డ్ కౌన్సిలర్ హరిసింగ్ మార్నేని కిరణ్, డాక్టర్ శివ ఎస్‌యూఓ రామకృష్ణ, ఏఎన్ఎం దీనగ అశ్విని, ఆశాలు, అంగన్‌వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతి బాధ్యత పెంచుతుంది : జిల్లా ఎస్పీ

నవతెలంగాణ-మహబూబాబాద్

పదోన్నతి పొందిన ఉద్యోగులకు బాధ్యత మరింత పెరుగుతుందని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్‌కేకన్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న జీ భాస్కర్ ఏఆర్ఎస్ఐగా పాదోన్నతి పొందిన సందర్భంగా బుధవారం ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మా ర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఎస్పీ అభినందించి ఆయనకు పలు సూచనలు చేశారు.

శాస్త్రీయ పరిజ్ఞానాన్ని వెలికి తీయాలి : డీఈఓ

నవతెలంగాణ-తొర్రూరు

విద్యార్థుల్లో దాగి ఉన్నటువంటి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని వెలికి తీయడానికి, సమాజంలో ఉన్న సమస్యలకు సులువైన నూతన సమాజంలో ఉన్న సమస్యలకు సులువైన నూతన పరిష్కారాలు కనుగొనడానికి ఇన్స్పైర్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జరిగిన ఇన్‌స్పైర్ మనాక్ అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సంవత్సరం ప్రైవేట్ పాఠశాలల వారు కూడా న్స్పైర్ మనాక్ లో నామినేషన్స్ అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సైన్స్ అధికారి బి అప్పారావు ఏసిజి ఈ ఎం శ్రీరాములు, ఎంఎన్ఓ ఎం బుచ్చయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జే లక్ష్మీనారాయణ, ప్రైవేట్ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూరగాయ పంటలను అధికారి పరిశీలన

నవతెలంగాణ- దంతాలపల్లి

నర్సింహులపేట, దంతాలపల్లి, నెల్లికుదురు, తదితర మండలాల్లో సాగులో ఉన్న కూరగాయలు, పూలు తదితర పంటలను బుధవారం జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న పరిశీలించారు. రైతులకు పలు సాంకేతిక సలహాలు ఇచ్చారు. అలాగే నర్సరీలను తనిఖీ చేసి నర్సరీ చట్టం ప్రకారం సకల చర్యలు తీసుకోవాలని అన్నారు. అధిక వర్షాలు కురుస్తున్నాయని, మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలని, పంట మార్పిడి చేసి ఆయిల్ పామ్‌సాగు చేయాలని రైతులకు సూచించారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి : ఎంపీఓ

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

పరిసరాల పరిశుభ్రతతోపాటు ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని తొర్రూర్ ఎంపీఓ పూర్ణచందర్ రెడ్డి అన్నారు. స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెల్లికట్టే గ్రామంలో రహదారులపై పిచ్చి మొక్కలు తొలగించి సైడ్ కాలువలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెల్లికట్టే గ్రామంలో అన్ని రహదారుల వెంట మొక్కలను తొలగించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ప్రభు గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు

నవతెలంగాణ-కొత్తగూడ

కొత్తగూడ మండలం పోగుళ్లపల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛ దనం -పచ్చదనం కార్యక్రమంపై అటవీశాఖ వారు విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా అటవీ శాఖ క్షేత్రాధికారి వజాహత్ హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమ తులు ప్రదానం చేశారు. విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ గారు, ఉపాధ్యాయులు పాషా, మాధవి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సెక్షన్ అధికారి రాజేష్, బీట్ అధికారులు రాధ, నరేష్, రాఖేష్, రజిని విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం

నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో బుధవారం పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ సైబర్ నేరాలు, బాల్య వివాహాలు, సామాజిక దురాచారాల పై విద్యార్థులకు అవగాహన కల్పించి, పాఠశాలలోని పిల్లలకు స్పోర్ట్స్ ఆర్టికల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతి, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైన్ కోట్స్ అందజేత : ఎంపీడీఓ, ఎంపీఓ

నవతెలంగాణ-నెల్లికుదురు

ఇటీవల కురుస్తున్న వర్షాలకు గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు తడిసి అనారోగ్య బారిన పడకుండా వారికి రైన్ కోట్స్ అందిస్తున్నట్లు ఎంపీడీవో బాలరాజు ఎంపీవో బానోతు పద్మ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని నెల్లికుదురు గ్రామపంచాయతీ సిబ్బందికి రైన్ కోట్స్ అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో చెత్తాచెదారం లేకుండా చూడాలని, పురవీధుల్లో బ్లీచింగ్ చల్లించాలని, నీటి నిల్వలు లేకుండా చూడాలని సూచించారు. ప్రతి రోజు సాయంత్రం ఫాగింగ్ చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజేష్, కారోబార్ రవి, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలంలోని ముత్యాలమ్మ తండ అంగన్‌వాడీ సెంటర్‌లో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించడం జరిగింది. సుపర్‌వైజర్ దుర్గ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు పట్టిస్తే బిడ్డా పెరిగే కొద్దీ ఆరోగ్యంగా ఉంటారని, బిడ్డకు ముర్రు పాలు పట్టించాలని సూచించారు. డబ్బా పాలతో అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వినోద, జ్యోతి, దేవేంద్ర, ఆషా సునిత, స్కూల్ టీచర్ విజిత, తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండలంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలను నిర్వహించినట్లు అంగన్‌వాడీ సెంటర్ టీచర్‌లు బి పద్మ, జి ఎల్లమ్మ, ఎం సారమ్మ తెలిపారు. బుధవారం రాజుల కొత్తపల్లి గ్రామంలో తల్లిపాల వారోత్సవంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతపై వివరించారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, హెల్త్ ఆఫీసర్ సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి యాకోబ్‌రెడ్డి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గర్భిణులు పాల్గొన్నారు.

'అంకితభావంతో పనిచేసి పేరు తెచ్చుకోవాలి'

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

ఉద్యోగులు ఎక్కడ పనిచేసినా అంకితభావంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని గుడిబండ తండా మాజీ సర్పంచ్ లకావత్ శోభన యాకూబ్ అన్నారు. బదిలీపై వెళ్లిన గుడిబండ తండా పంచాయతీ కార్యదర్శి పి. ఉపేందర్, నూతనంగా నియమితులైన కార్యదర్శి బి రాజమణిలను బుధవారం మండలంలోని గుడిబండ తండాలో మాజీ సర్పంచ్ శోభన యాకూబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. నూతన కార్యదర్శికి స్వాగతం పలికి, బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి వీడ్కోలు పలికారు. ఉద్యోగులకు బదిలీలు సహజమేనని, ఎక్కడ పని చేసినా ప్రజల గుండెల్లో నిలిచేలా విధి నిర్వహణ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సీఏ రమాదేవి , కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సిహెచ్ జితేందర్ రెడ్డి , ఉపాధ్యాయులు స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ బతుకమ్మ నిమజ్జనం

నవతెలంగాణ-గూడూరు



గిరిజన లంబాడి అతిపెద్ద సంప్రదాయమైన తీజ్ బతుకమ్మ నిమజ్జనం కార్యక్రమం సాంప్రదాయాల మధ్య బుధవారం నిర్వహించారు. తీజ్ బతుకమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద నిర్వహించి బుధ వారం చివరి రోజు బతుకమ్మ నిమజ్జనానికి వివిధ గ్రా మాల నుండి గిరిజన లంబాడ సాంప్రదాయాలతో ర్యా లీగా వెళ్లి మండల కేంద్రంలోని పాకాల వాగు సమీ పంలో నిమజ్జనం చేశారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్, గూడూరు మాజీ సర్పంచ్ రమేష్‌నాయక్, కాంగ్రెస్ జిల్లా నాయకులు వాంకు డోత్ కొమ్మాలు, తీజ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఆముగోతు ధర్మానాయక్, ప్రధాన కార్యదర్శి బాలునాయక్ ,కన్నె గురు వాలియా నాయక్, వాంకుడోత్ భరత్ నాయక్ , కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

రెండు రోజులుగా ముసురు..



నవతెలంగాణ-మహబూబాబాద్/గార్ల

రెండు రోజులుగా మానుకోట జిల్లాను ముసురు వెంటాడుతోంది. దీంతో ప్రజల జనజీవనం స్తంభించిపోయింది కార్మికులు, కూలీలు పనులకు వెళ్లకుండా ఇంటికే పరిమితమయ్యారు. రోడ్లపై ప్రజలు రాకపోకలు తగ్గిపోయాయి అన్ని రకాల వ్యాపారాలు మందగించి పోయాయి. మహబూబాబాద్ పట్టణంతోపాటు బస్టాండ్, రైల్వే స్టేషన్‌లు, తదితర ప్రాంతాల్లో రోడ్లన్ని బురదమయమయ్యాయి. కొత్తగూడలో 30.2మి.మీటర్లు వర్షపాతం, గంగారంలో 18.4మి.మీ బయ్యారంలో 38.8మి.మీ, గార్లలో 24.8మి.మీ, డోర్నకల్ లో 16.2మి.మీ, కొరవిలో 22.4మి.మీ, మహబూబాబాద్ లో 20.6మి.మీ, పెద్దగూడూరులో 14.0మి.మీ, కేసముద్రంలో 8.6మి.మీ, నెల్లికుదురులో 29.6మి.మీ నరసింహుల పేటలో 24.0 మి.మీ, చిన్న గూడూరులో 24.0 మి.మీ, మరిపెడలో 21.6మి.మీ, దంతాలపల్లిలో 12.4



మి.మీ, తొర్రూర్‌లో 13.4మి.మీ, పెద్ద వంగరలో 14.6 మి.మీ వర్షపాతం నమోదైంది. జిల్లా సగటు వర్షపాతం 21.7మి.మీ, కాగా జిల్లావ్యాప్తంగా 347.6మి.మీ వర్షపాతం నమోదైంది. బయ్యారంలో అత్యధికంగా 38.08 మి.మీ వర్షపాతం, కేసముద్రంలో అత్యల్పంగా 8.6మి.మీ వర్షపాతం నమోదైంది. కాగా జిల్లాలోని ఆకేరు, పాలేరు మున్నేరు వాగుల్లో జల ప్రవాహం పెరిగింది. ఏజెన్సీ మండలాలు గూడూరు కొత్తగూడ, గంగారం, బయ్యారం గార్ల ప్రాంతాలలో వర్షాలు అధికంగా ఉన్నాయి. ఇప్పటి వరకు జిల్లాలో 20 శాతం చెరువులు మాత్రమే నిండాయి. ఇప్పటికే రైతులు వరి నార్లు పోసుకుని నాట్లకు సిద్ధంగా ఉన్నారు.

పొంగిపొర్లుతున్న వాగులు

గత మూడు రోజుల నుండి గార్ల మండలంలో ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు, వాగులు పొంగిపొర్లుతున్నాయి. బుధవారం కురిసిన వర్షాలకు స్థానిక రాంపురం సమీపంలో ఉన్న పాకాల చెక్ డ్యాంకు భారీగా వరదనీరు చేరుకోవడంతో చెక్ డ్యాం పై నుండి వరదనీరు పొంగి ప్రవహిస్తుంది. దీంతో ఈ ప్రాంతంలోని సుమారు 10 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గోపాలపురం వెళ్ళే మార్గంలో గంగమ్మ గుడి వద్ద తొక్కుడు వాగు పై నుండి వరదనీరు ప్రవహిస్తోంది. దీంతో కొద్ది సేపు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. సీతంపేట సమీపంలోని పెద్ద వరదనీరుతో మత్తడి పోస్తోంది. భారీ వర్షాలకు కొండలమ్మ చెరువు, పుల్లూరు చెరువు, అప్ప సముద్రం చెరువు, గండి చెరువు లలో కి వరదనీరు చేరుకుంటుంది. వరదనీరు భారీగా వస్తుండటంతో చెక్ డ్యాం, పలు చెరువులు, వాగులు తదితర వరదనీటి ప్రవాహాల ను చూసేందుకు ప్రజలు వెళ్లవద్దని, సెల్ఫీలు దిగవద్దని తహసీల్దార్ రవీందర్, ఎస్సై జీనత్ కుమార్ సూచించారు.

సమస్యలు తలెత్తొద్దు : ఎమ్మెల్యే మురళినాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

సంక్షేమ హాస్టల్స్ విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళినాయక్ అన్నారు. మహబూబాబాద్, మున్సిపాలిటీ పరిధి ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో డార్మెంటరీ ఓపెనింగ్ బాలబాలికల వసతి భవన నిర్మాణంను ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు. పలు తరగతి గదులను హాస్టల్ వసతులను పర్యవేక్షించి విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు విద్యార్థుల పట్ల అజాగ్రత్త వహిస్తే ఉపేక్షించేదే లేదని ఉపాధ్యాయులను హెచ్చరించారు. పదోతరగతి విద్యార్థులు 10/10 జీపీఏ తెచ్చుకుంటే తన సొంత నిధుల నుండి బహుమతులు అందజేస్తానని అన్నా7రు. మహబూబాబాద్ పట్టణ అధ్యక్షులు చుక్కల ఉదయ్ చందర్, పలు వార్డుల కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది

గూడూరు : ప్రజల సమస్యల పరిష్కారం పట్ల అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించేది లేదని, ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ హెచ్చరించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు, ఉద్యోగుల పనితీరుపై సమీక్షించారు. ఈ వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు ఉంటే సత్వరమే పరిష్కరించాలని, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. డ్రాప్ అవుట్ పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని అన్నారు. అనంతరం అభివృద్ధి పథకాలు, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. సమీక్ష సమావేశానికి హాజరుకాని అధికారులకు మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. తాసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వీరస్వామి, స్వచ్ఛ దనం పచ్చదనం మండల స్పెషల్ ఆఫీసర్ సేదమాలోత్, నర్సంపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రసన్న లక్ష్మి పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎమ్మెల్యే

మండల కేంద్రంలని బస్టాండ్ ఆవరణలో నిర్వహించిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ మొక్కలు నాటారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరూ వారి బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఐటిడిఏ పీఏ చిత్రమిత్ర, తాసిల్దార్ శ్వేత, ఎంపీడీవో వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాధవ్ పెద్ది రమేష్ చందర్ రెడ్డి, మాధవ్ పెద్ది ప్రదీప్ రెడ్డి, వాంకుడు కొమ్మాలు, మండల పార్టీ అధ్యక్షులు చిట్టి వెంకన్న, నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్ రెడ్డి, మధు, శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో 'పొలంబాట'

పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్

నవతెలంగాణ-గూడూరు



విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పొలం బాట కార్యక్రమం బుధవారం గూడూరు మండలంలోని వడ్డెర గూడెం ప్రాంతంలో నిర్వహించారు. విద్యుత్ శాఖ సీఎండీ టీజీ ఎన్పీడీసీఎల్ కర్నాటి వరుణ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీరు విజయ్ రైతులకు అవగాహన పెంపొందించారు మోటార్లు, వైర్లు, విద్యుత్ గృహోపకరణాలు ఐఎస్ఐ స్టాండర్డ్స్ ప్రకారం కొనుగోలు చేయాలని సూచించారు. తడి చేతులతో విద్యుత్ పరికరాలని ముట్టుకోకూడదాని తప్పనిసరిగా ఇంటిదగ్గర, బావి దగ్గర ఎర్తింగ్ చేసుకోవాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో లోపాలు తలెత్తినప్పుడు మరమ్మతులు సొంతంగా చేసుకోకుండా విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని అవగాహన కల్పించారు. రైతులు తప్పనిసరిగా మోటార్లకు కెపాసిటర్లు వినియోగించాలని సూచించారు. విద్యుత్‌శాఖ గూడూరు అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ కవిత, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



ఏకలవ్య పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే


నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని నామాలపాడు గ్రామ పంచాయతీ పరిధి ఏకలవ్య పాఠశాలను బుధవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను వారికున్నటువంటి వసతుల విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో పిల్లలకు పెట్టే భోజనంను పరిశీలించడం జరిగింది. పిల్లలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన కల్పించాలని అన్నారు. మెనూ సక్రమంగా పాటించాలని, ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ కంటికి రెప్పలా పిల్లలను కాపాడుకోవాలని సూచించారు. పాఠశాలకు నీటి వసతులను కూడా పరిశీలించారు. నీరు సక్రమంగా లభ్యమవ్వట్లేదని తెలుసుకుని మిషన్ భగీరథ నీటిని పాఠశాలకు సరఫరా చేసేలా పనులు ప్రారంభించాలని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీజను, మిషన్ భగీరథ ఏఈలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సనప సోమేశ్, డోర్నకల్ నియోజకవర్గ ఎన్నికల కన్వీనర్ సీతారాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బత్తిని రామ్మూర్తిగౌడ్, మాజీ ఎంపిటిసి గంగావత్ గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ కిరణ్, మాజీ ఉపసర్పంచ్ మండ నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సారా తయారి, విక్రయం చేస్తే కఠిన చర్యలు

- 62లీటర్ల సారాయి, 140కిలోల నల్లబెల్లం, 20కిలోల పటిక స్వాధీనం
- అసిస్టెంట్ కమిషనర్ నాగేందర్‌రావు

నవతెలంగాణ -మరిపెడ



ప్రజల ప్రాణాలను హరిస్తున్న గుడుంబా మహమ్మరిని ఉపేక్షించేది లేదని, సారా తయారు చేసినా, విక్రయించిన చట్టపరమైన చర్యలు తప్పవని అసి స్టెంట్ కమిషనర్ నాగేందర రావు హెచ్చరించారు. బుధవారం తెల్లవారు జా మున మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని సోంలా తండా, బాల్య తండా, దుబ్బతండాల్లోని గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్, పోలీ సులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 62 లీటర్ల సారా యి, 140కిలోల బెల్లం, 20కిలోల పటిక స్వాధీనం చేసుకుని, 1100లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. ఈ తయారీకి సంబంధించిన 10మందిపై కేసు నమోదు చేసి , మరిపెడ తహసీల్దార్ కార్యాలయంలో బైండోవర్ చేశారు. అదేవిధంగా ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ మాట్లాడుతూ... నిషేధిత నల్లబెల్లం, సారాయి వ్యా పారాలు చేస్తే ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటామన్నారు. మానుకోట జిల్లా ను గుడుంబా రహిత జిల్లాగా మార్చేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. సారాయి మహమ్మారితో చాలా కుటుంబాలు వీధిన పడ్డాయని, ప్రజలు దీనికి దూరంగా ఉండాలని సూచించారు. నిషేధిత నల్లబెల్లం రవాణా చేసినా, విక్ర యాలు జరిపినా చర్యలు తీసుకుంటామన్నారు. నిషేధిత కార్యకలాపాలపై నిఘా ఉంచామన్నారు. అనంతరం ఆయా తండాల్లో సారా వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. మానుకోట జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కిరణ్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ ప్రవీణ్, ఎక్సైజ్ సిఐ శ్రీనివాసరెడ్డి, ఎసైలు నీరజ, నాగయ్య, మరిపెడ ఎసై గంద్ర సంతోష్, పోలీస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలను భాగస్వామ్యం చేయాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి

నవతెలంగాణ-మరిపెడ



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాలు ప్రశాంతంగా ఉన్నాయని, గ్రామాల అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యం కావాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి అన్నారు. బుధవారం మరిపెడ మండలంలోని ఆనేపురం,స్టేజితండా, గ్రామపంచాయతీల పరిధిలో స్వచ్ఛందనం -పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు. ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నారని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసి రైతు రుణం తీర్చుకున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. రానున్న కాలంలో మిగిలిన హామీలు సైతం నెరవేరుస్తారని అన్నారు. అనంతరం మండల స్పెషల్ ఆఫీసర్ కె కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ రోగాల బారిన పడకుండా పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు. గ్రామపంచాయతీ సిబ్బంది శానిటేషన్, దోమల నివారణ చర్యలు చేపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి విజయ, మండల పంచాయతీరాజ్ విస్తరణ అధికారి ధారావత్ సోమ్లా నాయక్, పంచాయతీరాజ్ ఏఈ బి శ్రీనివాస్ నాయక్, ఎంపీఓ మంగమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, పంచాయతీ కార్యదర్శి రామోజీ, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కుమ్మరి కుంట్ల జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

అంకితభావం గల నాయకుడు తిరుపతిరెడ్డి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్

నవతెలంగాణ-తొర్రూరు



సేవా భావం, అంకితభావం గల రాజకీయ నాయకుడు అనుమాండ్ల తిరుపతి రెడ్డి అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు, హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ కోఆర్డినేటర్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి,సరిత దంపతుల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ.. రాజకీయాల్లోకి వచ్చిన అనతి కాలంలోనే గుర్తింపు తెచ్చుకున్న నాయకుడిగా ఆయన ఎదిగాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు మెరుగు మల్లేశం గౌడ్,కాంగ్రెస్ సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను నాటి సంరక్షించాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-దంతాలపల్లి

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ నియోజ కవర్గ ఎమ్మెల్యే, జాటోతు రామచంద్రనాయక్ అన్నా రు. మండలంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో బుధవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మొక్కలను నాటి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ, పరిసరాల పరిశుభ్రత మొక్కలను నాటి సంరక్షించుకోవడం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఆగస్టు 5 నుంచి 9 తేదీ వరకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని అధికారులు, సిబ్బంది కలిసి పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వీరన్న, ఎంపీడీవో వివేక్రమ్, మండల వైద్యాధికారి చైతన్య, ఎంపీఓ అప్సర్ పాష, పంచాయతీ కార్యదర్శి వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుగులోతు బట్టు నాయక్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, కంప్యూటర్ ఆపరేటర్ వినోద్, సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకన్న, సరిత, సుభద్ర, కళావతి, ఏర్కొండ యాకన్న, తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీలకు ప్రభుత్వం చేయూతనివ్వాలి

నవతెలంగాణ-తొర్రూరు

చేనేత కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూ చేయూతనివ్వాలని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు కోటా వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా పద్మశాలీల ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీకి పూలమాలవేసి, అల్పాహార వితరణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మానవులు ధరించే వస్త్రాలు పద్మశాలీలు తయారు చేయడం వారి గొప్పతనం అని అన్నారు. వారు ఇప్పటికీ బతుకుతెరువు కోసం సూరత్, భీమండి వెళ్లడం జరుగుతుందన్నారు. పద్మశాలీలకు చేయితగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా నాయకులు కందగట్ల సోమశేఖర్, కూరపాటి సోమయ్య , మండల ప్రధాన కార్యదర్శి కస్తూరి పులేందర్, ఉపాధ్యక్షుడు పరమేష్, జిల్లా నాయకులు, యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు జగన్, అధ్యక్షుడు కొండ్లె ఉమేష్, ప్రధాన కార్యదర్శి హరిప్రసాద్, కోశాధికారి వెంకట్, సహాయ కార్యదర్శి విక్రం, సంఘం పట్టణప్రధాన కార్యదర్శి మోహన్, తదితరులు పాల్గొన్నారు.

గూడూరు ఎస్ఐగా బి గిరిధర్‌రెడ్డి

నవతెలంగాణ-గూడూరు



గూడూరు ఎస్సైగా బి గిరిధర్‌రెడ్డి బుధవారం బాధ్యతలను స్వీకరించారు 2012 బ్యాచ్‌కు చెందిన గిరిధర్ రెడ్డి ఖమ్మం జిల్లా తిరుమలయ్యపాలెం ఎస్సైగా విధులు నిర్వహించి గూడూరుకు బదిలీ అయ్యారు. గూడూరులో ఎస్సైగా విధులు నిర్వహించిన నగేష్ మహబూబాబాద్‌కు బదిలీ అయ్యారు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గిరిధర్‌రెడ్డి మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు.

ఇనుగుర్తి మండలంలో నూతన జీపీగా రాముతండా ...

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండల పరిధిలోని లాలుతండా గ్రామపంచాయతీ లోని రాము తండాను నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తూ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో తండావాసుల కల నెరవేరిందని సంబరాలు చేసుకున్నారు. వీరారెడ్డిపల్లి, మాసుకుంట తండా, రూప్లా తండా, భాషా తండా, ఏడు గుడిసెల తండా లతో కలిపి నూతన జీపీగా ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదల చేయడంతో రాము తండావాసులు పదేండ్ల కల నెరవేరిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మాజీ సర్పంచ్ రామన్న నాయక్ హర్షం వ్యక్తం చేశారు. మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ సీఎం కేసీఆర్ కృషి వల్లే రాము తండా గ్రామ పంచాయతీగా ఏర్పడిందని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
వరంగల్-ములుగు
గురువారం ఆగస్టు 08, 2024 www.navatelangana.com

లక్నవరం చెరువు వద్ద మత్తడి పరవళ్లు

జంపన్న వాగు పరిసర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని జంపన్న వాగు పరిసర ప్రాంతాల గ్రామాల ప్రజల ప్రభుత్వం గా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు ఇంకా రెండు రోజులు కురుస్తాయని ఇప్పటికే లక్నవరం మత్తడి ప్రారంభమైందని జంపన్న వాగు పొంగిపొర్లే అవకాశం ఉందన్నారు. గోనెపెల్లి, వెంగళాపురం, ఎల్బాక, పడిగాపూర్, నార్లాపూర్, మేడారం, రెడ్డిగూడెం, ఊరట్టం గ్రామాల వారు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వరదల విషయంలో ఏ అవసరం ఉన్నా పోలీసులు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. 100కు కాల్ చేయాలని సూచించారు.



గోవిందరావుపేట : మండలంలోని లక్నవరం చెరువు మత్తడి పోస్తోంది. ఈ విషయాన్ని నీటిపారుదల శాఖ ఏఈ ఉపేందర్‌రెడ్డి అధికారికంగా ధ్రువీకరించారు. మత్తడి ఉధతంగా ఉన్నందున పర్యాటకులు గానీ, రైతులు కానీ తూగుల వైపు వెళ్లేందుకు ప్రయత్నించొద్దని హెచ్చరించారు. మత్తడి ప్రభావం వల్ల దయ్యాలవాగు సమీప ప్రాంతాలు ముంపుకు గురై అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరించారు.

పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సాదు రాకేష్

నవతెలంగాణ-ములుగు

పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో విద్యార్థులకు అందజేయలేదని, వెంటనే అందిం చాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపా ధ్యక్షులు సాదు రాకేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుర్కపేట ఆశ్రమ పాఠశాలలో సర్వే చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు లేక విద్యకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలకు పహరీ గోడ లేదని, దీంతో పాఠశాలలో విష పురుషులు సంచరిస్తే విద్యార్థులు ప్రమాదంబారిన పడే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులకు పూర్తి స్థాయిలో స్కూల్ యూనిఫాం ఇవ్వకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తావని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ముసరఫ్, సాయి చరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి గ్రామంలో సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలి

ఎస్సై వెంకటేశ్వర్ రావు

నవతెలంగాణ-ములుగు

మల్లంపల్లి గ్రామములో సీసీ కెమెరాల ఏర్పాటుపై ములుగు ఎస్సై సీహెచ్ వెంకటేశ్వర్ రావు బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామాలలో దొంగతనాలు జరగకుండా, జరిగిన వెంటనే దొంగని పట్టుకొనుటలో గాని, రోడ్ యాక్సిడెంట్ కేసులలో యాక్సి డెంట్ చేసి వెళ్లిపోయిన కేసులలో అట్టి వాహనాన్ని గుర్తించ డంలో సీసీ కెమెరా లు ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామ ప్రజలు వ్యాపారులు అందరూ కూడా భాగస్వాములై సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని ఎస్ఐ కోరారు.



నరేంద్రరావుపేటలో వైద్య శిబిరం

నవతెలంగాణ, మంగపేట

వ్యాధులు ప్రభలే వర్షాకాలం సీజన్లో ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు యమున తెలిపారు. బుధవారం చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నరేంద్ర రావుపేట గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయ డంతో పాటు ఆ ఆసుపత్రి పరిధిలోని చుంచుపల్లి మొట్లగూడెం గ్రామాలలో ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే, డ్రైడే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు యమునా మాట్లాడుతూ నరేంద్రరావుపేట గ్రామంలో మొత్తం 35మందికి జ్వర పరీక్షలు జరపగా ఐదుగురు జ్వరపీడుతులను గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ వి పద్మ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీజ

నవతెలంగాణ-ములుగు

అమ్మ ఆదర్శ పాఠశాల పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి శ్రీజ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగపేట, కన్నాయి గూడెం మండలాల అమ్మ ఆదర్శ పాఠశాల పనుల ప్రగతిపై అదనపు కలెక్టర్ పి.శ్రీజ అధ్యక్షతన, విద్యా శాఖ అధికారి పాణిని సమక్షంలో పాఠశాల వారీగా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతు ప్రతి పాఠశాలకు కేటాయించిన నిధులు, మంజూరు చేయబడిన పనుల ప్రగతిపై సమగ్ర సమీక్ష నిర్వహించి పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఏఈ, వివోలను ఆదేశించారు.కార్యక్రమంలో సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు, మంగపేట, కన్నాయిగూడెం మండలాల ఏఈ, మండల విద్యాశాఖ అధికారి రాజేష్, వివోలు పాల్గొన్నారు.



విషజ్వరాలను అరికట్టాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-వాజేడు

మండలంలోని మొరుమూరు గ్రామ పంచాయతీ ఘనపురం కాలనీ, ప్రగళ్లపల్లి గ్రామాల్లో ఇంటికి ఇద్దరు చొప్పున జ్వరాలు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులతో బాధపడుతుండగా బుధ వారం సీపీఐ(ఎం) బృందం ఆయా గ్రామాల్లో పర్యటించి జ్వర పీడి తులను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఘనపురం కాలనీ, ప్రగళ్లపల్లి గ్రామంలో నాలుగు రోజుల నుండి గ్రామంలో ప్రతి ఇంట ఇద్దరు, ముగ్గురికి జ్వరాలతో కాళ్లు చేతులు వాపులు,కీళ్ల నొప్పులు, కిళ్ల వాపులతో బాధ పడుతున్నారని, వ్యాధి తీవ్రత పూర్తిగా గ్రామాలను విస్తరించక ప్రత్యేక వైద్య నిపుణుల బందం ద్వారా హెల్త్ క్యాంపు నిర్వహించాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు దామోదర్, బత్తుల సంతోష్, కుర్సం ప్రవీణ్, పూనెం కష్ణబాబు, శాంత కుమారి పాల్గొన్నారు.



గ్రామాల్లో జోరుగా స్వచ్ఛదనం-పచ్చదనం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ,బూరుగు మల్ల,రోళ్లకల్ గ్రామాల్లో బుధవారం ఎంపీడీఓ శంకర్ జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. వడ్లకొండలో పలు కాలనీల్లో రోడ్లు పైన నిలిచిన నీటిని సిబ్బందితో తొలగిస్తున్న పను లను పరిశీలించారు. అనంతరం రోళ్లకల్ గ్రామంలో వన మహో త్సవంలో భాగంగా మొక్క లను నాటారు. బూరుగుమల్ల గ్రామంలో స్కూల్‌లో, రోడ్డు మీద ఉన్న గుంతలను మొరం పోసి పూడిపించారు. మంగ్య తండాలో వన మహోత్సవంలో మొక్కలు నాటారు.కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్‌తో పాటుగా ఈసి రాజు, ఏపీఎం కష్ణమూర్తి, సిసి రమాదేవి, జీపీ ప్రత్యేక అధికారి రత్నశేఖర్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు సునీల్, సుమన్, కిరణ్, రంజిత్, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ ఎం, ఆశా వర్కర్లు, గ్రామ సమాఖ్య లీడర్లు, వీవోఏలు, మహిళా సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

తాడ్వాయి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారం, తాడ్వాయి గ్రామాలలో ప్రతీ కాలనీలలో స్థానికులు సమిష్టిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని మేడారం, తాడ్వాయి గ్రామస్తులతో సీసీ కెమెరాల ఏర్పాటుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మేడారం, తాడ్వాయి గ్రామాలలో ప్రతి వీధిలో, కాలనీలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల నేరాలను అరికట్టవచ్చు అన్నారు. ఏదైనా సంఘటనలు జరిగితే నేరస్తులను తేలికగా గుర్తుపట్టవచ్చు అన్నారు. అభివద్ధి కమిటీల ఆధ్వర్యంలో ప్రతి ఇంటి యజమాని భాగస్వామ్యంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి పోలీసులు, తాడ్వాయి మేడారం గ్రామాల వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, యూత్ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



చేనేత కార్మికులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

జాతీయ చేనేత దినోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-వరంగల్

జాతీయ చేనేత దినోత్సవం స్ఫూర్తితో చేనేత కార్మి కులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని పుర స్కరించుకుని నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ చేనేత కార్మికులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ స్థానిక కాళోజీ సెంటర్ నుండి జిల్లా పరిషత్తు కార్యాలయం వరకు కొనసాగింది. అనంతరం జిల్లా పరిషత్తు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చేనేత ఉత్పత్తుల స్టాల్ ను సందర్శించి వ స్త్రాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పరిశీలించారు. అనంతరం జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో చేనేత కార్మికులతో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవాన్ని ఉత్సాహంగా, అంకితభావంతో జరుపుకోవడమే కాకుండా చేనేత వస్త్రాలు కొనుగోలు ద్వారా కార్మికులకు అండగా నిలవాలన్నారు. చేనేత పరిశ్రమ ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని స్థానిక చేనేత కార్మికులు, చేతివృత్తిదారులు ఆర్థికంగా బల్పడేందుకు ఉత్పత్తులను విరివిగా కొనుగోలు చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా చేనేత వస్త్ర ఉపయోగంపై జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. కొండా లక్ష్మణ్ బాపూజి రాష్ట్రస్థాయి అవార్డుకు జిల్లా నుండి ఎంపికైన ఆడెపు శ్రీనివాస్, సదానందం కొత్తవాడ నుంచి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. వరంగల్ జిల్లా ఎంపికైన 30మంది స్కిల్ డెవలప్డ్ వీవర్స్‌కు కలెక్టర్ సన్మానించారు. జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు చేనేత పరిశ్రమ పనిముట్లు, వాటి ఉపయోగంపై వివరించిన తీరును కలెక్టర్ అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో జడ్పీసీఈవో రామ్‌రెడ్డి, డిఆర్డిఓ కౌసల్య దేవి, ఎడి హైండ్లూం రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



అమ్మ పాల సంస్కృతిని ప్రోత్సహించాలి

అమ్మ పాల సంస్కృతిని ప్రోత్సహించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. పుట్టిన వెంటనే తల్లి తన బిడ్డకు పాలు ఇవ్వడం అనేది ఒక సవాలుగా మారిపోతున్న ఈ పరిస్థితుల్లో ఈ సంవత్సరం మన జిల్లా స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు ప్రసూతి ఆసుపత్రులలో ప్రసవిస్తున్న తల్లులకు సహకరించి తల్లిపాల సంస్కృతిని ప్రోత్సహించే కార్యక్రమాలను ఆగష్టు ఒకటి నుండి 7వరకు అంగన్వాడీ, ఆశ, ఏఎన్ఎం, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్, ప్రతి ప్రభుత్వ ప్రైవేట్ ప్రసూతి ఆసుపత్రులలో కార్యక్రమాలు చేపట్టారు. అందులో భాగంగా తల్లిపాల వారోత్సవాలు ముగింపు సందర్భంగా వరంగల్ పోస్ట్ ఆఫీసు నుండి సీకేఎం ఆసు పత్రి కి ర్యాలీగా అంగన్వాడీ టీచర్స్, ఆశ, ఆసుపత్రి సిబ్బంది డిఎంహెచ్ఓ, డిడబ్ల్యూఓ, సిడిపిఓ సూపర్వైసర్ ఆసుపత్రి చేరుకున్నారు. ఈ కార్యక్రమం జిల్లా సంక్షేమ అధికారి హైమవతి అధ్యక్ష తన, ముఖ్య అతిథులుగా వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రాజెక్టు సిడిపిఓ విద్య, సీకేఎం వరంగల్ హాస్పటల్ తల్లుల వార్డు సందర్శించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు బత్తిని రమాదేవి, వెంకటే శ్వరి, ఆశ, ఛాయా ,కళ్యాణి, రమా, మాధవి లావ ణ్య ,పద్మావతి, డిసి కార్తీక్, బిసి జోష్నా తదిత రులు పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

నవతెలంగాణ-ములుగు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు. బుదవారం ములుగు లోని బండారుపల్లి రోడ్డు, కష్ణ కాలనీలలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్య క్రమంలో భాగంగా మూడవరోజు చేపట్టిన సైడ్ డ్రైనేజ్ క్లీన్ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో గల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచు కోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, గ్రామాలలో పరిశుభ్రత పచ్చదనం పెంపొం దించడం లక్ష్యంగా ప్రభుత్వం స్వచ్ఛదనం-పచ్చ దనం కార్యక్రమాన్ని చేపట్టినదని తెలిపారు. మూడో రోజు చేపట్టాల్సిన మురుగు కాల్వలు పూడిక తీయుట, వర్షపు, మురుగు నీరు నిల్వ ఉండ కుండా డ్రైనేజీల్లోకి మళ్లించుట, లోతట్టు ప్రాంతాల్లో పారిశు ధ్ధ్య పనులు చేపట్టుట, గుంతలు పడిన రహదా రులను గుర్తించి గుంతలను పూడ్చే పనులు చేపట్టుట, తాగునీటి చేతిపంపులు వద్ద మురుగు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టుట జరుగు తుందని ఆయన తెలిపారు. అధికారులు, ప్రజాప్రతి నిధులు, ప్రజలు అందరూ సమిష్టిగా బాధ్యతతో పని చేసినప్పుడు ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు కూడా సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకష్ణ, ఎంపీఓ రహి మొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీ ప్రత్యేక అధికారిగా కలెక్టర్ బాధ్యతలు

ములుగు జిల్లాపరిషత్ ప్రత్యేక అధికారిగా ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ములుగు జిల్లా పరిషత్ పాలకవర్గం, జెడ్పీ చైర్మన్ పదవీ కాలం మంగళ వారంతో గడువు ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.కు, ములుగు జిల్లా పరిషత్ పాలక వర్గానికి ప్రత్యేక అధికారిగా నియమించగా ఆయన బా ధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ సంపత్ రావు, డిప్యూటీ సీఈఓ (ఎఫ్ఏసి) జి జవహర్ రెడ్డి, ములుగు ఎంపిడిఓ రామక్రిష్ణ, జిల్లా పరిషత్ అధికారులు దివాకరను కలిసి పూల మొక్కను అందచేసి శాలువాతో సత్కరించారు.

న్యాయవాదులపై దాడి చేసిన పోలీసులపై కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-నర్సంపేట

జనగామ పోలీసు స్టేషన్‌లో న్యాయవాది దంపతులపై దాడికి పాల్పడిన పోలీసు అధికారులపై కేసు నమోదు చేయాలని నర్సంపేట బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. బుధవారం కోర్టు ఆవరణంలోని బార్ అసోసియేషన్ చాంబర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సీనియర్ న్యాయవాది అంబటి శ్రీనివాస్ మాట్లాడారు. జనగామ పోలీసు స్టేషన్‌లో అమృతరావు, కవిత అనే న్యాయవాది దంపతులు పోలీసులు విచణ రహితంగా కొట్టిన సంఘటనను తీవ్రంగా ఖండి స్తున్నామన్నారు. న్యాయవాది అయినా, సాధరణ పౌరుడైన రాత పూర్వకంగా ఫిర్యాదు చేసినట్లయితే వెంటనే కేసు నమోదు చేసి తగు చర్యలు తీసుకోవాల్సిన పోలీసు అధికారులు ఇతరులకు కొమ్ము కాస్తూ దాడులకు పాల్పడడం బాధ్యాతారహిమే అవుతుందన్నారు. సివిల్ తగదాలలో పోలీసులు తలతూర్చవద్దని సుప్రీమ్ కోర్టు తీర్పునిచ్చిందని గుర్తు చేశారు. ఇంజక్షన్ ఆర్డర్‌ను అమలు చేయాలని కక్షిదారుడి తరుపున పోలీసు స్టేషన్‌కు వచ్చిన న్యాయవాదులపై పోలీసులు అనుచితంగా ప్రవర్తించడం అమాను షమన్నారు. అధికార పార్టీకి చెందిన వారి చెప్పుచేతలలో వ్యవహరిస్తూ పోలీసులు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. పట్టాపాసు పుస్తకాలు, రిజిస్ట్రేషన్ విలువ తెలియని పోలీసులు ఉండరని ఉద్దేశపూర్వకంగానే చట్టాన్ని చేతిలోకి తీసుకొంటూ రాష్ట్రంలో అనేక చోట్ల పోలీసులు విచక్షణ రహితంగా వ్యవహరిస్తున్నారన్నారు. వెంటనే సీఎం రేవంత్‌రెడ్డి, డీజీపీ స్పందించి దాడికి పాల్పడిన సంఘటనపై ఎస్‌హెచ్‌వోను సస్పెండ్ చేసి విచారణకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టపాక రవి మాటా డుతూ జనగామ పోలీసుస్టేషన్‌లో న్యాయవాది దంపతులపై దాడి ఘటనను తీవ్రంగా ఖండి స్తున్నామని తెలిపారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టును అమలు చేసి పోలీసులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు కొమ్ము రమేష్ యాదవ్, సిలువేరు కిరణ్ కుమార్, మోటూరి రవి, రమేష్, అంబటి రాజ్‌కుమార్, రంగనాథ స్వామి, కందికట్ల వీరేష్, పండుగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



పారిశుధ్య నిర్వహణతో ప్రజా ఆరోగ్యానికి కృషి

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ

నవతెలంగాణ-గోవిందరావుపేట

పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపడుతూ సీజనల్ వ్యాధులవ్యాప్తిని నివారించవచ్చని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం గోవిందరావుపేట మండలం, పస్రా గ్రామ పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛ దనం-పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లాలో విజయ వంతం చేయాలని అన్నారు. గ్రామ పంచాయతీలలో నిర్వహించే కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గొనడంతో పాటు ప్రజలను భాగస్వామ్యులను చేయాలని తెలిపారు. ప్రత్యేక అధికారుల పర్య వేక్షణలో గ్రామస్థాయిలలో నియమించిన ప్రత్యేక బందాల ద్వారా కార్యక్రమం నిర్వహణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, క్షేత్రస్థాయిలో కార్యచరణ ప్రకారం కార్యక్రమం అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జవహర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మబౌండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ చంద్రకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య హాజరై పరిశీలించడంతో పాటు తను కూడా స్వచ్ఛదనం పచ్చదనం కార్య క్రమంలో పాల్గొని పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వైద్యశాల చుట్టూ ఉన్న ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష ఎంఎల్‌హెచ్‌పి హెచ్‌వీ శ్యామల, హెల్త్ అసిస్టెంట్ జంపయ్య పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో బుధవారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోచమ్మ, ముత్యాలమ్మ తలల్లులకు పర్వతగిరి ఎంపీడీవోశంకర్ ఎంపీఓపాక శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శులకు కలిసి పోచమ్మకు మొక్కులు చెల్లించారు.అనంతరం స్థానిక మహిళలు డప్పు చప్పుళ్లతో బోనాలతో వచ్చి తల్లులకు మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శంకర్ మాట్లాడుతూ గ్రామ మండల ప్రజలు సురక్షితంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది కరుణాకర్, దిలీప్ పాల్గొన్నారు.

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో శ్రావణమాసం మొదలు కావడంతో బోనాల పండగ సందడి మొదలైంది.. పట్టణంలోని పోచమ్మ తల్లికి బుధవారం తొలి బోనంను సమర్పించారు. విశ్వ బ్రాహ్మణ కులస్తులు,కుటుంబ సభ్యులతో ఇంటిల్లిపాది కొత్త దుస్తులు ధరించి అమ్మవారికి తొలి బోనాలు సమర్పించి పాడి,పంట సమద్ధిగా రావాలని, వర్షాలు సమద్ధిగా వచ్చి కుటుంబ సభ్యులు అందరూ ఆనందంతో ఉండాలని పోచమ్మ తల్లిని ప్రార్థించినట్లు తెలిపారు.



నెక్కొండ : మండలంలోని పట్టణంతోపాటు పలు గ్రామాల్లో పోచమ్మ తల్లి బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. నెక్కొండ, పత్తిపాక, అప్పల్‌రావుపేట, వెంకటాపురం, చంద్రుగొండతో పాటు పలు గ్రామాల్లో పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకున్నారు. నెక్కొండలో పోచమ్మ గుడివద్ద అవసరమైన లైటింగ్, సిరిస్ లైట్లు, అవసరమైన ఏర్పాట్లను గ్రామపంచాయతీ కార్యదర్శి సదానందం ఏర్పాట్లు చేశారు. నెక్కొండలో పీసీసీ సభ్యులు రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్,రామాలయ కమిటీ చైర్మన్ సుధాకర్‌రెడ్డి, చల్లా శ్రీపాల్‌రెడ్డి, ప్రశాంత్, సాయిక్రిష్ణ, చెన్నకేశవులు, నర్సింహ స్వామి, రామారపు రాము మొక్కులు చెల్లించుకున్నారు.మాజీ సొసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, న్యాయవాది కొమ్ము రమేష్‌యాదవ్, మాజీ ఉపసర్పంచ్ వీరభద్రయ్య, బిక్షపతి, సురేష్, లక్ష్మీనారాయణ, వేణు, బొడ్డుపల్లి రాజు, ఈదునూరి శ్రీనాథ్, అశోక్, విజేందర్,విజయ్‌లు పోచమ్మకు మొక్కులు చెల్లించుకున్నారు.

న్యాయవాదులపై దాడి అమానుషం

దాడికి పాల్పడిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

ములుగు జిల్లా కోర్టు ముందు న్యాయవాదులు నిరసన

నవతెలంగాణ-ములుగు

న్యాయవాదులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలనీ, పోలీసుల దాడిని వ్యతిరేకిస్తూ ములుగు జిల్లా కోర్టు ముందు జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మసరగాని వినయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి కాట్కోజుల సునీల్ కుమార్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ ములుగు ఆధ్వర్యంలో జనగామ కోర్టులో ప్రాక్టీసు చేస్తున్న న్యాయ వాద దంపతులు గద్దల అమృత రావు, కవితలు జనగామ పోలీస్ స్టేషన్‌లో కేస్ గురించి వెళ్లగా వారిపై సీఐ,ఎస్ఐ, ఏఎస్ఐలు దాడి చేసి గాయపర్చి దుర్భాషలాడుతూ ఇబ్బందులకు గురి చేయడాన్ని నిరసిస్తూ న్యాయవాదులు విధులను బహిష్కరించారు. న్యాయవాదులపై దాడిని సుమోటోగా తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ములుగు జిల్లా కోర్టు ముందు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏం వినయ్ కుమార్, కార్యదర్శి కె. సునీల్, సీనియర్ న్యాయవాదులు వై నర్సిరెడ్డి,ఏం వెంకటేశ్వర్‌రావు, చంద్రయ్య, ఆర్ భిక్షపతి, కొండి రవీందర్, ఎస్ చిరంజీవి,బి.ప్రతాప్,ఏం అశోక్, రాజేందర్, ఆర్ విజయ్‌కుమార్, ఎండీ మన్సూర్ అలీ, సురేష్, రాజేందర్, లింగమూర్తి, ప్రణయ్, సంజీవ పాల్గొన్నారు.



బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేయాలి

నవతెలంగాణ-ములుగు

పిల్లలు మంచి పౌరులుగా ఎదగాలంటే వారికి చదువు చాలా అవసరమని గ్రామ స్పెషల్ ఆఫీసర్ రామకష్ణ అన్నారు. బుధవారం ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలో జిల్లా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ కౌన్సిలర్ టేకుమట్ల సంధ్య, గ్రామ కార్యదర్శి పోలు రాజు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సంధ్య మాట్లాడుతూ మనం బాగుండాలంటే మన చుట్టూ ఉన్న సమాజం కూడా బాగుండాలని, అందుకోసమని గ్రామాల్లో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. బాలల పరిరక్షణ కమిటీలను అభివద్ధి చేయడం వల్ల పిల్లల సమస్యలు సులువుగా తెలుస్తాయని, వెంటనే వాటికి పరిష్కారం మార్గం చూపవచ్చన్నారు. పిల్లలను డ్రగ్స్ వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చైల్డ్ లైన్ కౌన్సిలర్ ఏం రజిని మాట్లడుతూ బడి బయట పిల్లలు ఉన్న విషయం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1098 కి ఫోన్ చేసి వివరాలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పోలు రాజు, అంగన్వాడి టీచర్స్, ఏఎన్ఎంలు, గ్రామస్తులు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ములుగు సబ్ రిజిస్టర్‌గా దిలీప్ చంద్రగోపాల్

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా సబ్ రిజిస్టర్ అధికారిగా దిలీప్ చంద్ర గోపాల్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ములుగు జిల్లా సబ్ రిజిస్టర్ అధికారి ఎం దిలీప్ చంద్ర గోపాల్‌ను డాక్యుమెంట్ రైటర్ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ ఘనంగా సన్మా నించారు. అనంతరం భిక్షపతిగౌడ్ మాట్లా డుతూ అధికారులకు బదిలీ కావడం సహజమని, అధికారులు ఉన్నంత కాలం ప్రజలకు సేవ చేసి మంచి పేరు సంపాదించుకో వాలన్నారు. నూతనంగా వచ్చిన సబ్ రిజిస్టర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్యుమెంట్ రైటర్స్, ఆదివాసి హక్కుల పోరాట సమితి గిరిజన అభ్యుదయ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ముద్దబోయిన రవి ఉన్నారు.



డీఆర్డీఓగా బాధ్యతలు స్వీకరించిన సంపత్‌రావు



నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా డిఆర్డిఓగా సంపత్‌రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యా లయ సిబ్బంది మర్యాద పూర్వ కంగా కలిసిన ఉపాధి హామీ ఏపీఓల సంఘం జిల్లా అధ్యక్షులు మాలోతు రాజు, జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సునీత రామయ్య పెద్ద బోయిన శ్రీనివాస్ సురేష్ సాలయ్య అనిల్ విజయలక్ష్మి, సర్దార్ పాల్గొని నూతన డిఆర్డిఓ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.

అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించొద్దు

పస్రా సీఐ రవీందర్



నవతెలంగాణ-గోవిందరావుపేట

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పసర సీఐ రవీందర్ అన్నారు. బుధవారం మండ లంలోని మచ్చాపూర్ గొత్తిగూడెంలో సీఐ రవీందర్, ఎస్ఐ కమలాకర్‌లు సిబ్బందితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ రవీందర్ గూడెం ప్రజలతో మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించకుడదని, కొత్త వ్యక్తులు వస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని సూచించారు. వర్షకాలం దష్ట్యా వరదలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.

స్వయం ఉపాధిలో మహిళలు అభివృద్ధి చెందాలి

నవతెలంగాణ ఏటూరునాగారం (ఐటీడీఏ)

స్వయం ఉపాధితో మహిళలు ఆర్థికంగా అభివద్ధి చెందాలని, వంటింటికి పరిమితం కాకుండా ఉండడానికి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఉచితంగా మగ్గం వర్క్ నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఫ్యాకల్టీ పరికి కిషోర్‌బాబు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ డైరెక్టర్ బాస రవి, సాయిబాబా ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో సంయుక్తంగా 70 మంది మహిళలకు ఉచితంగా మగ్గం వర్క్ నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13 నుంచి 35మంది మహిళలకు మొదటి బ్యాంచ్, 14నుంచి 35మందికి రెండో బ్యాంక్ శిక్షణ తరగతులు ప్రారంభం అవుతాయన్నారు. ఉచిత శిక్షణతో పాటు మధ్యాహ్న భోజనం, మగ్గం వర్క్ ట్రైనింగ్ మెటీరియల్‌ను కూడా ఇవ్వనున్నట్టు తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి చేసిన మహిళలకు పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సాయిబాబా ఆలయ ట్రస్టుకు అయన కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్, స్వయం ఉపాధి శిక్షణ ఆఫీస్ సిబ్బంది కుమార్, నర్సింహచారి, బచ్చు సతీష్ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్-ములుగు
గురువారం ఆగస్టు 8, 2024
www.navatelangana.com

కొండా మురళిని కలిసిన ఎంఎంనగర్ వాసులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 37వ డివిజన్ ఎంఎం నగర్ కాలనీకి చెందిన కాలనీవాసులు బుధవారం స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును రాంనగర్ లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా 37వ డివిజన్ ఎంఎం నగర్‌లో నూతనంగా నిర్మించిన పోచమ్మ, నాగులమ్మ దేవాలయాలలో ఈ నెల 9న జరుగుతున్న విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రికను అందించారు.



కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ భోగి సువర్ణ సురేష్కా,లనీ పెద్దలు సింగారపు ఏలియా, బొంత రవి, రాజు, సమ్మయ్య బొంత రాజు, జగన్ పాల్గొన్నారు.

చేనేత రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

నవతెలంగాణ-నర్సంపేట

చేనేత రంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రుద్రఓంప్రకాష్ అన్నారు. బుధవారం పద్మశాలి గార్డెన్‌లో జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించారు. రుద్రఓంప్రకాష్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు నూలుపై రాయితీ ఇవ్వాలని, ఉచిత వైద్య సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు కోదాటి వీరస్వామి, ప్రధాన కార్యదర్శి కూచన శ్రీనివాసరావు, కోశాధికారి శ్రీరాముల శంకరయ్య, ముఖ్య సలహాదారులు గడ్డం రాజేందర్, ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, కోదాటి మోహన కృష్ణ, కూచన రవీందర్, యుజన సంఘం ప్రధాన కార్యదర్శి పర్శ శ్రీధర్, గాజుల రమేష్, కోడూరి రవి, కామని రవీందర్, పెండెం వెంకటేశ్వర్లు, గాజుల రాము, అడ్డగట్ల చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



పీఆర్టీయూ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఈదునూరి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం డి.అబ్దుల్ గఫార్ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని మండల అధ్యక్షుడు భూక్యరాములు ప్రధాన కార్యదర్శి ఉగ్గే రమేష్, కార్యవర్గ సభ్యులతో మండలంలోని పలు పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పునుగోటి అశోక్‌రావు, రాష్ట్ర కార్యదర్శి డి నరసింహారావు, జిల్లా నాయకులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



'ఎస్సీ డిక్లరేషన్‌కు నిధుల కేటాయింపులేవీ'

నవతెలంగాణ-గోవిందరావుపేట

చేవెళ్ల సభలో కాంగ్రెస్ ప్రకటించిన ఎస్సీ డిక్లరేషన్ అమలుకు బడ్జెట్లో నిధుల కేటాయింపు లేదని బీజేపీ మండల అధ్యక్షుడు మద్దినేని తేజరాజు అన్నారు. బుధవారం మండల దళిత మోర్చా ఆధ్వర్యంలో మండల మెజిస్ట్రేట్ సబ్ రిజిస్టర్, తహసీల్దార్ సజన్‌కుమార్‌కు వెంటనే నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మద్దినేని తేజరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్ల లో నిర్వహించిన ఎస్సీ డిక్లరేషన్ లో ఇచ్చిన ప్రధాన హామీలైన అంబేద్కర్ అభ్యాసం ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు షెడ్యూల్డ్ కులాల సాంఘిక సంక్షేమ వసతి గృహాల పునర్నిర్మాణం తదితర అంశాలను పరిగణలోకి తీసుకోకుండా రాష్ట్ర బడ్జెట్లో ఎలాంటి నిధులు కేటాయించకపోవడాన్ని బీజేపీ నిరసన వ్యక్తం చేస్తున్నదన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా ప్రచార కార్యదర్శి రుద్రారపు సురేశ్, యువ మోర్చా మండల అధ్యక్షుడు శ్రీకాంత్, ఆచారి బొల్లం మురళి, అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వలపదాస్ రవిశంకర్, ఆనందరావు, యశ్వంత్‌రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

వరంగల్ తూర్పు తెలుగు దినపత్రికల జర్నలిస్టుల సంఘం ఏర్పాటు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో వివిధ తెలుగు దినపత్రికలలో పని చేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు నూతన సంఘంను ఏర్పాటు చేసుకున్నారు. బుధ వారం శివనగర్ సాయి కన్వెన్షన్ హల్‌లో జరిగిన సమావేశంలో వరంగల్ తూర్పు తెలుగు దినపత్రి కల జర్నలిస్టుల సంఘం ఏర్పాటు చేసి దానికి అడహాక్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ కన్వీనర్‌గా అలువాల సదాశివుడు, కో కన్వీనర్లుగా కొత్త రమేష్, బజ్జూరి ప్రభాకర్, కర్పన స్వామి, చిన్నబాబు, మైదం వెంకన్న, బాదావత్ బాలాజీ, ఈద శ్రీనాథ్, ఈర్ల సురేందర్, మేరుగు ఆశోక్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ సోషల్ మీడియాలో వస్తున్న పోస్టింగ్‌ల పట్ల ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. తెలుగు దినపత్రికల జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు కోసం అధికార పార్టీ నేతలను,



ప్రభుత్వ పాలన యంత్రాంగాన్ని కలిసి పరిష్కరిం చేందుకు కషి చేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో వి.రాంచందర్, బి.శ్రీనివాస్, ఎం.రాజేంద్ర ప్రసాద్, బి.వెంకటేశ్వర్లు, వి.శ్రీనివాస్, కె.రమేష్, టి.నరేష్, ఆర్.ఉపేందర్, ఎండి.జాఫర్, పి.వేణు, కె.భరత్, బి.కిరణ్, నరేష్, పి.నర్సయ్య తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

కళా ఉత్సవాలకు తరలిన కళాకారులు

నవతెలంగాణ-కాశిబుగ్గ

హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బుధవారం జరిగిన కళా ఉత్సవాలకు వరంగల్ జిల్లాకు చెందిన ప్రజానాట్య మండలి కళాకారులు తరలి వెళ్లారు. బుధవారం శివనగర్‌లోని సీపీఐ కార్యాలయం వద్ద కళాకారుల బస్సును ఆ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ భాష్మియా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా భాష్మియా మాట్లాడుతూ భారతదేశంలో ప్రాచీన కాలం నుండి పౌరాణిక పద్య, వీధి నాటకాలు జానపద కళలు, కోలాటం, తప్పడ గుళ్ల లాంటి ఎన్నో రకాల కళలకు, కళాకారులకు నిలయం అయినప్పటికీ కాలక్రమేన విదేశీ విష సంస్కతి టీవీలు, రేడియోలు సెల్ ఫోన్, యూట్యూబ్‌ల ద్వారా మన సంస్కతి సాంప్రదాయాలను చిన్న భిన్నం చేసి మన కలలను మనకు దూరం చేశారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాచీన కళలను గుర్తించి, నేటి యువతను చైతన్య పరిచే విధంగా కళారూపాలను తయారు



చేయించాలని, పాఠ్యాంశాలలో ప్రాచీన కలలకు సంబంధించిన అంశాలను చేర్చాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి వరంగల్ జిల్లా నిర్మాణ బాధ్యుడు గన్నారపు రమేష్, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాంపల్లి నరేష్, దామెర కష్ణ ప్రతినిధులు బత్తుల సుప్రియ, ఎండి మున్ని, సుమలత, సుకన్య, హాఫిజ్, కమలాకర్, కవిత, రాజు, యాదగిరి, ముకుందం, రజిత, లలిత పాల్గొన్నారు.

ఈ నెల 9,10న ఆదివాసీ అఖిల భారత సదస్సు

- రైతు కూలి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బాలరాజు

నవతెలంగాణ కాశిబుగ్గ

ఈ నెల 9,10 తేదీలలో హైదరాబాదులో జరుగుతున్న అఖిల భారత ఆదివాసీ సదస్సును జయప్రదం చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు పిలుపునిచ్చారు. బుధవారం ఖిలా వరంగల్ పడమర కోట చమన్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజాసంఘాల నాయకులు ఆదివాసి సదస్సు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రైతు కూలి సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రాచర్ల బాలరాజు మాట్లాడుతూ దేశంలో ఆదివాసి ప్రజలపై జరుగుతున్న ధమనకాండ, నిరశ్రయికరణ, హక్కుల ఉల్లంఘనపై వక్తలు ప్రసంగిస్తారని తెలిపారు. అటవీ ప్రాంతంలో ఉన్న సహజ సంపద, ఖనిజా సంపద కోసం



కార్పోరేటర్ సంస్థలు చేసే విధ్వంసం పై భారత రాజ్యాంగంలోని 5,6 షెడ్యూల్లో ఉన్న ఆదివాసి హక్కుల గురించి ప్రసంగాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇనుముల కష్ణ, మైనం పాణి, బన్న నర్సింగం, మన్నే కరుణాకర్, హరిబాబు, ఎండీ అక్బర్, మోహన్ పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోనీ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

నవతెలంగాణ-ములుగు

అధిక ఫీజులు వసూలు చేస్తూ సరైన విద్యా ప్రమాణాలు పాటించని ములుగు జిల్లా కేంద్రంలోని సెయింట్ ఆంథోని ప్రైవేట్ పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ కమిటీ సభ్యులు పసుల వినయ్ కుమార్ బుదవారం డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ పాఠశాలలో ధనార్జనే ధ్యేయంగా భావిస్తూ అధిక మొత్తంలో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని పాఠశాలల్లో పుస్తకాలు నోట్ బుక్స్, యూనిఫామ్స్, టైం బెల్ట్, షఉ విద్య హక్కు చట్టం చెప్పినప్పటికి

ఆ పాఠశాలలో యదేచ్ఛగా అమ్ముతున్న పరిస్థితి ఉందని విద్యార్థులను రేకుల షెడ్‌లో కూర్చోపెట్టి పాఠాలు చెబుతున్నారని వెంటనే విద్యాశాఖ అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి ఆ స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.



మాధన్నపేట పెద్ద చెరువు మత్తడి పరవళ్లు

నవతెలంగాణ-నర్సంపేట

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు వరద ప్రవాహం పెరిగింది. 17 అడుగుల సామార్థ్యం కలిగిన పెద్ద చెరువులోకి వరద చేరుకొని నిండుకొని జల కాలం ఉట్టి పడుతుంది. 10ఇంచులతో అలుగు పడుతుండడంతో రైతులు ఆనందోత్సాహాలతో వ్యక్తం చేశారు.



పర్వతగిరి పోలీసుస్టేషన్‌లో ఏసీపీ తనిఖీ

నవతెలంగాణ-పర్వతగిరి


పోలీసుల తమ విధి నిర్వహణలో సక్రమంగా పని చేయాలని మామునూరు ఏసిపి తిరుపతి ఆదేశాలు జారీ చేశారు. పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌ను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్,ఎస్సై ప్రవీణ్, పోలీసులతో మాట్లాడి తగు సూచనలు ఇచ్చారు.



నీట మునిగిన అంగన్వాడీ కేంద్రం

నవతెలంగాణ-వాజేడు

ఎడతెరపి లేకుండా కురుస్తున్న కుండ పోత వర్షాలకు మండలంలోని పలు గ్రామాలలో సరైన డ్రైనేజి వ్యవస్థ లేక పోవడంతో ఇళ్లలోకి నీరు చేరాయి. వాగులు, వంకలు పొంగి పొర్లు తున్నాయి. వాజేడు మండలం పూసురు గ్రామ అంగన్వాడీ కేంద్రం నీట మునిగింది. దింతో అంగన్వాడీ లో వున్న పౌష్టికాహర వస్తువులు నీట మునగ కుండా గ్రామస్తుల సహాయంతో పక్క ఇంటికి తరలించారు.



జన హృదయ విజేత : వినేశ్ ఫొగట్

కొందరు క్రీడాకారులకు మెడల్స్ అలంకారం. మెడల్స్‌కే వన్నె తీసుకొచ్చే క్రీడాకారులు కొందరుంటారు. ఆ కోవలోకే వస్తారు.. మన ఉగ్ర వీర వినేశ్ ఫోగట్. సినిమా క్లైమాక్స్‌ను సైతం తలదన్నే రీతిలో ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగిన వినేశ్ ఫోగట్ ఒలింపిక్ మెడల్ ప్రయాణం.. ఊహించని మలుపు తిరిగింది. జపాన్, ఉక్రెయిన్, క్యూబా రెజ్లర్లను మట్టికరిపించి పసిడి పోరుకు చేరుకున్న వినేశ్ ఫోగట్.. బుధవారం ఫైనల్‌కు ముందు బరువు కొలమాన ప్రక్రియలో విఫలమైంది. మహిళల 50 కేజీల ఫ్రీస్టయిల్ విభాగంలో పోటీపడుతున్న వినేశ్ ఫోగట్.. నిర్దేశిత బరువు కంటే 110 గ్రాములు అధికంగా తూగింది. నిబంధనల ప్రకారం వినేశ్ ఫోగట్‌పై అనర్హత వేటు పడగా.. కనీసం సిల్వర్ మెడల్‌ను సైతం నిరాకరించారు. వినేశ్ ఫోగట్ పసిడి పోరుకు చేరుకోవటంతో అంబరాన్ని అంటిన భారత సంబురం.. ఆమెపై అనర్హత వేటుతో భారత్ గుండె పగిలింది!.

బంగారం మన వినేశ్

- అనర్హతతో చేజారిన ఒలింపిక్ పతకం
- 100 గ్రాముల అధిక బరువుతో అనర్హత

పారిస్ 2024 ఒలింపిక్స్

నవతెలంగాణ-పారిస్

భారత అగ్రశ్రేణి మల్లయోధురాలు వినేశ్ ఫోగట్ ఒలింపిక్ పతకం చేజారిపోయింది. మహిళల 50 కేజీల ఫ్రీ స్టయిల్ విభాగంలో పోటీపడుతున్న వినేశ్ ఫోగట్.. బుధవారం పసిడి పోరులో తలపడాల్సింది. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యుడబ్ల్యూడబ్ల్యూ) నిబంధనల ప్రకారం రెజ్లర్లు ప్రిలిమినరీ పోటీలు, పతక పోటీల ముంగిట బరువు కొలమాన ప్రక్రియకు హాజరు కావాలి. మంగళవారం పోటీల ఆరంభం ముంగిట వినేశ్ ఫోగట్ బరువు నిర్దేశిత ప్రమాణాలను ప్రకారం ఉంది. బుధవారం పసిడి పోరు కావటంతో మరోసారి బరువు కొలమానానికి వెళ్లగా.. అక్కడ ఊహించని షాక్ ఎదురైంది. 50 కేజీల కంటే అధికంగా 100 గ్రాములు ఉందనే కారణంతో వినేశ్ ఫోగట్‌ను ఫైనల్లో పోటీపడేందుకు అనర్హురాలిగా అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) ప్రకటించింది. 2016, 2020 ఒలింపిక్స్‌లోనూ పోటీపడిన వినేశ్ ఫోగట్.. పతక పోరుకు చేరుకోవటం పారిస్ విశ్వక్రీడల్లోనే ప్రథమం.

రూల్స్ ఏం చెబుతున్నాయి? : ఒలింపిక్స్ నిర్వహణ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) బాధ్యత. కానీ ఏ క్రీడకు సంబంధించిన నిబంధనలను ఆ క్రీడాంశానికి చెందిన ప్రపంచ క్రీడా సమాఖ్య రూపొందిస్తుంది. అందుకే, ఒలింపిక్స్‌లో ఒక్కో క్రీడకు ఒక్కో విధమైన రూల్స్ ఉంటాయి. రెజ్లింగ్‌కు సంబంధించి యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ (యుడబ్ల్యూడబ్ల్యూ) నిబంధనలు అమలు చేస్తారు. ఆర్టికల్ 11 ప్రకారం అథ్లెట్ బరువు కొలమానం సెషన్‌కు హాజరు కాకపోయినా, బరువు కొలమానంలో ఫెయిలైనా.. ఆ అథ్లెట్‌పై అనర్హత వేటు వేస్తారు. ఆ విభాగంలో అథ్లెట్‌కు ఆఖరు ర్యాంక్ లేదా ర్యాంక్ ఇవ్వకుండా ఉంచుతారు. ఈ నిబంధన ప్రకారం వినేశ్ ఫోగట్ ఫైనల్స్‌కు చేరుకున్నా పతకం దక్కించుకోలేదు. 'రెండో రోజు బరువు కొలమానంలో వినేశ్ ఫోగట్ ఫెయిల్ అయ్యింది. పసిడి పోరులో వినేశ్ స్థానంలో ఆమె సెమీస్ ప్రత్యర్థి గజ్‌మాన్ లోపేజ్ పోటీపడతారు' అని పారిస్ గేమ్స్ నిర్వహణ కమిటీ ఓ ప్రకటనలో తెలిపింది.

సిల్వర్ ఇవ్వొచ్చుగా..! : యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ రూల్స్ ప్రకారం రెండో రోజు బరువు కొలమానం సెషన్‌లో ఏమాత్రం హెచ్చుతగ్గులను ఉపేక్షించరు. రెజ్లింగ్ వరల్డ్‌కప్, ఇతర అంతర్జాతీయ టోర్నమెంట్లలో బరువు అంశంలో యుడబ్ల్యూడబ్ల్యూ 2000 గ్రాముల వరకు ఇటు ఇటుగా ఉంటే పట్టించుకోదు. కానీ ఒలింపిక్స్‌లో రూల్స్‌ను కఠినంగా అమలు చేస్తుంది. వినేశ్ ఫోగట్ నిబంధనల ప్రకారం పసిడి పోరులో తలపడేందుకు 100 గ్రాములు ఎక్కువ బరువుంది. కానీ నిర్దేశిత బరువుతోనే ప్రీ క్వార్టర్‌ఫైనల్, క్వార్టర్‌ఫైనల్ సహా సెమీఫైనల్ బౌట్లలో అసమాన విజయాలు సాధించింది. అటువంటప్పుడు, వినేశ్ ఫోగట్ కనీసం రజత పతకం అందుకునేందుకు అర్హురాలు. ఆమెకు సిల్వర్ మెడల్ ఇవ్వాలనే డిమాండ్ సోషల్ మీడియాలో వినిపించింది. కానీ యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ అందుకు భిన్నంగా వినేశ్ ఫోగట్ సెమీస్ ప్రత్యర్థిని లోపేజ్‌ను ఫైనల్‌కు ప్రమోట్ చేసింది.

క్షణ క్షణం...ఉత్కంఠ

జపాన్ రెజ్లింగ్ శిఖరం సుసాకిని ఎత్తిపడేసింది. ఉక్రెయిన్ రెజ్లర్ ఒక్సానాను చిత్తు చేసింది. క్యూబా రెజ్లర్ లోపేజ్‌ను అలవోకగా ఓడించింది. కెరీర్ భీకర ఫామ్‌లో దూసుకెళ్తోన్న వినేశ్ ఫోగట్ పారిస్ మెడల్ పోడియంపై బంగారు కాంతులతో మెరవటం లాంఛనమే అని భారతీయులు అనుకున్నారు. అభిమానులకు ఉదయం నిద్ర లేస్తూనే.. పిడుగుపాటు వంటి వార్త వినిపించింది. 100 గ్రాముల అధిక బరువు కారణంగా వినేశ్ ఫోగట్ ఫైనల్ బౌట్‌కు దూరమైందని ఐఓసీ ప్రకటించింది. మంగళవారం సెమీఫైనల్ బౌట్ ముగిసినప్పటి నుంచి బుధవారం బరువు కొలమానం సెషన్ వరకు వినేశ్ ఫోగట్ వెయిట్‌లాస్ జర్నీ క్షణ క్షణం ఉత్కంఠ రేపింది.

మంగళవారం సాయంత్రం 7 గంటలకు (పారిస్ టైమ్) వినేశ్ ఫోగట్ సెమీఫైనల్ బౌట్ ముగిసింది. 5-0తో వినేశ్ ఫోగట్ ఏకపక్ష విజయం నమోదు చేసింది. సరిగ్గా గంట సమయం తర్వాత వినేశ్ ఫోగట్ సాధన షురూ చేసింది. గంటల వ్యవధిలో మూడు బౌట్లలో తలపడిన వినేశ్ ఫోగట్ కాస్త బరువు పెరిగింది. దీంతో 2 కేజీల బరువు తగ్గేందుకు వినేశ్ ఫోగట్ తీవ్ర కసరత్తులు చేసింది. స్వెట్ షూట్ వేసుకుని మరీ స్కిప్పింగ్, ఇతర వ్యాయామాలు చేసింది. రాత్రి 11 గంటల సమయంలో ఆవిరి స్నానంతో బరువు తగ్గేందుకు ప్రయత్నం చేసింది. ఉదయం ఒక్క ట్రైనింగ్ సెషన్లో అదనపు బరువు సమస్యకు చెక్ పెట్టవచ్చని అనిపించింది. బుధవారం ఉదయం త్వరగా నిద్ర లేచిన వినేశ్ రెండు గంటల పాటు కఠోర సాధన చేసింది. స్వెట్‌షూట్‌తో సైక్లింగ్ సైతం చేసింది. ట్రెడ్‌మిల్‌పై పరుగు తీసింది. అయినా.. ద్రవ, ఘన ఆహారం తీసుకోకపోవటంతో వినేశ్ ఒక్క చుక్క చెమట కూడా చిందించలేదని భారత రెజ్లింగ్ కోచ్ దహియ తెలిపింది.

8 గంటల సమయంలో వినేశ్ ఫోగట్ బరువు కొలమానానికి వెళ్లింది. 53 కేజీల ప్రిలిమినరీ రౌండ్ కోసం అంతిమ్ పంఘాల్ సైతం అక్కడే ఉంది. భారత జట్టు చెఫ్ డీ మిషన్ గగన్ నారంగ్, డాక్టర్ దిన్షా పార్దివాలా...వినేశ్‌తో పాటు ఉన్నారు. ఏం జరుగుతుందో అని అందరిలోనూ ఆందోళన. వినేశ్ ఫోగట్ 100 గ్రాములు అధికంగా ఉందని నిర్వాహకులు వెల్లడించటంతో.. అక్కడి వాతావరణం బరువెక్కింది. ఫోగట్ జుట్టు కత్తిరించేందుకు ప్రయత్నించినా పెద్దగా వ్యత్యాసం లేదు. అనర్హత వేటు వేసిన నిర్వాహకులు.. ఆమె నుంచి సిల్వర్ మెడల్‌ను సైతం లాగేసుకున్నారు.



చిందేసిన శ్రీలంక

- 27 ఏండ్ల తర్వాత భారత్ పై వన్డే సిరీస్ విజయం
- మూడో వన్డేలో 110 పరుగుల తేడాతో గెలుపు

నవతెలంగాణ-కొలంబో : శ్రీలంక చిందేసింది. 27 ఏండ్ల సుదీర్ఘ విరామం అనంతరం భారత్‌పై వన్డే సిరీస్ విజయం సాధించింది. చివరగా 1997 ఆగస్టులో టీమ్ ఇండియాపై సిరీస్ గెలుపొందిన లంకేయులు.. మళ్లీ ఇన్నాండ్లకు కొలంబోలో 2024 ఆగస్టులో వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్నారు. బుధవారం జరిగిన మూడో వన్డేలో ఆతిథ్య శ్రీలంక 110 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. 249 పరుగుల ఛేదనలో భారత్ 26.1 ఓవర్లలోనే 138 పరుగులకు కుప్పకూలింది. తొలుత శ్రీలంక నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 248 పరుగులు చేసింది. తొలి వన్డే టైగా ముగియగా.. చివరి రెండు వన్డేల్లో శ్రీలంక విజయం సాధించింది. 2-0తో వన్డే సిరీస్ ట్రోఫీని సొంతం చేసుకుంది. అవిష్క ఫెర్నాండో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా, డ్యునిత్ వెల్లలాగె 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచారు.

స్పిన్‌కు విలవిల : 249 పరుగుల ఛేదనలో భారత్ తేలిపోయింది. కెప్టెన్ రోహిత్ శర్మ (35, 20 బంతుల్లో 6 ఫోర్లు, 1 సిక్స్) ఒక్కడే రాణించాడు. పవర్‌ప్లేలో ధనాధన్ ఇన్నింగ్స్‌తో కదం తొక్కాడు. శుభ్‌మన్ గిల్ (6), విరాట్ కోహ్లి (20), రిషబ్ పంత్ (6), శ్రేయస్ అయ్యర్ (8), అక్షర్ పటేల్ (2), రియాన్ పరాగ్ (15), శివం దూబె (9)లు విఫలమయ్యారు. ఆఖర్లో వాషింగ్టన్ సుందర్ (30) భారత్‌కు మూడెంకల స్కోరు అందించాడు. శ్రీలంక స్పిన్నర్లలో డ్యునిల్ వెల్లలాగె (5/27) ఐదు వికెట్లతో మాయజాలం చేశాడు. జెఫ్రీ (2/34), మహీశ్ తీక్షణ (2/45) రెండేసి వికెట్లు పడగొట్టారు. స్పిన్‌కు దాసోహమైన భారత బ్యాటర్లు 26.1 ఓవర్లలోనే చేతులెత్తేశారు.



మెరిసిన ఫెర్నాండో : ఓపెనర్ అవిష్క ఫెర్నాండో (96, 102 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లు), కుశాల్ మెండిస్ (59, 82 బంతుల్లో 4 ఫోర్లు) అర్థ సెంచరీలు సహా నిశాంక (45) రాణించటంతో శ్రీలంక మంచి స్కోరు సాధించింది. స్పిన్ పిచ్‌పై ఓపెనర్లు తొలి వికెట్‌కు 89 పరుగులు జోడించారు. టాప్-3 బ్యాటర్లు కదం తొక్కటంతో భారత బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేసినా.. శ్రీలంక 248 పరుగులు చేసింది. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు ఆశించిన వేగం చూపించకపోయినా.. స్లో వికెట్‌పై లంకేయులు గెలుపు స్కోరు అందుకున్నారు. అరంగేట్ర స్పిన్నర్ రియాన్ పరాగ్ (3/54) మూడు వికెట్లతో మెరిశాడు.

సంక్షిప్త స్కోరు వివరాలు :

శ్రీలంక ఇన్నింగ్స్ : 248/7 (ఫెర్నాండో 96, మెండిస్ 59, నిశాంక 45, రియాన్ పరాగ్ 3/54)

భారత్ ఇన్నింగ్స్ : 138/10 (రోహిత్ శర్మ 35, వాషింగ్టన్ సుందర్ 30, వెల్లలాగె 5/27, జెఫ్రీ 2/34)



రూ.2 కోట్ల భారీ విరాళం

సమాజంలో ఏ విపత్తు జరిగినా తక్షణమే స్పందిస్తుంటారు హీరో ప్రభాస్. పెద్ద మనసుతో భారీగా విరాళం అందజేస్తుంటారు. కేరళలోని వయనాడ్‌లో జరిగిన ప్రకృతి విపత్తు బాధితులకు ఆపన్నహస్తం అందించి, మరోసారి తన మంచి మనసుని చాటుకున్నారు ఆయన.
వయనాడ్ బాధితుల సహాయార్థం 2 కోట్ల రూపాయల విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ కష్ట సమయంలో కేరళ ప్రజలు ధైర్యంగా ఉండాలని, వారికి మనమంతా అండగా ఉండాలని ప్రభాస్ కోరారు. కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రభాస్ ఈ విరాళం అందిస్తున్నారు. వయనాడ్ బాధితులకు చేయూతనివ్వడం కోసం తెలుగు చిత్ర సీమ తనవంతు సాయం అందిస్తోంది. చిరంజీవి, రామ్‌చరణ్, అల్లుఅర్జున్, రష్మిక మందన్నా, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగవంశీ తదితరులు ఇప్పటికే తమ గొప్ప మనసుని చాటుకున్నారు.

ప్రభాస్

ప్రకృతి మీద అవగాహన కల్పించే సింబా

అనసూయ, జగపతి బాబు ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'సింబా'. సంపత్ నంది టీం వర్క్స్, రాజ్ దాసరి ప్రొడక్షన్స్ బ్యానర్ల మీద సంపత్ నంది, దాసరి రాజేందర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మించారు. సంపత్ నంది అందించిన ఈ కథకు మురళీ మనోహర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రాన్ని ఈనెల 9న రిలీజ్ చేయబోతోన్నారు. ఈ సందర్భంగా బుధవారం నిర్మాత రాజేందర్ రెడ్డి మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు..



రాజేందర్‌రెడ్డి

- సంపత్ నంది ఇంత వరకు కమర్షియల్ కాన్సెప్ట్‌లు రాశారు. కానీ ఈ మూవీని సైఫై థ్రిల్లర్‌గా రాశారు. ఇంత వరకు ఇండియన్ స్క్రీన్ మీద ఇలాంటి కాన్సెప్ట్‌తో సినిమా రాలేదు. సెన్సార్ వాళ్లు కూడా అభినందించారు. సినిమాకు అవార్డులు కూడా వస్తాయని చెప్పారు. సంపత్ నంది వద్ద మురళీ మనోహర్ ఎన్నో చిత్రాలకు పని చేశారు. ఆయన లండన్‌లో ఫిల్మ్ స్కూల్‌లో ట్రైనింగ్ కూడా తీసుకున్నారు. అందుకే ఈ ప్రాజెక్ట్‌ను ఆయనకు ఇచ్చాం.
- జగపతిబాబుతో నాకు 25 ఏళ్ల నుంచి బంధం ఉంది. జగపతి బాబు ఇంట్లో పచ్చదనమే కనిపిస్తుంది. ఈ కథకు ఆయన ఎక్కువగా కనెక్ట్ అయ్యారు. ఎంతో డెడికేటెడ్‌గా పని చేశారు.
- ప్రస్తుతం మనం ఎలాంటి కాలుష్య వాతావరణంలో ఉన్నామో చెప్పాల్సిన పని లేదు. ప్రకృతి మీద అవగాహన, పర్యావరణ పరిరక్షణ అవసరం ఎంత ఉంది? అని ఇందులో చెప్పాం. కమర్షియల్ అంశాలను మేళవించి ఈ కథను చెప్పాం. రెండు వందల థియేటర్లలో 'సింబా'ను రిలీజ్ చేస్తున్నాం. ఈనెల 9న అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మా చిత్రాన్ని విడుదల చేస్తున్నాను.
- నేను ప్రకృతి ప్రేమికుడిని. గ్రీన్ ఛాలెంజ్ కార్యక్రమంలో నేనూ పాల్గొన్నాను. మా టీజర్ చూసి సంతోష్ కుమార్ టీం మమ్మల్ని పిలిచింది. ఆ టైంలో ఆ ప్రభుత్వం, అలాగే ఇప్పుడున్న ప్రభుత్వం కూడా మాకు సహకరిస్తోంది. సమాజ శ్రేయస్సు కోసం, సమాజానికి ఉపయోగపడే చిత్రాలే చేస్తాను.

నవచిత్రం

అత్యంత ప్రతిష్టాత్మకంగా..



నందమూరి బాలకృష్ణ 50 ఏళ్ల సినీ ప్రస్థానాన్ని పూర్తి చేసుకోవడం విశేషం. ఈ శుభతరుణంలో ఆయన స్వర్ణోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తెలుగు చలన చిత్ర పరిశ్రమ భారీగా సన్నాహాలు చేస్తోంది. సెప్టెంబర్ 1న జరగబోయే వేడుక వివరాలను వెల్లడించేందుకు బుధవారం ఎఫ్ఎన్‌సీసీలో కర్టన్ రైజర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందమూరి రామకృష్ణ, నందమూరి మోహనకృష్ణ సంయుక్తంగా స్వర్ణోత్సవ వేడుకల పోస్టర్‌ను లాంచ్ చేశారు.
దర్శక, నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, నిర్మాతలు చదలవాడ శ్రీనివాసరావు, కైకాల నాగేశ్వరరావు, దామోదర్ ప్రసాద్, ఫిల్మ్ ఛాంబర్ ప్రెసిడెంట్ భరత్ భూషణ్, సీ కల్యాణ్, దర్శక, నిర్మాత వైవీఎస్ చౌదరి, తుమ్మల ప్రసన్న కుమార్, ఫిల్మ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ అనిల్ కుమార్, డైరెక్టర్ బోయపాటి శ్రీను, డైరెక్టర్ కోదండరామిరెడ్డి, నటుడు మాదాల రవి, మా అసోసియేషన్ ట్రెజరర్ శివబాలాజీ తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు. రచయిత పరుచూరి గోపాలకృష్ణ మాట్లాడుతూ..'ఒకొక్క హీరోకు ఒక్కో బాడీ లాంగ్వేజ్ ఉంటుంది. అలా బాలయ్యకు డిఫరెంట్ బాడీ లాంగ్వేజ్ ఉంది. తొడకొట్టే డైలాగ్ బాలయ్యకే సూట్ అవుతుంది. మేము రాసిన ప్రతి సినిమా బాలయ్యకు సక్సెస్ అయింది. అన్ని అసోసియేషన్స్ కలుపుకుని బాలయ్య 50 ఏళ్ల వేడకను ప్రతిష్టాత్మక వేడుకగా, ప్రపంచానికి తెలిసేలా చేయాలని కోరుతున్నాను' అని చెప్పారు.

థియేటర్లలో చూడాల్సిన సినిమా

నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'. ఈ సినిమాకు యదు వంశీ దర్శకుడు. ఈ మూవీ ఈనెల 9న రాబోతోంది. ఈ నేపథ్యంలో బుధవారం దర్శకుడు యదు వంశీ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.



యదు వంశీ

- నేను ఓ ఇండీ ఫిల్మ్ తీశాను. ఆ చిత్రానికి మంచి పేరు వచ్చింది. మా ఊళ్లో జరిగే జాతరను బేస్ చేసుకుని ఈ కథ రాసుకున్నాను. ఇందులో ప్రతీ కుర్రాడి కథ కనిపిస్తుంది. అలాగే నా పర్సనల్ ఎక్స్‌పీరియెన్స్ కూడా ఉంది. ఇలాంటి కథలో తెలిసిన వాళ్లు నటించి ఉంటే.. వాళ్లకంటూ సపరేట్ బ్యాగేజ్ ఉండేది. ఇందులో ప్రతీ పాత్ర కూడా హీరోలానే ఉంటుంది. అందుకే అందరూ కొత్త వాళ్లతోనే ట్రై చేశాను. నాకు ఈ కథ మీద చాలా నమ్మకం ఉంది. రెగ్యులర్ పంథాలో వెళ్లకూడదనే ఉద్దేశంలో ఇలాంటి కథను ఎంచుకున్నాను. 2019లో కొంత రీసెర్చ్ చేశాను. జయప్రకాష్ నారాయణ, పవన్ కళ్యాణ్ కొన్ని మాటలు మాట్లాడారు. వాళ్లు మాట్లాడిన ఆ మాటల స్ఫూర్తితోనే కొన్ని సీన్లను రాసుకున్నాను. ఫ్రెండ్ షిప్, పొలిటికల్ అంశాలను కూడా ఇందులో జొప్పించాను.
- స్క్రీన్ మీద సినిమా ఎలా కనిపించాలనేది నిర్మాత నిహారికకి బాగా తెలుసు. దానికి ఏం కావాలో అన్నీ సమకూర్చారు. చెప్పింది చెప్పినట్టుగా తీసే ఫ్రీడం ఇచ్చారు. కేరళలో ఉన్నంత అందం కోనసీమలో ఉంది. ఆ అందాన్ని మరింత అందంగా చూపించాం. మా రాజు పెట్టిన లైటింగ్, చూపించిన విజువల్స్ అందరినీ ఆకట్టు కుంటున్నాయి. 90వ దశకంలోకి తీసుకెళ్లగలిగాం. అనుదీప్ పాటలు అందరినీ మెప్పించాయి.
- ఇందులో మదర్ సెంటిమెంట్ అందరినీ కదిలిస్తుంది. థియేటర్లో ఆ సీన్ చూస్తే కంట్లోంచి నీళ్లు వస్తాయి. మన ఊరు.. మన కుర్రోళ్లు.. మన ప్రేమ.. మన భావోద్వేగాలు.. అన్ని రకాల అంశాలతో ఉన్న ఎంటర్టైన్మెంట్‌ను అందిస్తాం. థియేటర్లో చూడాల్సిన సినిమా. థియేటర్లో కూర్చుంటే నిజంగా జాతరలో ఉండి సినిమాను చూసినట్టుగా అనిపిస్తుంది. నిజంగానే కొంత మందికి పూనకాలు వచ్చాయి. ఈ మూవీని థియేటర్లో చూస్తేనే ఆ ఫీల్ వస్తుంది.
- చిరంజీవి సినిమా చూసి అందరూ అద్భుతంగా నటించారని చెప్పడం, వరుణ్ తేజ్ కూడా సినిమా చూసి 11 మంది ఇరగ్గొట్టేశారని చెప్పడంతో చాలా సంతోషం కలిగింది. ప్రస్తుతం ఓ థ్రిల్లర్ కథ రాసుకుంటున్నాను.

వినోదాత్మకంగా స్వీటీ నాటీ క్రేజీ

త్రిగుణ్, శ్రీజిత ఘోష్ కాంబోలో అరుణ్ విజువల్స్ బ్యానర్ మీద ఆర్. అరుణ్ నిర్మించిన చిత్రం 'స్వీటీ నాటీ క్రేజీ'. రాజశేఖర్.జి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్ర పూజా కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పలువురు అతిథుల సమక్షంలో ఈ చిత్రాన్ని లాంఛ నంగా ప్రారంభించారు. త్రిగుణ్, శ్రీజిత ఘోష్, ఇనయ, రాధ, అలీ, రఘుబాబు, రవి ప్రముఖ పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్ర ముహూర్తపు సన్నివేశానికి అలీ క్లాప్ కొట్టగా, దామోదర ప్రసాద్ స్క్రిప్ట్ అందజేశారు. బెక్కెం వేణు గోపాల్ తొలి షాట్‌కు దర్శకత్వం వహించారు. హీరో త్రిగుణ్ మాట్లాడుతూ, 'టైటిల్‌కు తగ్గట్టుగా.. స్వీటీ, నాటీ, క్రేజీలా ఉంటాయి. నాకు ఇంత వరకు కామెడీ చిత్రాలు బాగా వర్కౌట్ అయ్యాయి. 'కథ'తో మొదలైన నా ప్రయాణంలో ఈ సినిమా ది బెస్ట్‌గా నిలుస్తుంది' అని అన్నారు. 'త్రిగుణ్ ద్విభాషా చిత్రంగా ఈ మూవీని చేస్తున్నారు. తెలుగులో నేను నటిస్తున్నాను. తమిళంలో నా పాత్రను రవి మరియ చేస్తున్నారు. ఈ చిత్రం మంచి సక్సెస్ సాధిస్తుందని నమ్ముతున్నాను' అని నటుడు రఘుబాబు చెప్పారు.
నటుడు రవి మరియ మాట్లాడుతూ, 'తమిళంలో నేను ఎన్నో చిత్రాల్లో నటించాను. దర్శకత్వం వహించాను. ఇప్పుడు ఈ చిత్రంలో నేను ఓ మంచి పాత్రను పోషిస్తున్నాను' అని తెలిపారు. నిర్మాత అరుణ్ మాట్లాడుతూ, 'మా సినిమా పూర్తి ఎంటర్టైన్మెంట్ ఓరియెంటెడ్‌గా ఉంటుంది.

వైవిధ్యమైన ప్రేమకథ

జీ2హెచ్ మీడియా పతాకంపై సంతోష్ కృష్ణ, వైష్ణవి కృష్ణ, సిజు మీనన్, ప్రధాన పాత్ర ధారులుగా పులుగు రామకృష్ణారెడ్డి దర్శకత్వంలో నిర్మాతలు రామకృష్ణారెడ్డి, శ్రీహరి రెడ్డి, కిరణ్ రెడ్డి నిర్మిస్తున్న ఎమోషనల్ ఎంటర్టైనర్ 'మన్మయి'. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్ర టీజర్ ఆవిష్కరణ బుధవారం ప్రసాద్ ల్యాబ్‌లో నిర్మాత రాజ్ కందుకూరి చేతుల మీదుగా జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆర్టిస్ట్ నాగ మహేష్, బాలీవుడ్ నటుడు కరెన్ సింగ్, నటులు జయంత్, ఆర్టిస్ట్ యోగి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ, 'ఈ సినిమాకి సంబంధించి కొన్ని స్టిల్స్ చూపించారు. బాగున్నాయనిపించింది. ఇక్కడకి వచ్చి టీజర్ చూశాక, మంచి కంటెంట్‌తో సినిమా చేస్తున్నట్లు అర్థమైంది. ఈ సినిమా ప్రేక్షకుల ఆదరణ పొందాలి' అని తెలిపారు.



సంతోష్ కృష్ణ, వైష్ణవి కృష్ణ

'ఇదొక ఎమోషనల్ లవ్ ఎంటర్‌టైనర్. ప్రేక్షకులకు ఒక మంచి అనుభూతిని పంచే సినిమా అవుతుంది' అని డైరెక్టర్ పులుగు రామకృష్ణారెడ్డి చెప్పారు. నిర్మాత శ్రీహరి రెడ్డి మాట్లాడుతూ, 'మంచి లవ్‌స్టోరీతో మిమ్మల్ని మా మూవీ ఆకట్టుకుంటుంది' అని అన్నారు.
మరో నిర్మాత కిరణ్ రెడ్డి మాట్లాడుతూ, 'మా మూవీ టీజర్ మీకు నచ్చిందనే ఆశిస్తున్నాను. సినిమాను కూడా ఆదరించాలని కోరుకుంటున్నా' అని తెలిపారు. హీరో సంతోష్ కృష్ణ మాట్లాడుతూ, 'మా మూవీ టీజర్‌ని స్క్రీన్ మీద మీరు చూసి, చప్పట్లు కొట్టగానే చాలా సంతోషంగా అనిపించింది. మీకు టీజర్ నచ్చిందంటే మా వర్క్ నచ్చిందనే భావిస్తున్నాం. ఇది ఒక ఎమోషనల్ మూవ్‌మెంట్ మా అందరికీ. మనసుకు హత్తుకునే మంచి లవ్‌స్టోరీతో మీ ముందుకు త్వరలోనే రాబోతున్నాం' అని అన్నారు.
'ఈ సినిమాలో అన్ని ఎమోషన్స్ ఉంటాయి. ఎమోషనల్ రోలర్ కోస్టర్ సినిమా అనుకోవచ్చు. ఈ చిత్రంలో నటించే అవకాశం ఇచ్చిన మా డైరెక్టర్, ప్రొడ్యూసర్స్‌కు థ్యాంక్స్' అని హీరోయిన్ వైష్ణవి కృష్ణ చెప్పారు.

Printed And Published By Nandayala Narsimha Reddy On Behalf Of Navatelangana Printers Private Limited, Printed At Nava Telangana Printers Private Limited Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State, Published At Navatelangana Printers Private Limited, Near Manair Hanuman Temple, Godavarikhani Bypass Road, Housing Board Colony, Karimnagar-505001, Telangana State. Editor : R.Sudha Bhaskar. TEL TEL/2015/60887.

జనగామ

చీటాకోడూర్ రిజర్వాయర్ లోకి నీటిని విడుదల చేయాలి : కొమ్మూరి

నవ తెలంగాణ - జనగామ కలెక్టరేట్

చీటాకోడూర్ రిజర్వాయర్ లోకి రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి గోదావరి జలాలను విడుదల చేయాలని మాజీ శాసన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బుధవారం అధికారులను కోరారు. జనగామ పట్టణ ప్రజలకు తాగునీటిని, పరిసర ప్రాంతాల వారికి సాగునీటిని అందించాలననే సదుద్దేశంతోనే వైయస్ రాజశే ఖర్‌రెడ్డి హయాంలో రిజర్వాయర్‌ను నిర్మించారని, వర్షపాతం తక్కువగా ఉండడంతో రిజర్వాయర్ లో నీటి మట్టం కొంత తగ్గిందని, ఆ మేరకు గోదావరి జలాలను విడుదల చేయాలని కోరారు. ప్రజలకు తాగునీటిని, సాగునీటినీ అందించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం వహిం చదని, ప్రభుత్వం రైతు పక్షపాతి అని, ప్రజా శ్రేయస్సు కొరకు అనునిత్యం కషి చేస్తుందన్నారు. అధికారులతో ఇప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ రిజర్వాయర్లోకి నీరు వదిలేలా కృషి చేస్తామని చెప్పారు.



ఉపాధి అవకాశాలు కల్పించాలి

పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య

నవతెలంగాణ-పాలకుర్తి

మరమగాల కార్మికులకు బతుకమ్మ చీరల తయారీకి బదులు ఉపాధి అవకాశాలు కల్పించి మరమగ్గాల కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకో వాలని పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మాచర్ల సారయ్య కోరారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సారయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. తెలంగాణలోని పద్మశాలి చేనేత మరమగ్గాల కార్మికులకు ప్రభుత్వం త్రిఫ్ట్ ఫండ్‌ను కొనసాగించాలని కోరారు. ఈనెల 18న రాష్ట్ర పద్మశాలి అధ్యక్షుడి ప్రత్యక్ష ఎన్నికల్లో పాల్గొనాలని కోరారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్ల నర్సింహులు విగ్రహాన్ని నవంబర్ ఐదున పాలకుర్తిలో ప్రతిష్టిస్తామని తెలిపారు. చేనేత కార్మికులతో పాటు మరమగ్గాల కార్మికులకు ప్రభుత్వం ఎలాంటి వడ్డీ లేకుండా రుణాలు మంజూరు చేయాలని కోరారు. నేటికీ చేనేత కార్మికులు మరమగ్గాల కార్మికుల జీవన విధానం అగమ్య గోచరంగా ఉందని, అర్హులైన పేదలను గుర్తించేం దుకు ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు దేవసాని కపాకర్ , సంఘం మండల కార్యదర్శి పెనుగొండ రమేష్, కోశాధికారి కూరపాటి సుదర్శన్,తొర్రూరు మాజీ ఎంపీటీసీ చిదురాల ధనుం జయ, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి భైరు భార్గవ్, తెలంగాణ పద్మశాలి విద్యార్థి సంఘం అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్ ,రాపోలు తిరుపతి, శ్రీరామ్ సుధాకర్,పెనుగొండ కిష్టయ్య, వల్లాల సోమనారాయణ, బిర్రు సోమేశ్వర్,పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు చిలుకమారి వెంటేశ్వర్లు, పెనుగొండ వెంకటేశ్వర్లు, చిదూరాల మార్కండేయ,బమ్మెర గ్రామ అధ్యక్షులు దేవసాని నరేష్, తదితరులు పాల్గొన్నారు.



చేనేత సహకార సంఘం గూడూరు అధ్యక్షుడు కృష్ణమూర్తికి బాపూజీ పురస్కారం

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ చేనేత దినోత్సవాన్ని పురస్కరిం చుకొని మండలంలోని గూడూరు చేనేత సహ కార సంఘం సొసైటీ చైర్మన్ రచ్చ కృష్ణమూర్తికి కొండ లక్ష్మణ్ బాపూజీ పురస్కారాన్ని బుధవారం హైదరాబాద్ నక్లెస్ రోడ్ లో రాష్ట్ర వ్యవసాయ, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అందజేశారు. కష్ణమూర్తి సొసైటీ అధ్యక్షుడిగా పనిచేస్తూ చేనేత వత్తిలో ప్రతిభను కనబరచడంతో కొండ లక్ష్మణ్ బాపూజీ పురస్కారానికి ఎంపిక కావడం పట్ల సొసైటీ పరిధిలోని పద్మశాలీలు హర్షం వ్యక్తం చేసి అభినం దించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చేనేత కమిషనర్ శైలజ రామయ్య, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ చైర్ పర్సన్ గుండు సుధారాణి, ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు, జనగామ జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి పి. చౌడేశ్వరి, క్లస్టర్ అధికారి సత్తయ్య తదితరులు ఉన్నారు.



జీపీ ఉద్యోగుల సమ్మె నోటీస్...

నవతెలంగాణ-బచ్చన్నపేట

జీపీ ఉద్యోగులు తమ డిమాండ్‌లు నెరవేర్యాలని కోరుతూ చేపట్టే ఒక రోజు సమ్మె నోటీసును మండల అభివృద్ధి అధికారి కృష్ణమూర్తికి బుధవారం అందించారు. మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న ఉద్యోగులు సమ్మె నోటీసులు అందించారు. కాళ్ల ప్రభాకర్, శ్రీను తదితరులు ఉన్నారు.

చేవెళ్ల డిక్లరేషన్‌ను అమలు చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి

చేవెళ్ల డిక్లరేషన్ను కాంగ్రెస్ పార్టీ అమలు చేసి దళితులకు న్యాయం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు దుంపల సంపత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేవెళ్ల డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం తహసిల్దార్ శ్రీనివాస్ కు బిజెపి మాజీ మండల అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, దళిత మోర్చా మండల అధ్యక్షుడు కొడిశాల యాదగిరి తో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం 750 కోట్లు కేటాయించాలని అన్నారు. దళితుల గహ నిర్మాణానికి ఐదు లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్,సీనియర్ నాయకులు కడుదుల నిరంజన్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, బీజేవైఎం పూజారి మహేష్,మండల ఉపాధ్యక్షులు బోనగిరి శీను, మండల కార్యదర్శి గనగన రాజు, పిట్టల సైదులు, గుగ్గిళ్ళ సురేష్ , జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు సమ్మయ్య చారి, తదితరులు పాల్గొన్నారు.

చెక్ డ్యాం వద్ద ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

నవతెలంగాణ- దంతాలపల్లి

మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని లక్ష్మీపురం, దొనకొండ శివారు ప్రాంతంలో పాలేరు వాగు చెక్ డ్యాం వద్ద కాలు జారి పడి వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై పి రాజు పేర్కొన్నారు. ఎస్సై, గ్రామస్తుల సమాచారం మేరకు లక్ష్మీపురం గ్రామా నికి చెందిన దోరపల్లి పెంటయ్య(55) సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం లోని పొలుమల్ల గ్రామంలో ఫంక్షన్ కి వెళ్లి వారి బంధువుల సాయంతో ద్విచక్ర వాహనంపై మద్దిరాల వరకు వచ్చాడు. అక్కడి నుండి కాలిబాటగా నడుచుకుంటూ వస్తున్న క్రమంలో దొనకొండ గ్రామ శివారు పాలేరు వాగు వద్ద ఉన్న చెక్ డ్యాం పై నడుచుకుంటూ వెళ్తున్నాడు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారిపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు ఎస్సై తన సిబ్బందితో ఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

చినుకులు పడితే చిత్తడే...

పనుల ప్రారంభంలో అధికారుల విఫలం

నవతెలంగాణ-నెల్లికుదురు

చిన్నపాటి చినుకులకే రోడ్లు చిత్తడిగా మారి బురదమయమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో శనగకుంట నుండి మేచరాజుపల్లికి కునాయికుంట నుండి మెయిన్ రోడ్డు వరకు, శత్రు తండా నుండి మెయిన్ రోడ్ వరకు రోడ్డు బురద మయంగా మారింది.



మండలంలోని సౌల తండా గ్రామపంచాయతీ శివారు శనిగకుంట తండాలో 250 మంది జనాభా ఉంది. చదువుల నిమిత్తం, వ్యవసాయ రంగ పరిక రాల కొనుగోలు చేసేందుకు, వారి జీవనోపాధి పొందేందుకు ఇతర పనులకు శనిగకుంటా నుండి మేచరాజు పెళ్ళికి నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కానీ, శనిగకుంట సోలార్ పంప్ సెట్ నుండి అడవి లోకి వెళ్లి సుమారు 2.5కిలోమీటర్ల మేర మేచరాజు పల్లి తూర్పు చెరువు కట్ట వరకు బీటీ రోడ్డు లేక అనేక అవస్థలు పడుతున్నారు. మేచరాజుపల్లి గ్రామంలోని తూర్పు చెరువు కట్ట చివర నుండి శనిగకుంట తండా కు వెళ్లే రహదారి ఇటీవల కురిసిన వర్షాలతో అడుగు తీసి అడుగు పెట్టకుండా అధ్వానంగా తయారైందని ప్రజలు వాపోతునానరు. అడవికి వెళ్లే దారి కూడా ఇదే కావడంతో గొర్రెలు, జీవాలు, గ్రామ డంపింగ్ యార్డ్‌కు వెళ్లాలన్నా ఇబ్బందులు తలెత్తుతున్నాయి. తక్షణమే అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మ త్తులు చేసి సమస్యలు పరిష్కరించాలని, బీటీ రోడ్డు మంజూరు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు మండలంలోని రతిరాంతండ గ్రామ శివారు కునాయికుంట తండాలో సుమారు 200 జనాభా ఉంటుంది. గ్రామ మెయిన్ రోడ్డుకు రావడానికి సుమారు కిలోమీటర్ దూరం ఉంటుంది. సుమారు 8 నెలలు క్రితం రోడ్డు పనులకు శంకుస్థాపన 80 లక్షలతో మంజూరు చేశారు, కానీ నేటి వరకు ప్రారంభించలేదు. ఈ రోడ్డు వేయడానికి రోడ్డు కి ఇరువైపులా జేసీబీతో మట్టి తీసి రోడ్డుపై పోశారు బీటీ రోడ్డు వేయకపోవడంతో వర్షాకాలంలో చినుకు పడితే బురదమయంగా మారి ఇబ్బందులు తెలుత్తుతున్నాయి. రోడ్డు పనులను శంకుస్థాపన చేసినప్పటికీ ఐటీడీఏ అధికారులు, కాంట్రాక్టర్ ఇప్పటి వరకు రోడ్డు పనులు పూర్తి చేయలేదని బురదమయమైన రోడ్డుపై తండావాసులు నాటు వేసి నిరసన తెలిపారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు రోడ్డు పనులు పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు .

చత్రు తండకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

మండలంలోని జామ తండా శివారు ఛత్రు తండా నుండి చర్ల లక్ష్మి తండా మీదుగా రైస్ మిల్లు మెయిన్ రోడ్డుకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి. మండల కేంద్రం లేదా జిల్లా కేంద్రానికి గ్రామస్తులు రోజువారీగా వెళ్తారు. బీటీ రోడ్డు సుమారు సంవత్సర క్రితం నిధులు మంజూరు చేశారు. కానీ, పనులను ఇప్పటివరకు కూడా ప్రారంభించ లేదు ఇప్పటికైనా సంబంధిత అధికారుల స్పందించి మంజూరైన రోడ్డు పనులను ప్రారంభించి సమస్యను పరిష్కరించాలి.

- గుగులోతు మదన్‌లాల్, మాజీ ఎంపీటీసీ రతిరంతండా

పనులు పూర్తి చేయాలి

మండలంలోని జామ తండ శివారు చత్రుతండకు గత ప్రభుత్వం హయంలో రైస్ మిల్లు నుంచి శత్రు తండా వరకు సుమారు ఒక కిలోమీటర్ పనులకు శంకుస్థాపన చేసినా పనులను పూర్తి చేయలేదు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. అధికారులు స్పందించి రోడ్డు పనులను పూర్తి చేయాలి.

-శేఖర్, చత్రుత్ తండావాసి

జ్వర పీడితులకు పాలు, పండ్లు పంపిణీ



నవతెలంగాణ-గార్ల

జ్వరాలు,సీజనల్ వ్యాధులతో ఇబ్బందులు పడుతూ స్థానిక ప్రభుత్వ హాస్పిటల్చికిత్స పొందుతున్న రోగులకు డాక్టర్ హన్మంతరావు చేతుల మీదుగా నేషనల్ మెడికల్ షాపు యజమాని, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ హతిరాం నాయక్ ఆధ్వర్యంలో బుధవారం పాలు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా హతిరాం మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, వైద్యుల సూచనల మేరకు మందులను వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రథమ చికిత్స కేంద్రాలు, ల్యాబ్ నిర్వహకులు చంద్రశేఖర్, ఉపేందర్, శ్రీనివాస్, హరీష్,సిహెచ్ వీరాచారి,సాత్విక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జన వికాస సంస్థ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ- దంతాలపల్లి

మండలంలోని ఆగపేట, నిదానపురం, గ్రామంలో జన వికాస సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మెడికేర్ మల్టీ స్పెషాలిటీ తొర్రూరు వారి సౌజన్యంతో వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఆయా గ్రామంలోని 198 మంది రోగులకు సీజనల్ వ్యాధుల, షుగర్ వ్యాధుల పరీక్షలు నిర్వహించి,ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిసరాల పరిశుభ్రత ను పాటించి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్(ఎండి), కిరణ్, కవిత, సందీప్, జన వికాస సెంటర్ మేనేజర్ కందుకూరి సుకన్య, శోభారాణి, యాగలక్ష్మి, విలేజ్ లీడర్లు యాకాంత, మౌనిక, నిర్మల, యాగలక్ష్మి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం కోసం ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చేయుత

నవతెలంగాణ- ఇనుగుర్తి

ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన కొనతం రామ నరసయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర మెరుగైన చికిత్స అందించేందుకు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 2,50,000 ఇప్పించారు. ఎంపీ రవిచంద్ర తన స్వగ్రామం ఇనుగుర్తికు చెందిన నిరుపేద రామ నర్సయ్య అనారోగ్యానికి గురై నిమ్స్ ఆసుపత్రిలో చేరినట్లు కుటుంబ సభ్యులు తెలపడంతో స్పందించి సిపిఆర్ఎఫ్ అధికారులకు సిఫార్సు చేసి రూ.2.50లక్షలు ఎల్ఓసి మంజూరు చేయిం చారు. ఇందుకు సంబం7 ధించిన పత్రాన్ని ఎంపీ రవిచంద్ర తన పిఏ ధనుంజయ్ ద్వారా ఆమె కుమారుడు వెంకటేశ్వర్లు అందించడం జరిగిందని తెలిపారు. ధనుంజయ్ నిమ్స్ ఆస్పత్రి, రైతులతో మాట్లాడి రామ నరసయ్య కు వెంటనే మెరుగైన వైద్యం అందిం చాలని కోరారు.

రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ పెద్దవంగర:

మండలంలోని పలు తండాలను నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్లెక్సీ లకు గిరిజన నాయకులు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో పాలాభిషేకం చేశారు. మండలంలోని కంద్య తండా, వంపు తండా, బొత్తల తండా, టిక్యా తండా, జయరామ్ తండా, రామోజీ తండాలను నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే పరమావధి కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మండలంలో ఆరు తండాలను నూతన గ్రామ పంచాయ తీలుగా ఏర్పాటు చేయడం పట్ల సీఎం, ఎమ్మెల్యే ఝాన్సీ రెడ్డి లకు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పూర్ణచందర్, రంగు మురళి, అనపురం శ్రీనివాస్, గద్దల ఉప్పలయ్య, దాసరి శ్రీనివాస్, ఎండీ జాను, సీతారాం నాయక్, బానోత్ గోపాల్, రవీందర్ రెడ్డి, లింగమూర్తి, ఎరుకలి సమ్మయ్య, బండారి వెంకన్న, ఉపేందర్, వినోద్, సోమన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలపై దాడులను అరికట్టాలి

నవతెలంగాణ-గార్ల

ఆదివాసులపై జరుగుతున్న దాడులను అరికడుతూ వారి సమస్యల పరిష్కారం ప్రభుత్వం కషి చేయాలని ఏఐటిఎఫ్ జాతీయ ట్రైబల్ ఫోరం రాష్ట్ర నాయకులు జి.సక్రు డిమాండ్ చేశారు.ఆగస్టు 9న ఆదివాసుల పోరాట దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివాసీ లపై జరుగుతున్న దాడు లను గురించి మండలంలోని చిన్న కిస్టాపురం, నగరం తదితర గ్రామాల్లో బుధ వారం ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ లు నివాసం ఉంటున్న అడవిలో ఉన్న 42 రకాల ఖనిజ సంపద అత్యంత విలువైనవని, అంతర్జాతీయ మార్కెట్లో కోట్ల ధర పలుకుతుందని ఖనిజ సంపదను యావత్తు కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టేందుకు కేంద్ర ప్రభు త్వం కుట్రలు చేస్తుందని చెప్పారు. ఈ దోపిడీకి వ్యతిరేఖంగా ఆదివాసీ లు చేస్తున్న పోరాటాన్ని అణిచివేతకు కార్పొరేట్ శక్తులు పార్లమెంటరీ హిందూత్వ శక్తులు, నియంతత్వ పాలకులు ఆది వాసులను ఊచకోత కోసేందుకు వెనకడం లేదని వెంటనే ఆ దాడులను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆగస్టు 9న ఇల్లందు, గార్ల,గూడూరు మండల కేంద్రాలలో సద స్సులు, ర్యాలీలు నిర్వహించడంతోపాటు, కొమరం భీమ్ విగ్రహాలకు నివాళులు అర్పించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శేషయ్య, లక్ష్మీనారాయణ, కిషన్, రవి, మంగయ్య తదితరులు పాల్గొన్నారు.


తండాలు గ్రామ పంచాయతీల ఘనత కేసీఆర్‌దే....

మాజీ ఎంపీపీ గూగులోతు అరుణ రాంబాబు

నవతెలంగాణ - మరిపెడ

తండాలలో గ్రామపంచాయతీలుగా గుర్తించి వాటి అభివద్ధి కోసం కషి చేసింది మాజీ సీఎం కేసీఆర్ నాని మరిపెడ మాజీ ఎంపీపీ గూగులోత్ అరుణ రాంబాబు అన్నారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడమండలంలోనీ తండాలు నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పడిన సందర్భంగా వారు మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టూ రూప్సింగ్ తండ,రేఖ్య తండ, ఎల్లారి గూడెం ,అజ్మీరతండాల,ను నూతన గ్రామపంచాయతీల ఏర్పా టుకు మాజీ సిఎం కేసీఆర్,మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ కషి ద్వారానే ఏర్పాటు అయిందని అరుణా రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా వారికి కతజ్ఞతలు తెలిపారు. అనంతరం అరుణ రాంబాబులు మాట్లాడుతూగడిచిన ఐదేళ్ల కాలంలో గ్రామాల,తండల అభివద్ధి, ప్రజలకు ఎమ్మెల్యేగా రెడ్య నాయక్, అందించిన సంక్షేమ ఫలాలు,చేసిన సేవలు మరువలేనివి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక గిరిజన తండాలను, గ్రామ పంచాయతీలు అయ్యాయని, దీంతో స్థానిక యువకులు ప్రజలు సర్పంచులు ప్రజా ప్రతినిధులుగా అయ్యే అవకాశం లభించిందని, దీంతో తండాలను గ్రామ పంచాయతీలుగా ఎంతో అభివద్ధి చేసుకోవడానికి దోహదపడుతుందని వారు తెలిపారు.

మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ తనిఖీ



నవతెలంగాణ-నెల్లికుదురు

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల లోని బాలికల హాస్టల్లో తనిఖీ నిర్వహించినట్లు మండల ప్రత్యేక అధికారి మరియాన్న తెలిపారు. బుధవారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి హాస్టల్ వార్డెన్ అనిత తో కలిసి పరిశీలించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొన్నిచోట్ల ట్యూబ్ లైట్లు పెట్టించాలని, అక్కడక్కడ మరమ్మతులు ఉన్నాయని, చేపట్టాలని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని పెట్టాలని సూచించారు అనంతరం బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో అంగన్వాడి సెంటర్ ను, డ్రైనేజీలను పరిశీలించి తగు సూచనలు చేశారు. రైతుల వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి పరిశీలించి నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని అన్నారు. అవసరమైతే వ్యవసాయ శాఖ అధికారుల సలహా సూచనలు తెలుసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి బాలికల హాస్టల్ వార్డెన్ అనిత పంచాయతీ కార్యదర్శి అశ్విని హెడ్ కొక్కు మద్ది చంద్రకళ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

మరిపెడలో మరో నాలుగు పంచాయతీలు ఏర్పాట్లు..!

నవతెలంగాణ- మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని మరో నాలుగు తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గెజిటియు జారీ చేస్తూ జిల్లా మండలాలకు ఉత్తర్వులను మంజూరు చేసింది. బుధవారం ఈ మేరకు జిల్లా పంచాయతీరాజ్ శాఖ అధికారి హరిప్రసాద్ ఆదేశాల మేరకు ఉత్తర్వులను మండలాలకు అందినట్లు మరిపెడ ఎంపీడీవో పి విజయ, ఎంపీఓ ధారావత్ సొమ్ల నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ మరిపెడ మండలంలో ఇప్పటికే 44 గ్రామపంచాయతీలు ఉండగా మరో నాలుగు తండాలను గ్రామపంచాయతీగా గుర్తించి నట్లుగా ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసినట్లు తెలిపారు.

మరిపెడ మండలంలోని చింతలగడ్డ తండ గ్రామపంచాయతీ నుండి (రూప్సింగ్ తండా), నీలికుర్తి గ్రామపంచాయతీ నుండి (రేఖ్యా తండా), బీచు రాజు పల్లి గ్రామపంచాయతీ నుండి (ఎల్లారిగూడెం), వీరారం గ్రామపంచాయతీ నుండి (అజ్మీర తండా), తండాలను వేరు చేస్తూ ప్రత్యేక జిపిలుగా నూతనగ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసింది. ఇప్పటికే మండలంలో 44 గ్రామపంచాయతీలు ఉండగా మరో 4 నూతన గ్రామ పంచాయతీలు ఏర్పాటు కావడంతో మండలంలో గ్రామ పంచాయతీల సంఖ్య 48 చేరిందని వారు తెలిపారు.


బోడతండ-జర్పులతండా గ్రామపంచాయతీలు ఎందుకు కాలేదు ?

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని బీచ్ రాజు పల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న జర్పుల తండా 2011 జనాభా లెక్కల ప్రకారం ఓటర్లు 582 మంది ఉండగా, జనాభా 750 మంది ఉన్నట్లు తెలిసింది. ఈ తండాలో 210 నివాస గహాలు ఉన్నట్లు సమాచారం. 100శాతం గిరిజన జనాభా కలిగిన తండాగా ఉంది. అట్లాగే ఉల్లేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో బోడతండ 2011 లెక్కల ప్రకారం గా ఓటర్లు 230మంది, జనాభా 550 పైగా ఉన్నట్లు సమాచారం.

ఈ రెండు గ్రామపంచాయతీలకు 100శాతం గిరిజన జనాభా కలిగి ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాట్లు కావడానికి అవకాశాలు ఉన్నాయి. ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు కాకుండా ఎందుకు ఆగినట్లు అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత ఎన్నికల్లో ఈ తండాల ను ప్రత్యేక గ్రామపంచాయతీల ప్రత్యేక ఆందోళనలు కొనసాగగా, అసెంబ్లీ ఎన్నికల్లో ఈ తండాలను గ్రామపంచాయతీలుగా చేస్తామని ప్రక టించిన నేతల మాటలు ఏమైనట్లుని తండాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి మా తండాలను ప్రత్యేక గ్రామపం చాయతీలుగా ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కష్టపడి చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలి

నెల్లికుదురు ఎస్సై చిర్ర రమేష్ బాబు



నవతెలంగాణ నెల్లికుదురు

ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నంత స్థాయికి ఎదగాలని ఎస్సై చిర్రా రమేష్ బాబు అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డితో కలిసి బుధవారం విద్యార్థులకు 100 డైల్ సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 10/10 జీపిఎ సాధించి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు ప్రతి విద్యార్థి కృషి చేయాలని అన్నారు. సెల్ఫోన్ ఉపయోగకరమైన వాటిని మాత్రమే చూడాలని అన్నారు. ఎవరైనా మీకు డబ్బులు పంపిస్తాం, జాబు వస్తుంది, మీ ఐడి వివరాలు చెప్పండి అని ఎవరైనా అడిగితే చెప్పొద్దని, ఓటీపీలు చెప్పకుండా జాగ్రత్తగా ఉండాలని అన్నారు. అమ్మాయిలను ఎవరైనా ఇబ్బందులు పెడితే 100 నెంబర్‌కి కాల్ చేసినట్లయితే పోలీస్ సిబ్బంది సహాయపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి ఏఎస్ఐలు యాకన్న వెంకటరెడ్డి కానిస్టేబుల్ శిరీష విద్యార్థులు ఉన్నారు.

నవతెలంగాణ 9
జయశంకర్ భూపాలపల్లి
గురువారం ఆగస్టు 08, 2024 www.navatelangana.com

ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

అధ్యక్షునిగా రత్న సమ్మయ్య ఎన్నిక

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండలంలోని బ్రాహ్మణ పెల్లి గ్రామ ఆలిండియా అంబేద్కర్ సంఘం గ్రామ కమిటీని మండల అధ్యక్షుడు మెరుగు లక్ష్మణ్ ఆధ్వర్యంలో బుధవారం అంబేద్కర్ ఆల్ ఇండియా యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి లింగాల రామయ్య అధ్యక్షతన ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రత్న సమ్మయ్య, ఉపాధ్యక్షునిగా బంధు రమేష్ ప్రధాన కార్యదర్శిగా అంబాల దేవేందర్, సహాయ కార్యదర్శిగా సుంకరి శ్రీనివాస్, కోశాధికారిగా దయ్యం మల్లయ్య .ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పేట దేవేందర్, కార్యవర్గ సభ్యులుగా శీలం వెంకటస్వామి, బొందిలి వెంకటిపేట అంకయ్య, బందు మహేష్, మాడపు కిషన్, మల్లోజి వెంకన్న, బందు రామయ్య, శ్యామణి, నరేష్, శీలం, అశోక్, శామని రవీందర్, ముడువు రాజయ్య, పేట రాజు అంబాల పోచయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షుడు రత్న సమ్మయ్య మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవిని ఇచ్చిన పెద్దలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని కమిటీ సభ్యుల సలహాలు సూచనలతో అభివృద్ధికి పాటుపడతానన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ ఆలిండియా సంఘం ప్రధాన కార్యదర్శి మోటం వెంకటేశ్వర్లు తో పాటు తలువురు పాల్గొన్నారు.

నిరుపేద మహిళలకు అండగా.. ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్..



నిరుపేద ముస్లిం మహిళకు ఉచితంగా కుట్టు మిషన్ అందజేత

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి జయశంకర్ ఫౌండేషన్ అండగా ఉంటుందని ఫౌండేషన్ చైర్మన్ ఆయిల్ మారుతి తెలిపారు. బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన నిరుపేద (ముస్లిం మహిళ) మహమ్మద్ ఖైరున్ చిన్న వయసులోనే భర్తను కోల్పోయింది. తనకు ఒక చిన్న పాప ఉంది. చిన్నతనంలోనే భర్తను కోల్పోవడంతో నిరుపేద కుటుంబం కావడంతో అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ వారిని కుట్టుమిషన్ అందించాలని కోరగా తక్షణమే స్పందించిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి నిరుపేద ముస్లిం మహిళకు ఉపాధి కల్పనకై (9వేల) రూపాయల కుట్టు మిషన్ కొనుగోలు కుట్టుమిషన్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి సార్ చేతుల మీదుగా ఆ నిరుపేద ముస్లిం మహిళకు ఉచితంగా పంపిణీ చేశారు. కూతురు, విద్య వసతులు జయశంకర్ ఫౌండేషన్ ద్వారా ఉచితంగా కల్పిస్తామని భరోసా కల్పించారు. జయరాం రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమానికి భాగస్వామ్యులను చేసిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి. సభ్యులను అభినందించారు భవిష్యత్తులో ఫౌండేషన్ సేవలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాలని కొనియాడారు. ఈకార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి రామచందర్‌రావు, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ బల్ల మహేందర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ ఫజిల్, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఇర్ఫాన్, మజీద్ వైస్ ప్రెసిడెంట్ మహమ్మద్ హబీబ్, మైనార్టీ నాయకులు మహమ్మద్ షబ్బీర్ ఖాన్, ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, చింతకింది రాజు, బోనాల మధు, నేర్పాటి అశోక్, ఆఫ్రోజ్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

జంగేడు కాశీంపల్లిలో వారంతపు సంతలను బహిరంగ వేలం వేయాలి

ధర్మ సమాజ్ పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరు రవీందర్

నవతెలంగాణ - భూపాలపల్లి టౌన్



జంగేడు జంగేడు కాశీంపల్లె జరిగే వారాంతపు సంతను బహిరంగ వేలం వేయాలని ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొంతమంది ప్రజా ప్రతినిధులు , అధికారులు, ఒక గుత్తేదారు ఏకమై అంగడిలను వేలం వేయకుండా తక్కువ ధరకు కొనసాగించడానికి ప్రయత్నిస్తున్నారని, ఇది దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. అధికారులు, గుత్తేదారులు ఏకమై తక్కువ ధరకు చేజిక్కుంచుకుంటే, మున్సిపాలిటీ ఆదాయానికి భారీస్థాయిలో గండి పడుతుందని మున్సిపాలిటీ ఆర్థికంగా నష్ట పోవాల్సి వస్తుందని, తక్షణమే అంగడిలను బహిరంగ వేలం వేసి, మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పందించి ఈ మూడు సంతలైనా జంగేడు, కాశీంపల్లి, భూపాలపల్లి వారంతా సంతలను బహిరంగ వేలం వేసెలా చర్యలు తీసుకోవాలని, సంతలో ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో ధర్మసమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొజ్జ పెల్లి మహర్షి, జిల్లా నాయకులు బండారి దశరథం, బండారి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు లు పాల్గొన్నారు.

ముర్రుపాలు రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తాయి..







తాడిచెర్లలో తల్లిపాల వారోత్సవాలు

నవతెలంగాణ-మల్హర్ రావు

తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్లలో అంగన్ వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు అంగన్ వాడి టీచర్లు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. తల్లి పాల ప్రాముఖ్యతపై వివరించారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టిస్తే రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయన్నారు. బిడ్డకు తల్లిపాలే సురక్షితంగా, పుష్టికరంగా అన్ని రకాల పోషకాలు అందుతాయన్నారు. పుట్టిన బిడ్డకు 6 నెలల వరకు తల్లి పాలు తప్ప వేరే ఇతర ద్రవపదార్థాలు ఇవ్వరాదన్నారు. అనంతరం డబ్బా పాలు వద్దు...అమ్మ పాలు ముద్దు అనే నినాదంతో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు అరుణ, జయప్రద, వెంకటమ్మ నారమ్మ,, ఆయాలు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్:

మహాదేవపూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో కాళేశ్వరం లో బుధవారం తల్లి పాల వారోత్సవంలోతల్లి పాల ప్రాముఖ్యత, అపోహలు, వాస్తవాల గురించి గర్భవతులకు, బాలింత లకుడాక్టర్ సుస్మిత వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిణి, పీహెచ్ఎస్ నీరజ, అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశాలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్:

తల్లిపాల ప్రాముఖ్యత గురించి సిడిపిఓ రాధిక అవగాహన కల్పించారు. మహదేవపూర్ మండల కేంద్రంలోని నాలుగవ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో సమగ్ర శిశువు అభివృద్ధి ప్రాజెక్ట్ అధికారిని రాధిక ముఖ్యఅతిథిగా పాల్గొని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాధిక మాట్లాడుతూ ఈ ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు 1 ఆగస్టు నుండ 7వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని గర్భిణీ స్త్రీలు తప్పని సరిగా ప్రసవం, (డెలివరీ) అయిన వెంటనే ఒక గంటలోపు బిడ్డకు తప్పనిసరిగా ముర్రుపాలను పట్టించాలని ఆ పాలు ఎంతో బలవర్ధకమైన ఆహారం అని తప్పనిసరిగా తల్లులు తమ బిడ్డల ఆరోగ్యం కొరకు తప్పనిసరి ముర్రుపాలను పట్టించి బిడ్డల ఆరోగ్యాన్ని కాపాడాలని గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నాగరాణి. శివ రాణి. రమాదేవి అంగన్‌శాడీ టీచర్లు సునీత, సత్యవాణి, సుజాత, నగలతా, ఫర్జానా, సుశీల, అంగన్‌వాడీ ఆయాలు పిల్లల తల్లులు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

వర్గీకరణ ను వ్యతిరేకించే వారు బహుజన వ్యతిరేకులే

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహాదేవపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. సుదీర్ఘ పోరాటంలో మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలు ఎస్సీ, ఎస్టీలో ఉండే ఉప కులాలు తీవ్రంగా నష్ట పోతున్నాయని మూడు దశాబ్దాల నుండి పోరాటం చేస్తే ఆ పోరాట ఫలితమే వర్గీకరణ సుప్రీంకోర్టు సుదీర్ఘ ఆలోచన వాదనలు చేసి ఆ తీర్పు ఇస్తే ఆ తీర్పును వ్యతిరేకించిన మాయావతి తమ తీరును మార్చుకొని సమన్యాయం కోసం పనిచేసిన అంబేద్కర్ కాన్షిరాం విధానాన్ని నువ్వు వ్యతిరేకించినట్లు కాదా, మీరు అంబేద్కర్ సిద్ధాంతాన్ని తుంగలో తొక్కడం సబబు కాదని ఎస్సీల్లో ఉండే అన్ని కులాలకు సమా న్యాయం జరిగే విధంగా ఆలోచన ఉండాలి అది అంబేద్కర్ విధానం ఇలాంటి సరి అయిన పద్ధతి కాదని హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత నాయకులు జక్కయ్య మాట్లాడుతూ వర్గీకరణ వ్యతిరేక కుట్రలను ఉపేక్షించేది లేదని అంబేద్కర్ యొక్క ఆలోచన విధానం అమలు చేయాలని ఇలాంటి సంఘటనలు సబబు కాదని తక్షణమే తెలుగు రెండు రాష్ట్రాలు వర్గీ కరణలు తేవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్లబుగ ధర్మయ్య గట్టయ్య చాకినరపు తారాచంద్ చింతకుంట్ల సదానందం బెల్లంపల్లి ప్రవీణ్ లింగాల సాగర్ చింతకుంట్ల రాము లింగాల సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రానికి చెందిన కట్ట వేణు ప్రసాద్ అనారోగ్యంతో మృతిచెందగా మృతుడి కుటుంబాన్ని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావుబుధవారం ప్రమర్శించారు మృతుడి చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు, ఆయన మరణం బాధాకరమని మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు.



గుత్తికోయలగూడెంలో వైద్య పరీక్షలు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ చల్ల మధుసూదన్ గారి ఆదేశాల మేరకు ఎన్ సి వి బి డి సి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపల్లి డి డి ఓ డాక్టర్ మౌనిక అదేశానుసారంగా పలిమెల ఆరోగ్య ఉప కేంద్రం వైద్యులు డాక్టర్ రఘురామన్ అధ్యక్షతన పలిమెల గ్రామానికి సమీపంలో చత్తీస్గడ్ నుండి వలస వచ్చి నూతనంగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న అటువంటి గుత్తి కోయల గూడెం ను సందర్శించారు. గత మూడు రోజులుగా ఈ గూడెంలో సందర్శించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంబటిపల్లి వైద్య ఆరోగ్య సిబ్బంది వీరి నుండి జ్వర పిడుతులకు రక్తనమునాలు, అలాగే రక్త శాతము తెలుసుకోవడానికి థైరాయిడ్ లాంటివి వివిధ రకాల పరీక్షల కోసం వీరి నుండి శాంపిల్స్ తీసుకొని జిల్లా కేంద్రంలోని హబ్బు ల్యాబ్ కు పంపించారు. . ఇందులో భాగంగా తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని బాలింతలకు తల్లులకు తల్లిపాల పౌష్టిక విలువలను గూర్చి వాళ్లకు వివరించి పిల్లలకు తల్లిపాలను మాత్రమే తాగించాలని వాళ్లకి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ విజయ్ కుమార్ ఎండి మాశుక్ అలీ హెల్త్ సూపర్వైజర్. జీ సమ్మ హెల్త్ విజిటర్. సుధాకర్ ల్యాబ్ టెక్నీషియన్ సత్యనారాయణ హెల్త్ అసిస్టెంట్ ఆశాలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం..

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు మాజీ హెచ్ఎం ఉపాధ్యాయులు ఆకుల అశోక్, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు సక్కు రామ్ తెలుగు ఉపాధ్యాయులు రాజు నాయక్ సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్‌లు బదిలీపై వెళ్తున్న సందర్భంగా బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు పూలమాలతో ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వారి సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి డి.శంకరయ్య ప్రధానోపాధ్యాయులు బి. రాజిరెడ్డి తో పాటు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న స్వచ్ఛ ధనం-పచ్చదనం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమం మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు 18 గ్రామపంచాయతీలో మూడవరోజు మురికిగుంటలో నీరు నిల్వ తీసివేయడం, డ్రైనేజీలో చెత్త చెదరం తీయడం వంటి కార్యక్రమాలను నిర్వహించారు మహాదేవపూర్ మండల కేంద్రంలో మండల స్పెషల్ అధికారి వీరభద్రయ్య. కుదురుపల్లి ఎడపల్లిలో స్పెషల్ అధికారి రవీందర్, బొమ్మపూర్ బ్రాహ్మణపల్లి లో స్పెషలిటీ కృష్ణ, ఎలికేశ్వరంలో స్పెషల్ అధికారి కె. వెంకటేశ్వర్లు, సూరారం బెగుళూరులో స్పెషల్ అధికారి ఎ.ప్రసాద్ రాపల్లి కోట, ఎనక పెల్లి లో స్పెషల్ అధికారి రవికుమార్, కార్యదర్శి ప్రసాద్ అంబటిపల్లి పెద్దంపేట గ్రామంలో స్పెషల్ అధికారి పి. సమ్మయ్య కార్యదర్శి సృజన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు.

మందకృష్ణ మాదిగ స్వాగతోత్సవ ర్యాలీకి తరలి రావాలి

కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ

నవతెలంగాణ-మల్హర్ రావు/కాటారం.

మాదిగ, మాదిగ ఉపకులాల చిరకాల వాంఛ ఎస్సీ వర్గీకరణ సాధనకర్త మందకృష్ణ మాదిగ ఈ నెల 13వ తేదీన హైదరాబాద్ కు రానున్న నేపథ్యంలో స్వాగతోత్సవ ర్యాలీకై కాటారం మండలం నుండీ మాదిగ జాతి బిడ్డలు, మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్య లో తరలిరావాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు మాదిగల ఆకాంక్షను సాధించిన వ్యక్తి మంద కృష్ణ మాదిగ అని ఆయనకు స్వాగతం పలకడానికి తెలుగు రాష్ట్రాలోని నలుమూలల నుండీ మాదిగలు, మాదిగ ఉప కులాల ప్రజలు తరలివస్తున్నట్లు పేర్కొన్నారు. లక్షల డప్పులతో జరిగే జరిగే స్వాగత కార్యక్రమానికి ప్రతీ మాదిగ జాతి బిడ్డ తమ వంతు బాధ్యతగా తరలివచ్చి విజయవంతం చేయాలని చిరంజీవి మాదిగ పిలుపునిచ్చారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో శ్రమధానం చేసిన విద్యార్థులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛ ధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా బుధవారం మహదేవపూర్ జడ్పీ హైస్కూల్ బాలికలు ఉపాధ్యాయులు మడక ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ లో శ్రమదానం చేశారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఇప్పటినుండి స్వచ్ఛంద కార్యక్రమంలో పాల్గొనాలనే ఉద్దేశంతో విద్యార్థిని విద్యార్థులకు ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

మేడిగడ్డ లక్ష్మి బ్యారేజ్ కి వరద తాకిడి

85 గేట్లు ఎత్తివేత

మూడు లక్షల 95 వేల 410 క్యూసెక్కులు విడుదల

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ మహారాష్ట్రలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టుకు వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో గోదావరి ప్రాణహిత నదులకు వరద ప్రవాహం బుధవారం మేడిగడ్డ బ్యారేజ్ కి మూడు లక్షల 95 వేల 410 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు 85 గేట్లు ఎత్తి అదే స్థాయిలో నీటిని దిగువకు వదులుతున్నారు అన్నారం బ్యారేజీకి నీటి ప్రవాహం రావడంతో 66 గేట్లు ఎత్తి అదే స్థాయిలో పదులుతున్నారు. వర్షాల కారణంగా వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉండడంతో ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవాహం కొనసాగుతుంది

మండల వ్యవసాయ శాఖ అధికారి బదిలీ

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్యకాలంలో బదిలీల కార్యక్రమం చేపట్టడంతో అందులో భాగంగా మహాదేవపూర్ మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం. ప్రభావతి బదిలీపై కరీంనగర్ జిల్లా చొప్పదండికి వెళ్లనున్నారు. ఇక్కడ ఏడు సంవత్సరాలుగా పనిచేసిన వ్యవసాయ శాఖ అధికారి ఇంతవరకు పై అధికారుల నుండి గాని రైతుల నుండి గాని ఎలాంటి రైతులకు ఫిర్యాదులు రాకుండా పనిచేసినట్టు ఆమె తెలిపారు .నాకు సహకరించిన అధికారులకు ప్రజాప్రతినిధులకు రైతులకు మీడియా మిత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బీఆర్ఎస్ కార్యకర్తకు మాజీ ఎమ్మెల్యే పుట్ట పరామర్శ



నవతెలంగాణ-మల్హర్‌రావు

మహాముత్తారం మండలంలోని ములుగుపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడు భూతం మధుకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు ప్యాక్చర్ అయింది. విషయం తెలుసుకున్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ బుధవారం బాధితుడిని పరామర్శించి, అధైర్య పడొద్దు బిఆర్ఎస్ పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కంపె రాజయ్య, బిఆర్ఎస్ నాయకులు మార్క రాము గౌడ్, జైపాల్ నాయక్, బొంపెల్లి వెంగల్ రావు, కొర్రల్ల శ్రీనివాస్, వేముల బాలకృష్ణ, పేరాల జగపతిరావు, కొర్రల్ల సమ్మయ్య కోరల్ల రాజేష్‌లు పాల్గొన్నారు.

మహిళలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల శుభ్రత పాటించాలి

నవతెలంగాణ-చిట్యాల

మహిళలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల సుబత తప్పనిసరిగా పాటించాలని ఐసిడిఎస్ సిడిపిఓ ఎంపీడీవో అన్నారు.గత వారం రోజుల నుండి మండలంలోని వివిధ గ్రామాల్లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాలు బుధవారం విజయవంతంగా ముగిశాయి. మండల కేంద్రంలోని అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు తల్లిపాల వారోత్సవాల కార్యక్రమానికి చివరి రోజు ముఖ్య అతిథులుగా సిడిపిఓ అవంతి ఎంపీడీవో జయశ్రీ హాజరై తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. మహిళలు గర్భం ధరించినప్పటి నుండి ఆకుకూరలు కూరగాయలు పప్పు ధాన్యాలు పాలు పండ్లు సమపాళ్లలో తీసుకోవాలని సూచించారు. వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ప్రభుత్వ ఆస్పటల్ లో డెలివరీ కావాలని డెలివరీ అయిన ప్రతి మహిళ తమ పిల్లలకు ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లిపాలు తాగించడం వల్ల పిల్లలు దఢంగా బలవంతంగా మానసికంగా శారీరకంగా ఎదుగుదల ఉంటుందన్నారు. ఇంటి చుట్టూ పరిసరాలు చెత్తాచెదారం లేకుండా నీళ్లునిలవకుండా ఈగలుదోమలు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా చూసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జయప్రద సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్స్ సంధ్యారాణి భాగ్యలక్ష్మి జ్యోతి సుజాత అరుణ భాగ్యమ్మ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామి దేవాలయానికి విరాళం

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయానికి తిరునహరి శశిధర్ దంపతులు బుధవారం రూ.పదివేల 116 లు ఆలయ కమిటీకి అందజేశారు. సీతారామచంద్రస్వామి దేవాలయం అభివృద్ధిలో భాగంగా కీర్తిశేషులు తిరునహరి శ్రీనివాసాచార్యులు జ్ఞాపకార్థం వారి కుమారుడైన తిరునహరి శశిధర్ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కు అందజేశారు.

హనుమకొండ

జడ్పీఎస్ఎస్ పాఠశాలకు మైక్ సెట్ బహుకరణ.

నవతెలంగాణ -శాయంపేట.

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 1953 నుండి 1958 వరకు ఉపాధ్యాయుడిగా పని చేసిన దేవులపల్లి సాంబశివరావు స్మారకార్థం ఆయన శతజయంతిని పురస్కరించుకొని బుధవారం అదే పాఠశాలకు 15వేల విలువగల మైక్ సెట్ ను అతని కుటుంబ సభ్యులు బహుకరించారు. పాఠశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాలకు, ప్రతిరోజు నిర్వహించే అసెంబ్లీ కార్యక్రమానికి వినియోగించేందుకు బహుకరించినట్లు అతని కుమారుడు శివప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వనం వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, సాంబశివరావు కుటుంబ సభ్యులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు.

. విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందిస్తాం

ఎన్పీడీసీఎల్ సూపెరింటెండెంట్ ఇంజనీర్ కె. వెంకటరమణ

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ హనుమకొండ సర్కిల్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా విద్యుత్ సంస్థ అత్యంత విలువలు ఆచరిస్తున్నదని, విద్యుత్ వినియోగదారులకు సురక్షితమైన, విశ్వసనీయమైన, నిరంతరాయమైన, నాణ్యమైన విద్యుత్తును సరసమైన ధరతో అందిస్తున్నదని, మంచి వాణిజ్య పద్ధతులు, మంచి వ్యాపార నీతిని అనుసరించి వాటాదారులందరికి సహేతుకమైన రాబడిని అందించిడంలో తోడ్పాటునిస్తున్నదని, అవినీతి రహిత వ్యవస్థను ఏర్పాటుకు నిబద్ధతతో ముందుకు పోతున్నదని సూపెరింటెండింగ్ ఇంజనీర్ కె. వెంకటరమణ తెలిపారు. విలువలను సంస్థ సాధించడంలో విద్యుత్ వినియోగదారుల సహాయము కోరుతు ముఖ్యంగా అవినీతి రహిత వ్యవస్థను ఏర్పాటుకు టిజిఎన్పిడిసిఎల్ నిబద్ధతతో ఉందని, ఈ సందర్భంగా లంచం ఇవ్వకండి మాకు సమాచారం ఇవ్వండి - లంచం ఇవ్వడం, తీసుకోవడం చట్టరీత్యా నేరం అవినీతి నిరోధం చట్టం 1988 ప్రకారం" అని తెలిపే వాల్ స్టికర్లు, ఫోం బోర్డులను సర్కిల్ పరిధిలో అన్ని ఆఫీస్ కార్యాలయంలో ఏర్పాటు చేశామని , సబ్ స్టేషన్ లో కూడా ఏర్పాటు చేశామని తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులకు తెలియజేయునది ఏమనగా అవినీతి రహిత వ్యవస్థను ఏర్పాటుకు సహకరించాలని కోరుతు తమ ఫిర్యాదులను ఫోం బోర్డు, స్టికర్లపై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి లేదా టోల్ ఫ్రీ నెం.1064 నంబరుకు లేదా మొబైల్ నం.9281033233 కు ఫోన్ చేసి తెలపాలన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయురాలికి సన్మానం

నవతెలంగాణ-పరకాల



ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ ఉపాధ్యాయులను బదిలీ చేసిన ప్రక్రియలో భాగంగా పట్టణంలోని దళితవాడ ప్రభుత్వ పాఠశాలలో 14 సంవత్సరాల సుదీర్ఘకాలంగా ఉపాధ్యాయురాలుగా పని చేసి బదిలీ ప్రమోషన్ పై వెళ్లిన గజ్జి సునందను బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సత్కరించారు. .అనంతరం వారు మాట్లాడుతూ ఏకధాటిగా 14 సంవత్సరాల సుదీర్ఘ కాలంగా దళితవాడ ప్రభుత్వ పాఠశాలలో ఎంతో మందికి విద్యాబుద్ధులు నేర్పి ఉన్నత చదువుకు మార్గం చూపిన మంచి మనసున్న ఉపాధ్యాయురాలని అన్నారు. నేటి సమాజంలో ఉపాధ్యాయులకు ఉన్నంత విలువ ఏ వత్తి ,ఏ రంగంలో లేదని సమాజంలో గౌరవంగా ఉండబడే వత్తి ఉపాధ్యాయ వత్తి అని అన్నారు. బదిలీ ,ప్రమోషన్ పై వెళ్లిన ఉపాధ్యాయురాలు గజ్జి సునందాను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ జ్యోతి, వివో సునీత, బొమ్మ కంటి రుద్రమదేవి, లావణ్య ,సారమ్మ ,రాధమ్మ ,తదితరులు పాల్గొన్నారం

తల్లిపాలతోనే ఆరోగ్యం

నవతెలంగాణ - శాయంపేట.



బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలను తాగించాలని, తల్లి పాలతోనే బిడ్డ ఆరోగ్యంగా జీవిస్తారని ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల అన్నారు. మండలంలోని గోవి ం దాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లి నుండి వచ్చే ముర్రుపాలను తాగించడం వల్ల బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అదనపు ఆహారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సులోచన, ఆయా మణెమ్మ గర్భిణీలు, తల్లులు పాల్గొన్నారు.

నడికూడ:



మండలంలోని నరసక్కపల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సూపర్వైజర్ శ్రీదేవి హాజరై మాట్లాడుతూ పిల్లలకు బయట దొరికే ప్యాకెట్, గేదె పాల కంటే తల్లిపాలు ఎంతో మేలని పిల్లలకు తల్లిపాలు అనారోగ్య బారిన పడకుండా రోగ నిరోధక శక్తిని పెంచుతుందని తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరరావు, ముంతాజ్ బేగం, అంగన్వాడి టీచర్లు సరిత, రజనీకుమారి, లక్ష్మి, అలాగే ఆయాలు రాదా, ముత్యాలు, రమ, గర్భిణీలు, బాలింతలు, కిషోర్ బాలికలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

వాహన పత్రాలు కలిగి ఉండాలి

నవతెలంగాణ - శాయంపేట

వాహనదారులు తమ వాహనానికి సంబంధించి రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్, డ్రైవింగ్ లైసెన్స్ పత్రాలు కలిగి ఉండాలని శాయంపేట సర్కిల్ సిఐ పి. రంజిత్ రావు అన్నారు. మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా బుధవారం సాయంత్రం ప్రైవేట్ పాఠశాలల బస్సుల వాహన పత్రాలను తనిఖీ చేశారు. బస్సులలో ఎంత మంది విద్యార్థులు ప్రయాణిస్తున్నారని ఆరా తీశారు. స్కూల్ బస్సుల ఫిట్నెస్ తనికి చేశారు. వాహన పత్రాలు లేని 5 ఆటోలు, 5 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు అతిగా మద్యం సేవించిన ఆటో డ్రైవర్ కి 249 పాయింట్లు రాగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మైనర్లకు వాహనాలను ఇవ్వకూడదని, మైనర్ లు డ్రైవింగ్ చేస్తే వాహన యజమానిపై కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని సూచించారు. స్కూల్ యజమాన్యం తమ పాఠశాల బస్సుల వాహన పత్రాలను కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులను తరలించే పాఠశాలల బస్సులను ఫిట్నెస్ తో నడపాలని సూచించారు. ఈ తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

